Sri T Nagi Reddy :—No, Sir, I stand by it If he is not prepared to enquire, I stand by every charge that I have made.

Sri K Brahmananda Reddy :— He may stand by; He may retract—I am not concerned with it But the point is.. ఇప్పుడు ఈ అసెంబ్లీ దాటితే మళ్ళీ లేవు అసెంబ్లీ రాదా ? దీనికేదో పెద్ద ఇంపార్టెన్స్ వున్నట్లు, దానిని ఎవేడ్ చేస్తున్నట్లు మాట్లాడుతారేమిటి ? If the Speaker directs, that it has to be answered ...

Sri T Nagi Reddy :—He has directed ..

Sri K. Brahmananda Reddy :—That it has to be answered on a particular date, certainly we are prepared to get the information available and answer it.

Sri T Nagi Reddy —The Speaker has directed that the answer must be sent to the member directly It is there in writing If he wants I will show it It is in my file Yet, it does not come I know it will not come.

Mr Speaker —Mr Nagi Reddy, I have been giving directions to the Departments that the answer should be sent within a particular date and I have been informing the departments that even if the answer is not received by that date, the question will be included in the list and called If the Minister concerned does not furnish the information, I will certainly take him to task I am fixing a date and asking that the Department must send the answer within that particular date and whether the answer is received or not it will be included in the list and called When that is so, I do not know why he is unnecessarily thinking that the information will not be received inspite of my direction or they have been violating my directions and all that

(శ్రీ టి. నాగిరెడ్డి —ఆన్సర్స్ ఇవ్వడం గురించి మీరు చెబుతున్నారు మీరు వారికే డైరెక్ట్ చేసి నాకో కాపి పంపించారు, దానికి సంబంధించిన ఆన్సర్ డైరెక్ట్‌గా మెంబర్‌కు పంపవలసిందని. ఆ ఆన్సర్ ఆ రోజు నుండి ఈ రోజు వరకు మాకు ఎందుకు చేరలేదు ?

Mr. Speaker —That is with regard to Rule 74 matters or questions which have been disallowed.

Sri T. Nagi Reddy —May be.

Mr Speaker —Suppose I consider it is a matter in which Government should take action I inform the Minister and I direct the Department to take action and then inform the members He has to realise my difficulty also

Sri T Nagi Reddy —Sir, here, you have written." may furnish the information asked for under question No. .... direct to the M. L A Accordingly, a copy of the question may be sent with a request to furnish information asked for to the member direct at an early date It is now ten days since it has gone This answer can be given I wanted this answer for discussion on the Social Welfare Department But even though it is a small matter, the answer for which they can give within a matter of a day or two—I have got the answer, not from them but unofficially, and it is with me

Mr Speaker —Evidently he must have sent a short notice question Because the Minister has agreed to answer it as an ordinary starred question, I treated it as an ordinary starred question or perhaps I disallowed the question because the Minister has not agreed. Disallowing it, I sent it to the concerned Minister to send the information to the hon Member. He will get it in due course.

(శ్రీ టి నాగిరెడ్డి —ఒక సీరియస్ Question అందులోను కరప్షన్‌కు సంబంధించినది పంపుతే, ఆ ప్రశ్నను, direct చేసి మెంబరుకు సమాధానం పంపమంటే, సంవత్సరం తరువాత నాకు సమాధానం వస్తే, ఆ సమాధానం నాకు ఎందుకు? I wanted it within a certain time There must be some limit. That itself shows as to whythey are not prepared to answer questions

in time Manipulation seems to be the most important factor in that department I want to warn the Minister that if such things are allowed it will only spread like disease to other departments

Mr Speaker —It might be an urgent matter so far as he is concerned But the rule says I have no right to admit the question unless the Minister concerned agrees.

Sri T. Nagi Reddy —Agreed, Sir, That is why .. మీరు బాగానే direct చేశారు. నాకు answer పంపమని.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి —నాగిరెడ్డిగారు ఊరికే పదే పదే చెప్పడంవల్ల నిజమని అనుకోవడానికి అవకాశం వర్చుతుంది Short Notice Question మీద మంత్రిగారు 'నేను agree కాలేదు' అంటే ప్రయోజనం ఏమిటి? The very fact that we have agreed to answer shows that we did not want to hide anything You know, Sir, and Mr. Nagi Reddy knows that on the same matter in the previous session, in March, I have answered under Rule 74 on the same matter

(శ్రీ) టి. నాగిరెడ్డి — అధ్యక్షా, మీరు Short Notice Question ను disallow చేస్తే నాకు అభ్యంతరం లేదు. అవసరాన్నిబట్టి మీరు disallow చేయవచ్చు ఇది ముఖ్యమని తలంచి మీరు direct చేసి పంపించారు Where is the value that Minister has given to that direction? They have given no value to that direction when the answer has not been given to the member even after ten days? It is value less. They think every thing is so fine and going so beautifully that no enquiry is necessary. I leave it to their good judgment and to the good judgment of the House and to you

Mr. Speaker :—I now go to the next question.

SHORT NOTICE QUESTIONS AND ANSWERS

Death of a Person in Bhimadole Police Station

S. No. 540- A :—

S N Q. No 1484-Z :—Sri Vavilala Gopalakrishnayya :—Will hon the Chief Minister be pleased to state

(a) whether it was a fact that Sri Ramayanam Lakshmanaswamy of Kaikaram West Godavari died in the Bhimado le Police Station on 9-5-1967 under suspicious circumstances;

(b) if so, what was the action taken so far, and whether the Home Minister received any petition from the brother of the deceased on 10-6-1967 and 20-5-1967, and

(c) if so, what was the action taken thereon?

Sri K. Brahmananda Reddy - (a) Sri Ramayanam Lakshmanaswamy of Kaikaram, West Godavari District died in American Hospital, Bhimadole on 9-5-67.

(b) The Police registered the case as Cr. No. 51/66 as 'suicidal death'. The Taluk Magistrate held the inquest on the dead body The Sub-Divisional Magistrate has enquired into the death. His report together with the remarks of the Collector, West Godavari is

awaited. A petition from the brother of the deceased dated 21-5-67 addressed to the Home Minister was received

(c) A copy of the petition was sent to the Collector West Godavari and he was asked to have the allegations contained in the petition enquired into and send a detailed report to Government His report is awaited

Sir, on the same question, I have answered under Rule 74 just a few days back

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య —పోలీసు దగ్గరనుంచి కలెక్టరుకు పంపించామని చెప్పారు. అలాచేయడం మంచిదే న్యాయం జరగడానికి వీలు ఉంటుంది ఎవరూ mishandle చేయకుండా, చూడాలని కోరుతున్నాను

Sri K Brahmananda Reddy —The two petitions of Sri R Viyyanna dated 27-6-1967 received with the short notice question are being sent to the Collector, West Godavari Necessary steps are being taken.

INUNDATION OF VILLAGES UNDER POCHAMPAD PROJECT

S No 540-B

S N Q No 1490-G —Sri P Narsa Reddy (Nirmal) — Will hon the Chief Minister be pleased to state

(a) whether the Government are aware that four (4) villages namely Pochampad, Lolam etc, under Pochampad Project are likely to be temporarily inundated due to raising of the foundations of the Project,

(b) whether Government would take measures to permanently rehabilitate the villagers on the pattern adopted under Nagarjuna-sagar Project; and

(c) if not, the reasons therefor ?

Sri K Brahmananda Reddy —(a) Yes Sir, Only 3 villages namely (1) Pochampad (2) Lolam and (3) Kojan Kothur may be inundated temporarily to the extent of 1 to 2' of water in lowlying areas for a very short period of few days during the current year under Pochampad Project, if the highest known flood occurs this year.

(b) & (c) Since there is no immediate need for permanent rehabilitation of the families of the three villages, it is proposed to shift them for a short period during the floods to the nearby elevated places. The permanent rehabilitation policy to be adopted in the case of displaced families of all the villages that would be submerged under Pochampad Project is under consideration of the Government.

Sri P Narasa Reddy —Apart from the bed level being raised, on the banks there is sufficient sand formation of the bund Every time the water comes, for every two days if the villagers were to temporarily shift, it would cause harm I request the Government to take necessary steps as quickly as possible

Sri K Brahmananda Reddy —That is under consideration,

(శ్రీ) జి లచ్చన్న :—ప్రశ్నలో A ను సమాధానం చెబుతూ చెంపరరీ ఇనండియేషెడ్ అనే పదం ఉపయోగించారు. ప్రాజక్టు క్రింది గ్రామాలు మునిగిపోతాయా? దీని గురించి తెలియచేయండి.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—Floods వచ్చినప్పుడు 3, 4, రోజులు చెంపరరీ సబ్‌మేర్షన్ జరుగుతున్నది. తరువాత ప్రాజెక్టు పూర్తి అయితే Submertion అయ్యేదే.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—వర్షాలు వస్తే మునిగిపోతున్నాయి. అవి మట్టి ఇండ్లు అయి ఉంటాయి. వారిని పెర్మనెంటు బేసిస్ మీద రిహేబిలేషన్ చేసే అవకాశం కల్పించకూడదా?

Sri K Brahmananda Reddy :—That is also under consideration.

D. A OF THE POLICE CONSTABLES

S No. 540–C :

S. N. Q. No 1491–N.— Sri R. Mahananda :—Will the hon Minister for Home be pleased to state

is there any proposal to enhance the D. A of the Police Constables?

Sri K Brahmananda Reddy :—No, Sir.

(శ్రీ) ఆర్. మహానంద :—పోలీసు డిపార్టుమెంటు గురించి ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, చాలగురుతరమైన బాధ్యతులను నిర్వర్తిస్తున్నారు. Law and order బాగా maintain చేశారు. ఎన్నికలలో బాగా చేవచేశారు. రాష్ట్రానికి పేరు తెచ్చారని వెల్లడించారు. ముఖ్యమంత్రిగారు పోలీసు శాఖపై చాలా అభిమానాన్ని వెల్లడించారు. అటువంటి పోలీసువారి T. A. లు చాలా తక్కువగా ఉన్నాయి. వారి T. A లపై S P; D S P లు అంతలు పెట్టి ఇంతకంటె ఎక్కడ డ్రాచేయకూడదని అంటున్నారు. Restrictions పెట్టారు. మా దగ్గర ఒక సామెత ఉంది. "కోడలకు కూడు పెట్టరు గాని, కోడి కొరకు కోట్ల రూపాయలు కొల్లకొడతారు" రెండు రూపాయలు యిస్తేగాని పూట భోజనం దొరకడం లేదు. వారికి రూపాయి, రూపాయిన్నర యిస్తే వారు ఎలాగ జీవిస్తారు? నిజాయితీ ఎట్లా ఉంటుంది? అందుచేత వారి T. A. పెంచడానికి ఆలోచిస్తారా?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—పోలీసు డిపార్టుమెంటు ఎడల మహానంద గారికి సదభిప్రాయాలు ఉన్నందుకు ధన్యవాదాలు. ఈ అభిప్రాయాలు, వారు గాని, వారి పార్టీవారు గాని మొన్నటి చర్చలో వ్యక్తం చేసి ఉంటే బాగుండేది. ఈ సందర్భంలో నైనా చెప్పినందులకు at least, thanks. పోలీసు వారి పే స్కేల్సు, D. A; T A. అన్నీ ప్రభుత్వం వారి దృష్టిలో ఉన్నది. Daily bhatt ఈ విషయాలన్ని Pay Commission వారు విచారిస్తున్నారు. పోలీసు కానిస్టేబుల్సుకు కొన్ని ప్రత్యేక సౌకర్యాలు కలుగజేశాము. Ordinary Servants కంటే, house rent మొదలైనవి యిస్తున్నాము. వారియొక్క సంక్షేమము ప్రభుత్వం యొక్క దృష్టిలో ఉన్నది. ఉంటుంది అని మనవిచేస్తున్నాను.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య —ముఖ్యమంత్రిగారు at least thanks అని అన్నారు. పోలీసులను గ్రామాలకు పంపుతున్నారు దానికి వారు T. A. వ్రాయాలి కాని పై అధికారులు మెహర్బానీ కొరకు, వారి జిల్లాలో తక్కువ ఖర్చు అయినదని చెప్పుకొనుటకు ఆ T A. లను allow చేయడంలేదు. మాకు వారి మీద కోపం లేదు డిపార్టుమెంటు మీద మాత్రమే కోపం ఉన్నది. అందుచే పూర్తి T A. లు యిచ్చేటట్లు చూడండి

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి —మనుష్యులు లేకుండా డిపార్టుమెంటు ఎలా ఉంటుంది? డిపార్టు మీద కోపం ఉండి, మనుష్యుల మీద లేదు అనడం అసందర్భంగా ఉంది. మీరన్నట్లుగా చెయ్యరు. Tours చేస్తే T A లు యిస్తారు.

(శ్రీ) కె. ప్రభాకరరావు —ఇప్పుడు T A రోజు 1 25, 1 50 ఉన్నది. ఒక్క పూట భోజనం 1.50 పెడితేగాని రావడంలేదు. ఇలా ఎంత కాలం ఉంచుతారు? దీనిని మార్చడానికి ఎంత కాలం పడుతుంది?

(శ్రీ) కె బ్రహ్మానందరెడ్డి —ఒక్కపోలీసు కానిస్టేబుల్సుకే కాదు. చాల మందికి తక్కువగా ఉంది. ఇదివరలో ఇంకా తక్కువగా ఉండేది. కాబట్టి మన పరిస్థితులనుబట్టి ఆలోచించుకోవాలి.

Mr Speaker :—More than once, I appeal to the members that while referring to members of the general public, it is always better not to use objectionable language All of them are in helpless and defenceless position They have got the right to use any language they want But while referring to the members of the general public outside, I would only request them if they have got the material, certainly they can make allegations–but not to use any objectionable language So far as today's question was concerned, during the question-hour, some objectionable language was used regarding a lady. "***" I think it should not have been used I am getting it expunged from records Whatever objectionable language has been used during the discussion, I would get it expunged. I only appeal to the members

Sri G Latchanna —With due respect to the Chair (***) గురించి order వేస్తే, ఎందుకు సభ్యులు ఆందోళన చేస్తున్నారు అని ముందు ముఖ్యమంత్రి గారినుంచి వచ్చిందండి

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి — నేను (***) అనలేదు

(శ్రీ) జి. లచ్చన్న — కొంచం tape తీసిచూడండి.

Mr Speaker —Even if the Chief Minister has used it, I will get it expunged It is immaterial whether it was the Chief Minister or a Minister or any other member that used such language

Sri K Brahmananda Reddy —I want it to be checked up, Sir, I never said * * *

Mr Speaker —It is not fair that anybody in this House should use such language I would only appeal to members once again not to use such objectionable language Beyond that I will not say anything.

---

the Chair.

POINT OF INFORMTION

re :—REPAIRS TO M L A's QUARTERS ETC.

(శ్రీ టి నాగిరెడ్డి —వర్షం రావడం దేశానికి బాగానే వుంది. కాని ఈ M L A. Quarters లో వుండే యిళ్ళు కురుస్తున్నాయి. నర్సారెడ్డిగారు ఇంట్లో కూడ కురుస్తున్నది ఇక్కడ కురుస్తూవుంటే మీ ఇంట్లో కురుస్తున్నట్లు వుంది. అంతేకాకుండా అసలు ఈ Corporation ఏమి చేస్తున్నది drainage విషయంలో రోడ్ల మీద వున్న drainage నీరు ఇంట్లోకి పోతున్నాయి అక్కడ గోడ పూస్తే పగలగొట్టారు అసలు ఈ మునిసిపాలిటీవారు ఏమి చేస్తున్నారు? Corporation ఏమి చేస్తున్నాదో అర్థం కావడంలేదు ఒక సారి మునిసిపాలిటీస్‌కు సంబంధించిన మంత్రిగారు వచ్చి చూస్తే బాగుంటుందని అనుకొంటున్నాను.

Mr Speaker —I will see that necessary action is taken

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—మునిసిపల్ మంత్రి ఎవరు లేరండి? There is a Minister incharge of the Department of Municipal Administration

డాక్టర్ టి. వి యస్. చలపతిరావు —అధ్యక్షా! ఇప్పుడు నాగిరెడ్డి గారు చెప్పిన విషయంలో దయచేసి శ్రద్ధ తీసుకుంటా మన్నారు. అదే విధంగా New M. L. A Quarters లో Hostel నుంచి బషీర్‌బాగ్‌కు పోయే ఒక చిన్న రోడ్డు వున్నది మూడు సంవత్సరములనుంచి చాలా అధ్వాన్నస్థితిలో వున్నది. కనుక ఆ విషయంలో శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

Mr Speaker —I am glad he has brought it to my notice. I will see that immediate action is taken.

ఒక గౌరవ సభ్యుడు —అధ్యక్షా! House Committee కొన్ని decision యిచ్చిందని చెప్పారు. బయటివారు వుంటే electricity cut చేస్తామని, Pumps cut చేస్తామని చెప్పారు. కాని యింతవరకు అటువంటిది జరగ లేదు. మా quarters లో ముగ్గురం వుంటున్నాం రాత్రి వర్షము వస్తే కూర్చోవలసి వస్తున్నది. నిద్ర లేకుండా చలిలో బాధ పడవలసి వస్తున్నది కనుక ఈ విషయం ఒక నిర్ణయం తీసుకొని పుణ్య కాలం కాస్తా గడపకుండా తగిన చర్య తీసుకోవాని కోరుతున్నాను.

ANNOUNCEMENTS

re – FORMATION OF DEMOCRATIC FRONT IN THE ASSEMBLY

Mr Speaker :—On 28-6-1967, Sri Latchanna, Leader of Swatrantra Party and Sri Ramanatham, Leader of Jana Congress Party which came into existence only in lasr March as a result of the association of some Members elected as Independents, have by a letter signed by them informed me that the two Parties for which they are the Leaders have amalgamated into one party called the Democratic Front to function inside the Legislative Assembly and requested that while making seating arrangements for the Membets inside the House, all the members of the newly formed party totalling about 44 may be

alloted separate seats It is true that amongst the Opposition parties, this newly formed party called the Democratic front has on its rolls the largest number of members than any other Opposition Party or Group of Members inside the House That being so, the next question which arises is whether this Party can be recognised as the main Opposition Party for the purpose of transacting business inside the House as well as allow them the several rights and facilities exercised conventionally by the main Opposition Party Regarding the principles to be followed in the matter of recognition of a particular association of members as the main Opposition inside the House, the criteria as laid down by the Lok Sabha in item 121 of the Directions by the Speaker, i.e., 121 In recognisinga Parliamentary Party or Group the Speaker shall take into consideration the following principles

(i) An association of Members who propose to form a Parliamentary party .

(a) shall have announced at the time of the general Elections a distinct ideology and programme of Parliamentary work on which they have been returned to the House ,

(b) shall have an organization both inside and outside the House ; and

(c) shall have at least a strength equal to the quorum fixed to constitute a sitting of the House, that is, one-tenth of the total number of the members of the House

(ii) An association of members to form a Parliamentary Group shall satisfy the conditions specified in parts(a) and (b) of clause (i) and shall have at least a strength of 30 member", has been generally accepted by all the Legislatures in this country

The next point which arises for consideration is whether the newly formed party, viz , Democratic Front satisfies the above conditions From the letter of the two leaders and the list of members enclosed along with it, except that the Party has the numercial strength, i e., more than quorum which is the minimum required for recognistion, it is not known whether the party has any programme, politically and socially and whether it intends to function as such outside the House for achieving its political idelogy Moreover, while the Members of the Swatantra Party, the major party in the newly formed Democratic Front is an All India Party recognised by the Election Commission, the members of the other party viz , Jana Congress contested each as an Independent without any party label and got elected, joined together to form a party styled as the Jana Congress Though the new party strictly does not satisfy the test as laid down in the Directions referred to above, except the numercial strength, still in the absence of any other political party or group of members having sufficient number of members for recognition, I consider it is only just and reasonable to treat the party having the largest number of followers, viz , the Democratic Front as the main opposition group inside the House and allow them to exercise the usual rights and facilities normally conferred on the main opposition Party inside the House Accordingly, the Democratic Front shall function as the main official opposition group inside the House

and be eligible to all the facilities allowed to the main Opposition party

re CERTAIN MEMBERS JOINING THE CONGRESS PARTY

Mr Speaker —I am to announce to the House that the following three members have joined the Congress Party.

1 S M B Raja Rao.
2 Sri Pantam Kamaraju
3. Sri Som Bhopal

re · DECISIONS OF THE BUSINESS ADVISORY COMMITTEE

Mr Speaker —I am to announce to the House the following decisions of the Business Advisory Committee held on 21st July, 1967.

28–7–67 (Friday)	.	Non Official Day
29–7–67 (Saturday)	}	Holidays
30–7–67 (Sunday)	}	
31–7–67 (Monday)		(1) The Andhra Pradesh (Telangana Area) Tenancy and Agricultural Lands (Amendment) Bill, 1967 (As reported by the Regional Committee)
		(2) The Andhra Pradesh Land Revenue (Enhancement) Bill, 1967 (to be referred to the Select Committee)
1–8–67 (Tuesday)	..	The Andhra Pradesh Land Revenue (Enhancement) Bill, 1967
2–8–67 (Wednesday)		The Andhra Pradesh Land Revenue (Enhancement) Bill, 1967
3–8–67 (Thursday)		The Andhra Pradesh (Andhra Area) Prohibition (Amendment) Bill, 1967 (As reported by Select Committee) if the report is received from the Select Committee "

BISINESS OF THE HOUSE

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇందిరాగాంధీ గారు వచ్చిన తరువాత నాగార్జున సాగర్ వాటర్ విడుదల చేస్తామన్నారు. విడుదల యడ మనేది రెండవ తేదీనా లేక నాలుగవ తేదీనా నిర్ణయమయినదా?

Sri K Brahmananda Reddy —Sir, it has been decided that the inauguration of the project will be on the 4th of August. The timings are the same—4th evening

(శ్రీ) సి హెచ్. రాజేశ్వర రావు :— కరీంనగర్ మునిసి పాలిటీ గురించి కొంత చర్చ జరిగిన తరువాత లీగల్ అభిప్రాయం వచ్చిందని చెప్పి, దానిని వాయిదా వేశారు దానిని గురించి యేమి నిర్ణయం తీసుకుంటారు?

Mr. Speaker —We will have it some othar day. When will the hon Minister get it ?

(శ్రీ ఎన్. చెంచురామనాయుడు .—తమ వద్దనే వుంది.

(శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య .—బెజవాడ విషయం వచ్చినప్పుడు not because it is in the Court We want some information అని చెప్పారు.

Mr Speaker .—That is true.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —High Court కూడా directive యివ్వకపో తే, మనం ఆపవలసిన అవసరం లేదని కూడా ఆరోజు చెప్పారు.

Mr. Speaker .—I agree with him

COLLING ATTENTION TO A MATTER OF URGENT PUBLIC IMPORTANCE

re.—LOCK-OUT OF THIRUPATHI COTTON MILLS RENIGUNTA AND THE NON PAYMENT OF WAGES TO THE WORKERS

(శ్రీ జి. శివయ్య —అధ్యక్షా, రేణిగుంటలో యారన్ మిల్లు వుంది. మంచినూలు, మంచిలాభాలు సంపాదించే ఆధునిక యంత్రాలున్నటువంటి మిల్లు. 1963 లో 12 లక్షల రూ లు సంపాదించింది. అలాంటిమిల్లు పనిచేయడం లేదని చెప్పి 1-4-67 నుండి వెయ్యిమంది కార్మికులకు జీతాలివ్వడంలేదు. వారు ప్రభుత్వానికి తెలియజేశారు ప్రభుత్వానికి తెలిసినప్పటికి జాప్యం చేయడం శోచనీయం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

[Mr Deputy Speaker in the Chair]

యెందువల్ల నష్టం వచ్చేది తెలుసుకోవాలి. ఈ management కు మద్రాసులో కావేరి మిల్లు, నిర్మల్‌లో మరొక కాటన్ మిల్లు వుంది రేణిగుంటలో వున్నటువంటి మిల్లును స్వంతం చేసుకోవాలని management వారు యెక్కువ shares కొనటకు ప్రయత్నం చేస్తున్నారు 1955.56 సం. నుండి జరుగుతున్న plan వుంది. గత సం.ల నుండి share value 100 నుండి 140 రూ. లకు పెరిగింది. ప్రభుత్వ సహాయం అందడం లేదు. కనుక నష్టమొస్తున్నదని చెబుతున్నారు. D M K ప్రభుత్వం కావేరీ మిల్లులో నష్టం వచ్చుటకు గల కారణాలను తెలుసుకొనే నిమిత్తం ఒక ప్రత్యేక కమిటీని వేశారు. అలాగానే యిక్కడకూడా చేయాలి ఈ విషయం Labour Department కు తెలియకుండా వుండా లేక నిద్రపోతున్నదా, లేనిచో యేమి పని చేస్తున్నదని అడుగుతున్నాను లేబర్ డిపార్టుమెంటుకు రాష్ట్రంలో యెక్కడెక్కడ యెలాంటి పరిస్థితులున్నాయో తెలియదా ? This is a wasteful department, Mr Speaker, I submit. They are not working Therefore I want that the department should work like any thing else to sefeguard the interests of thew orking class and they cannot give an excuset hat the matter

'was not brought to their notice Therefore, the hon. Minister may take immediate steps మన రాష్ట్రంలో ఆధునిక యంత్రాలున్నటువంటి మిల్లులోయిదోకటి దానిని పోగొట్టు కొనడం మంచిది కాదు. ఏ మాసాల నుండి జీతాలివ్వడం లేదు, workers సత్యాగ్రహం చేస్తున్నారు They have been on hunger strike, because they have been forced to go on hunger strike. Kindly take immediate necessary action.

Sri A Eswara Reddy —Since, I am the President of the Chittoor District Cotton Mills Employees' Union, I may be permitted to speake, Sir I want to substantiate some facts on Mr Siviah's statement

చిత్తూరు జిల్లా కాటన్ మిల్లు Employees Union 1963, అక్టోబరు 28వ తేదీన స్థాపించబడింది తిరుపతి మిల్లు 12 వేల స్పిండిల్సుతో ప్రారంభమైనది. క్రమేణా 26 వేల స్పిండిల్సుకు పెరిగింది. దానికి 12 లక్షల రూ.ల ఆదాయం వస్తున్న సంగతి అందరికీ తెలిసిన విషయమే Labour Union యేర్పడిన రోజునే 100 మంది కార్మికులను బర్తరఫ్ చేయడం జరిగింది. 1964 జూలై 8వ తేదీన అక్కడ జరిగింది Teargas కూడా ఉపయోగించకుండా అమ్మునిషన్ పెట్టి కట్టారు biring కూడా అప్పుడు ఒక ఆవులించుకు worker పనిపోవడం జరిగింది. ఆ విషయం మంత్రిగారి దృష్టికి తీసుకుని వచ్చారు Industrial disputs అనేకం Pending లో వున్నాయి High Court లో కొంత విచారణచేసి, పునర్విచారణకు లేబర్ కోర్టుకు పంపించింది ఆ మిల్లులో వున్నటువంటి vicious manager workers 3 నెలల నుండి జీతాలివ్వడం లేదు. ఇష్టముంటే పని చేయండి, లేనిచో యిచ్చేంతవరకు జీతాలు ఆడుగవద్దని చెబుతున్నారు. Indian Bank వారు Cotton bales ను attach చేశారు. Demmarage క్రింద వేల రూ.లు చెల్లించవలసిన పరిస్థితి management కు వచ్చింది. గోడవున్‌లో నిప్పుఅంటించి L I C మండి డబ్బు తీసుకోవాలని ప్రయత్నం చేస్తున్నది management Workers Provident fund తీసుకొని కొన్నిరోజులు workers కు జీతాలివ్వడం జరిగింది. ఈ మిల్లు యొక్క లాభాలను మద్రాసులోని కావేరి మిల్లుకు, నిర్మల్‌లోవి మరొక మిల్లులో తెప్పించడం జరిగింది, ఇటువంటి సమయంలో ఈ యొక్క వెయ్యి workers అంతా ఒక్కరికి కనీసం ఒక four departments ఉన్న. 4 వేలు కుంది తిండిలేక అలమిడిస్తూ ఉంటె, Labour Department ఇంకా నిద్ర పోతువుంటే ఎట్లా ఉంటుందో చెప్పండి అటువంటి సమయంలో మద్రాసు గవర్నమెంటు మన శివ్వయ్య గారు చెప్పినట్లు ఒక Committee ని appoint చేసి. Cauveri Spinnig Mills లో పదో కొంత ధన సహాయంచేసి 18 లక్షలో ఎంతో ఇచ్చి అక్కడ మిల్లును నడుపుతున్నారు. అదే మోస్తారుగా మన ప్రభుత్వము కూడా కొంత ధన సహాయంచేసి ప్రభుత్వ యాజమాన్యం క్రింద ఆ మిల్లును వడవల నిందిగా నేను కోరుతున్నాను. తరువాత ఇంకొక దృష్టాంతము మీ దృష్టికి తెస్తున్నాను. Andhra Goverament security అంటూ, Chittoor Sugar

Factory కి కొంత డబ్బు దేవస్థానం నుంచి మంజూరు చేసిన విషయం అందరికీ తెలుసు, అదేలాగు ఈ నాడైనా మన ఆంధ్ర గవర్నమెంటు 4 వేల మంది కుటుంబీకులకు ఇష్టపడి కొంత వారికి ధన సహాయము చేసో, లేక గవర్నమెంటు ఆ మిల్లుకు take up చేసి కావలసిన సహాయం చేయవలసినదిగా నేనుకోరుతున్నాను. దీనికి మంత్రిగారు statement ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

Sri G Sivaiah:—One more information to the hon Minister The Workers under his presidentship have assured that they would give fullest co-operation to the Government if the Government is going to take it over Another thing, is, Sir, the Mill has been closed down because electricity has been cut down Thousands of workers have been thrown out of employment

కార్మికశాఖ మంత్రి (శ్రీ) కొండా లక్ష్మణ్ బాపూజీ).—అధ్యక్షా, ఇది యథార్థము. నిజమేనండి. ఏప్రిల్ మాసము నుండి వారికి జీతాలు ఇవ్వబడలేదు. పనిచేసే కార్మికులకు, కాని, వారు మధ్య మధ్యను tenative గా కొంత కొంత డబ్బు వాళ్లకు చెల్లించారు. ఈ విషయము మా Department వారు మొదట నుంచి కూడా touch లో ఉన్నారు కాని ఎంతవరకు ఉద్యోగస్తులు స్వయముగా అడుగు ముందువేసి సహకరించరో, Department స్వయముగా పూనుకొని పని చేయడానికి వీలుండదు నా దగ్గరకు గౌరవ సభ్యులు ఈ విషయము 15 రోజుల క్రితం తెచ్చినప్పుడు నేను Commissionor తో వారి ముందు discuss చేసినాను, ఒక ఉద్యోగికూడా Payment of Wages Act క్రింద క్రమబద్ధమైన application ఇవ్వలేదండి. అది ఇవ్వనప్పుడు, మేము చర్య తీసుకోడానికి అవకాశము ఉండదు ఆ విధంగా వారికి సలహా ఇవ్వడం జరిగింది. L L A లు వారికి సలహాలు ఇచ్చినారు. అయితే డబ్బు లేకున్నా. ఆస్తిపాస్తులు అమ్మించి ఇప్పించే భారము లా Department కు ఉంటుంది. ఆ అధికారము కూడా మాకు ఉన్నవి. కాని, వీరిని మా ఆఫీసర్లు కోరినా, ఎవరూకూడా ఆ విధంగా applications ఇవ్వడానికి సిద్ధంకాలేదు. ఈశ్వరరెడ్డిగారు, కార్మికుల యూనియన్ కార్యవర్శి, కూడా వ్రాత మూలకంగా ఇచ్చారు, మేము ఆ చర్య తీసుకోదలచుకోలేదు. ఏమైన కొంత pursue చేసి, management వారు అక్కడ ఇక్కడ డబ్బు వసూలు చేసి ఇస్తామంటున్నారు. మేము కొంచెము ఓపిక పట్టుకోదలచుకున్నాము. మరి ప్రభుత్వం ఏమైన డబ్బు సహాయం చేయించాలని చెప్పడం జరిగింది అక్కడ ఉన్న స్థానిక ఆఫీసర్ల విషయంలో గౌరవ సభ్యులకు నమ్మకలేదని చెప్పగా, ఇక్కడ నుంచి Deputy Commissioner ను నేను ప్రత్యేకంగా పంపించాను వారు వెళ్లి management తో, ఇంకొకవైపు కార్మికుల సంఘాలతో కలుసుకొని మాట్లాడితే, మన కార్మికుల ప్రతినిధులు ఎవరుకూడా సిద్ధం కాలేదు క్రమబద్ధంగా కేసు పెట్టడానికి గాను Managemant వారితో కూడా మాట్లాడినారు, వీరు 17th నాడు ఉపవాస దీక్ష ప్రారంభించారు. అది కూడా management వారి కోరికపైన మూడు రోజుల తరువాత మానుకొన్నారండి మా ఆఫీసరు కూడా

పరిశీలనచేశారు ఇందులో management ఉన్నదా లేదా అనే సమస్యను గురించి, మాకు ఏవరూఇంతవరకు specific గా గవర్నమెంటు ముందు mis managementకు సంబందించిన భోగట్టా ఇవ్వలేదు, విషయాలు కూడా చెప్పలేదు, మేము enquiry చేయడానికి, రెండవది ఎందుకుగాను ఇంత మంది మిల్లుకు payment పరిస్థితి కలుగలేదని పరిశీలించగా, మూడు కారణాలు తెలిసినాయి ఒకటి మా Expansion activity వీళ్లు మొదలు పెట్టారు, ఆ expansion కు సరిపోయేటటువంటి డబ్బు వారు ఎట్లా ఆశించినారోగాని డబ్బు సరిపోలేదు, Expansions లో ఆ డబ్బు ఇరుక్కు పోయింది మరి కార్మికులు కూడా ఆ సహకారం కొంతవరకు చేసినారు. పూర్వం, గత రెండు సంవత్సరాలలో అప్పుడప్పుడు ఏదో కొన్ని తగాదాలు పెట్టుకొన్నారు దానివల్ల కూడా కొంతనష్టం కలిగింది. అనేటటువంటి భావము వారు తెలిపినారు మరి వీరికి market లో కొన్నంత అనుకూలంగాలేదు. Textile పరిస్థితి చెడిపోయింది. సాధారణంగా కూడా కొంతపరిస్థితి అను అని ఇంకొక కారణం కూడా తీసుకొన్నారు. ప్రస్తుతము వాళ్లు సుమారు 8½ లక్షల రూపాయలు pay చేయాలండి ఉద్యోగస్తులకు. సుమారు 1 లక్ష, 40 వేల రూపాయలు ఇంతకుపూర్వము వాళ్ళు tentative గా ఇచ్చినటువంటి డబ్బు, adhoc basis మీద ఇచ్చినటువంటి డబ్బు కాకుండా లేక అది పట్టుకొని 1½ లక్షల రూపాయలు వారికి ఏదైతే cotton supply చేశారో, అది కాకుండా వారికి కొన్ని లక్షల రూపాయలు, ఇంకా కొన్ని చిల్లర రూపాయలు ఇవ్వవలసిన అవసరం ఉన్నది. ఆ విధంగా సుమారు 7 లక్షలు, 8 లక్షలు రూపాయలవరకు అవుతుందేమో ఆ అంకెలుకూడా నాదగ్గర ఉన్నాయండి అయితే సుమారు 10 లక్షలు వారికి ఎక్కడనుండిగాని available అయితే మళ్లీ యిల్లును నడవడానికి అవకాశము ఉంటుందండి. Management వారు ప్రభుత్వముతో కలిసి విజ్ఞప్తి చేసుకొంటామని ఆంటున్నారని మాత్రం తెలిసింది గాని మా ఆఫీసర్లు వెళ్ళినప్పుడైనా గాని వారు ఇంకా ప్రభుత్వము దగ్గరకు వచ్చి తమ సమస్యలు చెప్పినట్లు నా దగ్గర information ఏమీలేదు వారు మొదట్లో 20 తేదీలోగా వచ్చి ముఖ్యమంత్రిగారితో కలుసుకొంటామని management తరపున నుంచి వారు అన్నారు. అప్పుడు కలవలేదు మళ్ళీ మా Deputy Commissioner వెళ్ళినప్పుడు వారు చెప్పినారు 26వ తేదీ ఏదో సమయం ఇవ్వడం జరిగింది, అప్పుడు వారు వచ్చి కలుసుకొంటారని వారు అన్నారు మరి వీరికి ఇంకొక యిల్లు ఉన్నది మద్రాసులో. మద్రాసులో మద్రాసు ప్రభుత్వంవారు 18 లక్షలు ఎంతోకూడా ఇప్పించినట్లు మా దగ్గర బోగట్టా ఉన్నదండి మరి ఇక్కడ నిర్మల్‌లోకూడా వీళ్లది ఒక మిల్లు ఉన్నదని, ఈ రెండు మిల్లులలో ఈ మిల్లు డబ్బు ఏమైనా తీసుకువెళ్ళి పెట్టారనే సందేహము మాత్రం గౌరవ సభ్యులకు ఉన్నదిగాని అది specific charge లేక allegation లేక భోగట్టా వారు మా దగ్గర అందించలేదండి enquiry చేయడానికి. మొత్తానికి కార్మికుల ఓపికను నేను ప్రశంసిస్తూన్నాను. వారు చాలా

ఓపికతో management తో సహకరించడానికి మళ్ళీ సిద్ధమైనారు, వారి ఉపవాస దీక్ష వదలుకొని, అక్కడ పరిస్థితి వారు అర్థం చేసుకొన్నారు. మరి pay చేయడానికి ఏ విధమైన అవకాశం వారికి కలిగించవచ్చునో, మరి కార్మికుల పక్షం నుంచి, management పక్షం నుంచి, Industrial Department కు లేక Finance Department కు approach అయ్యేటట్లు ఉంచె, అందులో మేము మా పాత్ర కూడా మా Department నుంచి మేము వహిస్తాము. కాని Labour Department ఏమీ చేయలేదనేటటువంటి మాట నిజమైందికాదు తుమించాలి. నాయకుల కంచె ఎక్కువ కార్మికులకే ఈ మిల్లు విషయంలో శ్రద్ధ ఉండి, management కు ఉన్న ఇబ్బందులను తెలుసుకొని, ఉన్న ఆస్తిని వాళ్ళకు pay చేయాలి అనేటటువంటి కోరిక వాళ్ళకులేదు అందువలన వారు ఒకవిధమైన క్రమబద్ధమైన చర్య తీసుకోడానికి సిద్ధంకాలేదండి

re Exemptions of Mutts from the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions Act, 1966 and the removal of Executive Officer from Puspagiri Samstanam

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య.— అధ్యక్ష! కొత్తగా వచ్చినటువంటి Endowments Act ప్రకారము మఠాధిపతులుగా వున్నటువంటి వాళ్ళకు దీంట్లో exemption ఇచ్చారు. అందులో ముఖ్యంగా Executive Officer appointments అవి కూడా exemption ఇచ్చారు అందువల్ల చాలా సంతోషము. 43 సెక్షను ప్రకారంగా exemption చేశారు దాంట్లో 15, 16, 17, 18, 19, 20 23, 26, 27, 31, 32, 33, 57 sections అన్నీకూడా మఠాలకు అనువర్తించవు అని చెప్పారు. అట్లాగు చెప్పడం కొంత నయమే ఎందువల్లనంటె ఇప్పుడు మనం Secular State లో ఉన్నాము. Secular గా దేవుణ్ణి గురించి మనము ఏమీ చెప్పడంలేదు. కాని దేవుని ఆస్తి గురించి ఏమైనా దుర్వినియోగం జరిగితే, వాటికి సంబంధించి తీసుకోవడంవరకే మనయొక్క ఉద్దేశము అయితే ఈ మఠాధిపతులు మత ప్రచారానికి మాత్రం మిగిలుతారు. అందువల్ల మత ప్రచారానికి వాళ్ళకు సాంప్రదాయసిద్ధంగా వాళ్ళకు శిష్యులు వాళ్ళంతా అంటారు దాంట్లో నమ్మకం ఉన్నదా లేదా అనేది వేరే సంగతి ఆ నమ్మకం ఉన్నవాళ్ళకు మనం protection ఇవ్వడం తప్పితే దాంట్లో ఏదైనా దుర్వినియోగం చేస్తున్నటువంటి పరిస్థితివస్తే అప్పుడు మనం చాలా serious situation వచ్చినప్పుడు, బోక్యము కలిగించుకోడానికి కొంత law and order అవకాశము ఉన్నది లేక social immorals గాని లేకపోతే property misappropriations గాని ఏదైనా ఉన్నట్లయితే అటువంటిది చేయడానికి అవకాశం ఉన్నది అది ఇదివరకు ఉన్నటువంటి Act లో ఉన్నదిగాని, యిప్పుడు Act లో తొలగించారు. అందువల్ల ఇప్పుడు పుష్పగిరి స్వాములవారి మఠము చాలా పురాతన మఠము. దానికి ఆస్తులన్నీ కూడా

కొద్దో గొప్పో ఉంటాయేమో అందువల్ల వాళ్ల మత సంబంధమైనటువంటి వ్యవహారాలన్నీ వారే చేసుకొనేటట్లు అధికారంఉంటే బాగుంటుంది. Executive Special Officer ఉండేటట్లయితే వాళ్లయొక్క freedom కు గాని, వాళ్ల వ్యవహారానికిగాని చాలా చిక్కువస్తుంది Executive Officer వెళ్లంగానే వారికి ఒక పెద్ద అధికారము, వారికంటె వీరు పెద్దవాడుగా ఉండేటటువంటి ఎరిస్థితి వస్తుంది. అందువల్ల Executive Officer ను తొలగించి ఆ exemption కూడా వెంటనే అమలుజరపవలసిందిగా అది ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను.

హిందు ధర్మాదాయ దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ ఆర్. రామలింగ రాజు) —అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ ధర్మాదాయ దేవాదాయ సంస్థలు సరియు ఎండోమెంట్సు 68 చట్టములోని 27 విభాగమునందు ప్రత్యేక ధర్మాదాయ మునకు లేక దేవాదాయమునకు ప్రభుత్వముగాని కమీషనర్ గాని కార్య నిర్వహణాధికారిని నియమించాలని నిబంధనలో పొందుపరచబడింది ఆ చట్టములో 2 విభాగములో 22 ఉప విభాగమునందు మత సంస్థలు అనగా మత ప్రచారము కొరకు స్థాపించిన లేక నిర్వహింపబడుతున్న మరము అని నిర్వచనము కలదు కాని 43 విభాగము క్రింద 27 విభాగములోని నిబంధనలు ఒక మరమునకుగాని సంబంధమైన నిశ్చిత ధర్మాదాయమునకుగాని వర్తింపవు. మద్రాసు హిందూ ధర్మాదాయ, దేవాదాయ 51 చట్టములోని 63 వ విభాగము క్రింది ఎండామెంటు బోర్డు ఆర్డరు నెం 5109 తేదీ 5-10-49 లో జారీ చేసిన ఆధ్వర్య పథకం ననుసరించి శ్రీ పుష్పగిరి మరము నిర్వహింపబడినది ఆ పథకములో—యీ మరానికి ఒక కార్య నిర్వహణాధికారిని నియమించాలని కూడ ఉన్నది. కొత్త చట్టము అమలులోకి రాక పూర్వం అనగా 28 జనవరి 67 సంవత్సరంలో పూర్వం దేవాదాయ ధర్మాదాయములకు వర్తించు పథకముల గురించి 86 విభాగములో యీ క్రింది నిబంధనలు కలవు. 86 (1) యీ చట్టము అమలులోకి వచ్చిన తారీకు నుంచి యిందులోని విభాగములు అంతకు ముందు ధర్మాదాయ దేవాదాయములుగాని ఎండామెంట్సుకుగాని ఏ పథకములో నిబంధన అయినా ఏ న్యాయస్థానం తీర్పు అయినా లేక యితర ఆచార సాంప్రదాయాలైనా నిర్వహించుచున్నచో అట్టి పథకం లేలుపు ఆచార సంప్రదాయములు యీ చట్టములోని విభాగముల ననుసరించి యున్నచో యీ చట్టములోని విభాగములు అమలు అగును. యీ చట్టము అమలులోకి వచ్చినప్పుడు ఏ పథకము అయినా అమలులో ఉన్న యెడల అట్టి పథకములో ఏరిషయా అయినా యీ నిబంధనలనుసరించి లేనియెడల ఆ పథకము ఎప్పుడైనా కమీషనర్ గాని లేక డిప్యూటీ కమీషనర్ గాని తన ఉత్తరం ద్వారా మార్పుగాని లేక రద్దు గాని చేయవచ్చును. కాని అట్టి మార్పుగాని రద్దు పరచుటగాని

ధర్మాధికారికిగాని మరి ఏ యితర సంబంధించిన వ్యక్తికిగాని తెలియకుండ చేయరాదు. ఎవరైనా పై ఉత్తరువువలన నష్టపడినయడల అట్టి ఉత్తరువు అందిన 30 దినాలలోగా న్యాయస్థానములలో అభియోగము చేయవచ్చును. అక్టోబరు 49 వథకం ననుసరించి భుప్పగిరి మరమునకై నియమించిన కార్య నిర్వహణాధికారి విషయము యింకనూ ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. త్వరలో ఒక నిర్ణయం తీసుకొనబడగలదు.

PAPERS LAID ON THE TABLE

ADDITIONS TO THE FIRST SCHEDULE TO THE INDUSTRIAL DISPUTES ACT, 1947 G O Ms No 92, HOME (LABOUR-I) DEPARTMENT.

Sri Konda Lakshmana Bapuji — I beg to lay on the Table a copy of the G. O Ms No 92, Home (Labour-I) Department, dated 17-1-1967 containing additions to the First Schedule to the Industrial Disputes Act 1947 as required under section (3) of section 40 of the said Act

Mr Deputy Speaker — Paper laid on the Table

Rules relating to appointment and Service Conditions of certain Categories of employees of the Municipal Corporation of Hyderabad

Sri N Chenchurama Naidu —I beg to lay on the Table the rules relating to appointment and service conditions of certain categories of employees of the Municipal Corporation of Hyderabad framed under sub-section (1) of section 85 read with section 139 of the Hyderabad Municipal Corporation Act, 1955 (Act II of 1956) as required under sub-section (3) of section 585 of the aforesaid Act

Mr Deputy Speaker — Paper laid on the Table.

POINT OF INFORMATION

re —HYDERABAD MUNICIPAL SERVICE RULES

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య —ఈ హైదరాబాదు మునిసిపాలిటీస్ ఆక్టు 1966 సంవత్సరంలో తయారైనది దాని ప్రకారం తయారు చేయవలసిన సర్వీసు రూల్సు యిప్పుడు—30-6-66 న రూల్సు చేస్తూ—They shall come into force at once అన్నాడు — అంటే డిసెంబరు 66 నుంచి అమలు జరుగుతాయి. కాని అంతకుముందు 10 సంవత్సరాల నుంచి ఉద్యోగంలో ఉన్న వారికి కూడ యీ రూల్సు అన్వయిస్తాయని యిందులో లేదుకాబోతే వారు చిక్కుల్లో పడతారు వారికి కూడ సెక్యూరిటీ ఉండాలి కనుక rtros-psective effect తో యిస్తున్నారా ? ఆ సంగతి చెబుతారా ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—1966 కు ముందు, సర్వీసులో ఉన్న వారికి యీ రూల్సు నుంచి సెక్యూరిటీ ఉంటుందా అని అడుగుతున్నారు.

(శ్రీ) యన్. చెంచురామనాయుడు —ప్రత్యేకంగా protection యిస్తాము.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—అది దీనిలో లేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ — మంత్రిగారు examine చేయండి మళ్లీ యీ విషయం గురించి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —చీఫ్ మినిస్టరుగారు కూడ శ్రద్ధ తీసుకోవాలి. 1966 లో సర్వీసు రూల్సు చేసి—this shall come into force at once అన్నారు ఇందులో, పాత వారికి protection ఉన్నదేమోనని చూశాను, లేదు. ఇప్పుడు చేరిన వారికి అమలు అవుతుంది. వెనక వారికి వర్తించకపోతే యిబ్బంది వస్తుంది వెనక 10 సంవత్సరాల నుంచి మునిసిపల్ సర్వీసు ఉన్నవారు irregulars అవుతారు, యిబ్బంది అవుతుంది. ఇట చీఫ్ మినిస్టరుగారి దృష్టికి కూడ తెస్తున్నాను—

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి —ఆ మంత్రిగారు పింటున్నారు—Ce tainly they will consider.

GOVERNMENT BILL

re —THE ANDHRA PRADESH LAND REVENUE (ENHANCEMENT) BILL, 1967

The Minister for Revenue (Sri V. B Raju) —Sir, I beg to move for leave to introduce the Andhra Pradesh Land Revenue (Enhancement) Bill, 1967

Mr Deputy Speaker —Motion moved.

శ్రీ జి. లచ్చన్న — ఉధ్యక్షా, జనరల్‌గా ఎవరూ సుప్రీంకోర్టు తీర్పు యిచ్చిన తరువాత యిటువంటి బిల్లు తేవడం జరగలేదు ఇప్పుడు motion move చేయడంలో న్యాయంకాదని చెప్పడానికి, యిప్పుడు move చేయవలసిన అవసరం లేదని చెప్పడానికి—దీనిని oppose చేయవలసిన అవసరం ఉన్నది. ఇందులో సెక్షన్ 3 లో—(1) In respect of every land held by a pattadar, there shall be levied and collected by the Government from the pattadar for every fasli year, an addition al land revenue at the following rates, namely .—

(1) In the case of wet land,—" అని ఉంది Breach of privilage కూడా రెవెన్యూ మినిస్టరు గారు తెస్తున్నారు. Wet lands మీద ఆంధ్ర ప్రదేశ్ కు సంబంధించి 1962 రేట్లకు 50 % పెంచుతామని written statement యీ శాసనసభలో ప్రవేశ పెట్టారు—wet lands మీద నూటికి 50 అని. ఈ బిల్లులో 100 % అని అంటున్నారు. అందువల్ల శాసనసభకు చెప్పింది ఒకటి, యిందులో చేసింది ఒకటి ఇది వాగ్దానభంగం, సభా మర్యాదకు భంగం చేసినట్లు అవుతుంది.

[Mr. Speaker in the Chair]

Mr Speaker —We are now only in the stage of giving the leave We have come to an understanding in the Business Advisory Committee to use my discretion for giving permission for publication of the Bill. The Minister could have straightaway asked me permission and I could have given permission. We are only at the stage of giving leave. We are not going into the merits of the case.

(శ్రీ జి. లచ్చన్న — మెరిట్స్ ఇపుడు డిస్కషన్ చేయడం లేదు రిజెక్ట్ స్టేట్ మెంట్‌లో 50 పర్సెంట్ అని ఇపుడు బిల్లులో 100 పర్సెంట్ అని చేయటం— అది వాగ్దానభంగం అని కూడ తమ దృష్టికి తెస్తున్నాను.

Sri V B Raju —If I would clarify, the misunderstanding would be removed.

Mr. Speaker .—I do not allow any discussion now.

(శ్రీ జి లచ్చన్న — అధ్యక్షా, బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో వారు మోషన్ మూవ్ చేయటానికి ఒప్పుకొన్నాముగాని వారు మూవ్ చేసింది మేము బలపరుస్తామని కాదు

Mr. Speaker —He need not have come before the House for asking the leave I could have given him permission because I have been authorised to do it under the rules We came to an understanding in the Business Advisory Committee ..

ఇపుడు ఆఫీషియల్ బిల్లు అయినప్పటికి, నాన్ ఆఫీషియల్ బిల్లు అయిన ప్పటికి లీవ్ అసలు కోరకుండానే స్పీకర్ పబ్లికేషన్‌కుగాను పర్మిషన్ ఇవ్వవచ్చు నని అండర్ స్టాండింగ్‌కు వచ్చాము.

(శ్రీ జి. లచ్చన్న :— స్పీకర్ గారు పర్మిషన్ ఇచ్చిఉన్నట్లయితే శాసన సభలో దానిని చర్చించటం, దానిని ప్రశ్నించటం అన్న సమస్య లేదు. కాని, ఇపుడు శాసనసభకు వచ్చింది కాబట్టి ఇంక చర్చలోనికి వెళ్ళకుండానే ఇది విత్‌డ్రా చేసుకోమని చెప్పేదానికిగాను యీ మోషన్ పెడుతున్నాము.

(శ్రీ టి. నాగిరెడ్డి —హౌస్ లేనపుడు సహజంగా స్పీకర్ గారికి ఆ ఇది ఉన్నది అనుకోండి హౌస్ ఉన్నప్పటికి ఏవో అర్డినరీబిల్స్ అంటే-నేచురల్ గా పోతుంది గాని—ఇది ఒక ఎక్ స్ట్రార్డినరీ బిల్లు. అందువల్ల ఇక్కడ మేము దీనిని అపోజ్ చేస్తున్నాము అంటే—To oppose the introduction of the Bill is itself the greatest form of protest మనము ఒకటి చూడవలసినది ఏమిటంటే—'to take leave' కు సంబంధించినంతవరకు అపోజ్ చేయటము— అది సాధారణంగా చేయము. ఎక్ స్ట్రార్డినరీసిట్యుయేషన్‌లో చేస్తాము. ఇంత వరకు జరిగిన మన అసెంబ్లీ చర్చలు చూచినా—బహుశా ఎప్పుడైనా ఒకసారి చేసిఉన్నామో ఏమో నాకు తెలియదుగాని—This might be the first or might be the second or so The intense protest in the introduction of the Bill is that we thought as a reflected opinion of the opposition, not only of the opposition but also of Congress Members who could not naturally oppose that and we should take the responsibility to oppose the Bill even at the introduction stage.

Mr. Speaker .—The only point is whether the House want to develop the healthy conventions of not raising any objection when the leave is being granted If every Member says that in his opinion it is an important bill and raise an objection, everybody with his good reason tomorrow can object at the stage of leave being granted.

(శ్రీ) సి. హెచ్. రాజేశ్వరరావు — పార్లిమెంటరీ కన్వెన్షన్స్ కాపాడుతూ సర్వసాధారణంగా వచ్చే బిల్లుల పద్ధతిలో ఉన్నట్లయితే అల్లాంటి కన్వెన్షన్స్‌ని పాటించటానికి మాకూ సంతోషంగా ఉంటుంది అసలు అభ్యంతరము ఉండదు కాని రాజకీయంగా, సాంఘికంగా అనేక చర్చలు జరిగిన తర్వాత కూడా — ఎక్కువ పన్ను విధించుతూ, రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో కూడా వసూలుచేసే పద్ధతితో—ఆ సాధారణమైన పరిస్థితులలో యీ బిల్లు—సర్వసాధారణంగా ఉన్నటువంటి కన్వెన్షన్స్‌కు భిన్నంగా ఇక్కడకు వస్తున్నది కాబట్టి దానికి సమాధానంగా మొదటనే మేము యీ బిల్లును వ్యతిరేకించాలనేటటువంటి అభిప్రాయానికి వచ్చాము We have totally opposed for the introduction of the Bill

Mr Speaker —Shall I take it that we shall not have any such convention here-after For non-official Bill, the Government will be at liberty to oppose even at the stage of leave being granted and the hon Member also can have the right

(శ్రీ) జి లచ్చన్న —అధ్యక్షా, ఇందులో రెండుభాగాలు ఉన్నవి ఒకటి—తమరు చెప్పిన సాధారణమైన మర్యాద, కన్వెన్షన్—అది అందరూ గౌరవించాలి, పాటించాలి. దానికేమీ అబ్జక్షన్ లేదు రెండు—ఇపుడు మన మిత్రులు చెప్పినట్లుగా-ఇది అసాధారణమైనటువంటి బిల్లు-ఇది ఇక్కడ ప్రవేశ పెట్టటానికి అనుమతి అడుగుతున్నారు. ఈ బిల్లు గురించి అనేక చర్చలు, అనేక ఉద్యమాలు, అనేక ఆందోళనలు దేశం మొత్తంమీద జరిగిఉన్నవి. అత్యధిక న్యాయ స్థానం తీర్పు ఇచ్చిన సంఘటనకు సంబంధించి—దానిని గురించి సరసమైన పద్ధతులతో ప్రతిపక్షాలతో వ్యవహారం చేయటానికి వారు అంగీకరించక యీ బిల్లు తెస్తున్నారు కాబట్టి—

(శ్రీ) టి నాగిరెడ్డి — సాధారణమైన ఒక ప్రశ్న అడుగుతున్నాను కాబట్టి నేను చెప్పాలి సాధారణంగా కాదు అని చెప్పాము. ఒక ఉదాహరణ చెబుతాను పబ్లిక్ సేఫ్టీ బిల్లు అని ఒకటి పార్లమెంట్‌లో ఇంట్రడ్యూస్ చేశారు. సాధారణంగా ఎపుడూ ఏ బిల్లును ఇంట్రడక్షన్ స్టేజిలో ఆపోజ్ చేయరు కాని ఆ ఒక బిల్లు మాత్రం ఆనాడు ఆపోజ్ చేయవలసివచ్చింది. Be cause of that there was no question of breaking certain tradition or convention that has been brought about పబ్లిక్ సేఫ్టీ బిల్లు మేము ఇంట్రడక్షన్ స్టేజిలో అపోజ్ చేశాము కాబట్టి మిగతా బిల్స్ అన్నీ అపోజ్ చేస్తామన్నది లేదు. ప్రభుత్వంవారు నాన్‌అఫీషియల్ బిల్స్ అన్నీ అపోజ్ చేయరుఅంటే —ఏదైనా ఒక ఫండమెంటల్ క్వశ్చన్ వచ్చేటప్పటికివారు అపోజ్ చేయకుండా వదలిపెడతారు అన్నది కూడ ఉండదు. Certain extraordinary situation which comes ahead probably once in a long time, naturally it has to be taken into consideration అన్నది దృష్టిలో పెట్టుకోంటే అది బాగుంటుందని మా విజ్ఞప్తి

Mr Speaker —He thinks that a very extraordinary situation has arisen While opposing some non-official Bill, contention may be raised on the other side, that a very extraordinary situation has arisen Who is to devide whether it is extraordinary situation or not?

Sri T Nagi Reddy —Responsible parties generally do this

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — మనం ఆకన్‌సెన్సన్ ఎగ్రీఅయినాము. దానిలో క్వశ్చిన్ ఏమీలేదు ఈ సమావేశంలోనే ఐదారు బిల్లులు తీసుకు వచ్చారు. మేము వేటిని ఆపోజ్ చేయలేదు మొన్న పబ్లిక్ సేఫ్‌టియార్ట్ ఒకటే లోక్‌సభకు అపోజ్ చేశారు రెండవది లీగల్ పాయింట్ వచ్చినపుడు డిస్కస్ చేశారు. మన రూల్సులో కూడ—"If a motion for leave to introduce a Bill is opposed, the Speaker, after premitting, if he thinks fit, a brief explanatory statement from the Member who moves and from the Member who opposes the motion, may, without further debate, put the question అది 102 అది అయిపోయింది అది ఎవరు ఎపుడూ కాదనటంలేదు 102 మనం ఒప్పుకొన్నాము

Mr Speaker —I do not allow any discussion. He is at liberty and has every right to oppose He can oppose

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — నేను లీగల్ పాయింట్ తీసుకు వస్తున్నాను. దీనిలో ప్రొవిజోలో—"Where a motion is opposed on the ground that the Bill initiates legislation outside the legislative competence of the Assembly, the Speaker, may permit a full discussion thereon అని ఉంది. సుప్రీమ్‌కోర్టు రూలింగ్ ఏమిటంటే—వచ్చిన డబ్బు ముందు జమకట్టుకోమన్నది.

Mr. Speaker —The hon Member is referring to provision under Rule 102.

"Provided that where a motion is opposed on the ground that the Bill initiates legislation ouside the legislative competence of the Assembly, the Speaker may permit a full discussion thereon"

The question raised is that this House has no competence to introduce this Bill

Sri Vavilala Gopalakrishnaiah — Rule 102 says
"Provided that where a motion is opposed on the ground that the Bill initiates legislation out side the legislative competence of the Assembly."

Sri V B Raju — The land revenue assessment is within the legislative competence of the House and it is actually in the State List-Item No 45 It is within the legislative competence We have already addressed the Secretariat in this respect also.

Sri Vavilala Gopalakrishnaiah — My submission is, law stands as well as case-law also stands Here is a case-law where the Supreme Court and High Court said it cannot be with retrospective effect The amount collected must be for the further revision.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య — రెండూ ఉన్నాయి. లా అండ్ కేస్ లా — రెండూ ఉంటాయికదా ఎప్పుడూ.

Mr Speaker — Please don't mix up one with the other. Now the question here is whether this House has got the powers to pass legislation with regard to the land revenue matters. The Supreme Court never said that this House has no power to pass legislation with regard to land revenue matters

Sri Vavilala Gopalakrishnayya — I am not questioning the whole Bill except Clause 3 sub-clause (1)

Mr Speaker — I am not going into the merits. I am not going into the clauses at this stage The proviso says that whenever a clause is taken up so far as this Bill is concerned

Sri Vavilala Gopalakrishnayya — If you kindly permit me When I sent a non-official Bill relating to the Proceedings on the protection of the Legislature, there was a word 'radio'. Then they said that as the word 'radio' is there, it is the Central subject and it cannot be introduced in the House and not the whole contents of the Bill Even a sentence does not come under your purview, then it will be taken into consideration Such High Court ruling is there It cannot take a retrospective effect I object only for clause (3).

Mr Speaker —So far as that is concerned, my ruling is that this House is competent to initiate legislation, so far as land revenue matters are concerned The House is fully competent and it is not against the Constitution

(శ్రీ) జి లచ్చన్న :— తమరు చెప్పినట్లు land revenue subject మీద ఈ House ఈ బిల్లు చర్చించవచ్చునా లేదా అనేది ఒక point కాని ఆ బిల్లులో ఏ ఒక భాగమైన legal competency ని అతిక్రమించేటప్పుడు మొత్తం బిల్లు illegal అవుతుంది. అటువంటి illegality స్వరూపం కలిగిన ఈ బిల్లు చర్చించడం న్యాయశాస్త్రప్రకారము, Section 102 ప్రకారము తప్పు అవుతుంది. అందులో ఏ clause, legal competencyని పొందే పరిస్థితిలో లేనప్పుడు మొత్తం బిల్లు illegal shape లోకి వస్తుంది.

Mr. Speaker .—The hon Member says this clause is illegal and that clause is illegal Are we now considering the clauses? Whenever a clause is taken up he can say this is against the Constitution and against the decision of the Supreme Court. The question is whether the entire Bill brought by the Government i e. whether the Minister concerned can initiate legislation on land revenue matters or not There is no force in his argument.

Sri C V.K Rao :— I beg to submit a little thing That is, under Rule 102 of the Rules of Procedure and Conduct of Business of this House, it is stated that 'provided that where the motion is opposed on the ground that the Bill initiates legislation outside the legislative competence of the Assembly, the Speaker may permit a full discussion thereon Now we are questioning the very competeenc of this thing. Therefore, it is outside the legislative competence

the Assembly because in the statement which has been placed before this House, the Hon'ble Minister has said

Mr Speaker — If I agree with the contention of Mr Vavilala Gopalakrishnayya and Mr Gowthu Latchanna, then I will use my discretion There is no question of refusing the permission. But I am not agreeing with the contention of Mr Gopalakrishnayya and Mr Latchanna The discretion arises only when the Speaker feels that this is a matter outside the competence of the Legislative Assembly

Sri C.V K Rao '—You kindly hear us and then decide My submission is that you can give us little time and that would be in the fairness of things and as such it is outside the legislative competence of the Assembly because there has been a judgment of th Supreme Court and in the statement the Minister said 'consequent on the Supreme Court's decision, he is coming with a particular statement and consequent on that statement, he is coming with a Bill' Therefore, the entire thing is illegal Therefore my prayer is a simple one Kindly give us an opportunity to hear us and decide whethe it is within the legislative competence of the Assembly in order that the Minister may rush up to-day with the Bill before this House

Mr Speaker —I have already said that it was within the competence of this Legislative Assembly to initiate this legislation

The question is .

"That leave be granted to introduce the Andhra Pradesh Land Revenue (Enhancement), Bill, 1967

The motion was adopted

Sri Gowthu Latchanna demanded division
The House thendivided thus

Ayes 101, Noes 57, Neutrals Nil,

The motion was adopted

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1967-68. VOTIVG OF DEMANDS FOR GRANTS

Demand No XXIII—Co-operation Rs. 2,03,37,000

(శ్రీ ఎం వీరరాఘవరావు .— అధ్యక్షా, Co-operatives శాఖద్వారా దేశంలోగల అన్నివర్గాల ప్రజానీకానికి ఆర్థికంగా ప్రభుత్వం సహాయం చేస్తున్నదని ఈ శాఖ ద్వారానే అన్ని రంగాలలో ఉత్పత్తి పెంచే అవకాశాలు ఉన్నాయని, ఆ కారణంవల్ల ఎన్నోరకాలుగా కృషిచేస్తూ డబ్బు ఖర్చుపెడుతూ ఈ శాఖమీద నమ్మకంతో పనిచేస్తున్నది. కాని Elected bodies ద్వారా ఈ శాఖను నడిపినంత కాలం ప్రజానీకానికి న్యాయం జరగదని నా వాదన ప్రతి సంవత్సరం elections వస్తున్నాయి. Elections వస్తున్నప్పుడు రెండు పార్టీలు పోటీ చేసుకోవడము గెలిచిన పార్టీ రెండో పార్టీకి డబ్బు అప్పు యివ్వకపోవడం సహజంగా జరుగుతున్నది ఇది ప్రతి ఒక్కరు ఒప్పుకొని తీరవలసిన విషయం.

ప్రతి జిల్లాలో ప్రతి గ్రామంలో ఈ అన్యాయాలు జరుగుతున్నాయి. అందుచేత ముఖ్యమంత్రిగారు ప్రత్యేకమైన ఆదర్శాన్ని మన రాష్ట్రంలో ప్రవేశపెట్టాలని నేను వారిని కోరుతున్నాను

[Mr Deputy Speaker in the Chair]

Officers ద్వారా యీ కో-ఆపరేటివ్ సంస్థలను నడిపించి ప్రభుత్వం యొక్క ఆశయాన్ని నెరవేర్చుకోమని వారి దృష్టికి తీసుకువస్తున్నాను. గ్రామాలలోనున్న పార్టీలవల్లనూ, కక్షలవల్లనూ, యీ సహకారోద్యమంలో ఎటువంటి అన్యాయాలు జరుగుతున్నాయో యీ సమయంలో నేను ప్రభుత్వ దృష్టికి తీసుకరాక తప్పదు అందువల్ల నేను ఎక్కువ సైము కావాలని అధ్యక్షులవారిని కోరుతున్నాను.

టాక్సీ డ్రైవర్సు కో-ఆపరేటివ్ సొసైటీలని ఏర్పాటు చేశారు ఒక భాగం నా జిల్లాలోకూడా ఏర్పాటు చేశారు. తూర్పు గోదావరి జిల్లా కో-ఆపరేటివ్ సొసైటీ డ్రైవర్స్‌కి యిచ్చి సుమారు లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టింది ప్రభుత్వం తూర్పు గోదావరి జిల్లా డ్రైవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీలో కేవలం డ్రైవర్స్ క్లీనర్స్ మెంబర్ హోల్డర్సుగావుండి, నెమ్మదిగా ప్రభుత్వం యిచ్చిన డబ్బును తీర్చుకుంటూ వారు బాగుపడతారనే ఉద్దేశంతో ప్రభుత్వం యీ పని చేస్తే - అప్పుడు మాజీ సహకారశాఖామంత్రి యీ funds ను కో-ఆపరేటివ్ ఉద్యమంద్వారా వచ్చిన డబ్బును, కేవలం సైతులను, తన బంధువులను తీసుకొచ్చి కాకినాడ డ్రైవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీలోపెట్టి రిజిష్టరు చేయించారు వారికే డబ్బు యిచ్చేశారు ఆ టాక్సీలకు మీటర్సు లేవు. అంతేకాదు—ఆ టాక్సీలవల్ల వచ్చే ఆదాయంనుండి సంస్థయొక్క బాకీ తీర్చకుండా సుమారు లక్ష రూపాయలవరకూ బాకీ పెట్టేసి నష్టంవచ్చినట్లుగా లెక్కాంట్సులో చూపించినట్లుగా తెలుస్తున్నది అది ఎంక్వయిరీ చేయించాలి

తరవాత, సహకార బ్యాంకులు వున్నవి. వీటిద్వారా సొసైటీస్‌కు అప్పులు యిస్తున్నాం ఈ సొసైటీలద్వారా అన్ని తరగతులవారికీ క్షేమం కలిగించాలని ఆశయం. కాకినాడ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు వుంది. తూర్పు గోదావరి జిల్లాలో యింకా మూడు బ్యాంకులున్నాయి. ఈ మూడు బ్యాంకులలో కాకినాడ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్‌గూర్చి ప్రత్యేకంగా కొన్ని విషయాలు చెప్పాలి. ఎందుకంటే— కాకినాడ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ 87 లక్షల రూపాయల వ్యాపారం చేస్తున్నది. చాలాకాలం మన మాజీ సహకారశాఖా మంత్రిగారు ఆ బ్యాంకుకు అధ్యక్షులుగా వున్నారు. రిజర్వు బ్యాంకువారు యిన్‌స్పెక్షన్‌కు వచ్చి ప్రతి సమితి నుండి ఎన్నోరూపాలలో ఎన్నో జరోపణలు వచ్చినప్పుడు, ఆ బ్యాంక్‌పై గట్టిచర్యలు తీసుకోవాలని అనుకున్నప్పటికీ వారేమీ చేయలేక పోయినారు. కారణమేమంటే- 14 లక్షల రూపాయలు 65-66 వ సంవత్సరంలో bad debts క్రింద bank accounts నుంచి వ్రాసివేశాయి 66-67 వ సంవత్సరంలో 28 లక్షల రూపాయలు వసూలు కాలేదని చెబుతున్నారు. ఇదంతా book adjustment గా తయారైన loans.

ఇవి book adjustments అవునో, కాదో తెలుసుకోవాలంటే రిజర్వుబ్యాంక్ వారు చూసిన defects ఏమి వున్నవో, ఆరోపణలు ఏమి వున్నవో అవన్నీ మంత్రిగారు check చేస్తే సరిపోతుంది ఈ 87 లక్షల రూపాయల వ్యాపారంలోనూ చాలాభాగం book adjustment తోనే నడుస్తూ వుండగా 14 లక్షల రూపాయిల వ్యాపారంలో ఎక్కువభాగం మంత్రిగారి బంధువుల బకాయిలు వున్నవని నావద్ద అంకెలు వున్నవి. దీనిపై ఎటువంటి చర్య ఆ సొసైటీ తీసుకోలేదని ఘంటా పథంగా చెప్పగలను అంతేగాక, వారికి విరోధంగావున్న సొసైటీలపై బ్యాంకులపై అనేకసార్లు దాడులు చేశారనే విషయాన్నికూడా ఋజువుచేయ గలను. ఈ 87 లక్షలలో 14 లక్షలు వారి తాలూకు బంధువుల సొసైటీలలో వుండగా వారిపై ఎటువంటి action తీసుకోలేదు. వల్లభోలు అనే గ్రామంలో వున్న Large-scale Society లో సుమారు 2 లక్షల 20 వేల రూపాయల బకాయిలు వుండగా, నాలుగు సంవత్సరాలనుండి అలా వుండిపోగా, అక్కడ 25 వేల రూపాయిలు cash balance వుండగా రిజర్వు బ్యాంకువారి స్టాఫ్ యినస్పెక్షన్‌కు వెళ్ళినప్పుడు అధ్యక్షులవారు పరారు అయిపోతే ఆ సొసైటీని సూపర్ సీడ్ చేసి స్పెషల్ ఆఫీసర్‌ను వేశారు మంత్రిగారికి అది తెలిసినవెంటనే, మంత్రిగారి బంధువులువున్నది కాబట్టి, ఆ ఆర్డర్‌ను కాన్సిల్ చేసి, ఆ స్పెషల్ ఆఫీసర్‌ని తీసివేసి ఆ పాలకవర్గాన్నే తిరిగి అందులోకి తీసుకువచ్చారు అంతేకాదు, అమలాపురం, ఆకివీడుపురంలలో తూర్పు గోదావరి జిల్లాలో రెండు కో-ఆపరేటివ్ సంస్థలు వున్నాయి. అక్కడ ఏ తప్పులూ లేకపోయినప్పటికీ మంత్రిగారి బంధువులకు విరుద్ధంగా వున్నారనే భావంతో ఆ సొసైటీలను R D O చేత సూపర్‌సీడ్ చేయించారు హైకోర్టులో వారు రిట్ వేశారు తరువాత మంత్రిగారికి భయపడి రాజీ అయిన తరువాత ఆ ఆర్డర్‌ను రద్దుచేయించి అదే పాలకవర్గాన్ని తీసుకొచ్చారు. ఇలాంటి వుదాహరణలు చాలావున్నాయి. కాకినాడ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ నుండి ఎన్నోరకాల mis-management' mal-practice జరుగుతూవుంటే ఆ బ్యాంకుకు యీ నెలలో ఎలక్షన్సు జరుగుతున్న పరిస్థితిలో ఆ బ్యాంక్‌వారి వద్దనుండి ఒక లెటర్ తీసుకుని ఎలక్షన్స్ జరగకుండా time extention కోరరు మా మంత్రిగారు ప్రయత్నిస్తున్నారని తెలుస్తున్నది. Special Officer ను నియమించి ఆ బకాయలన్నింటినీ వసూలుచేసి బ్యాంకును సరియైన స్థితిలో పెట్టవలసిన గవర్నమెంటు మరల తిరిగి అదే management ను కొనసాగించడానికి ప్రయత్నిస్తున్నదంటే యింకేమి చేయాలి? ఆ bad debts ఆ బకాయిలు ఆ mismanagement మాట ఏమిటో? ఇది చాలా అన్యాయం. వెంటనే ఒక కమిటీనివేసి ఎంక్వయిరీ చేయించాలి.

తరువాత కాకినాడలో జిల్లా మార్కెటింగ్ సొసైటీ ఉన్నది. అందులో చాలా డబ్బు దుర్వినియోగం అయిందని Special Officer ని వేశారు Special Officer ని వేసిన తరువాత అక్కడ లాభం కనబడుతున్నది Special Officer వెళ్ళిపోయేముందు రిజిస్ట్రార్‌గారు కొన్ని instructions యిచ్చారు బాంకుకు Untrained people గాక trained people ను పెయ్యమని ఆర్డర్సు యిచ్చారు.

వెంటనే Special Officer అయిదారుగురు untrained people ను తీసివేసి trained వారిని వేశారు అప్పుడు దానిలో సహకారశాఖామంత్రిగారు జోక్యం కలగజేసుకుని ఆ trained people ను తీసివేయించి మరల ఆ untrained people ను వేయించారు. మరల రిజిస్ట్రార్ గారు ఆక్షేపణ తెలియజేశారు. అక్కడవుండే Special Officer గారు మరల ఆ సిబ్బందిని మార్చారు తిరిగి మంత్రిగారు జోక్యం కలగజేసుకుని వారి మనుషులను పెట్టించారు ఈవిధంగా జరుగుతువుంటే యింక ప్రజాస్వామ్యము అనేది ఎక్కడ వుంటుందని అడుగుతున్నాను.

పత్తిపాడు లాండ్ మార్ట్‌గేజ్ బ్యాంక్ తాలూకు పాలకవర్గం మా మంత్రిగారిక్కి బంధువులే. వీరి అండ చూసుకుని అక్కడ సెక్రటరీగారు రైతులకు అప్పులు యివ్వకుండానే చెక్కులపై సంతకాలు పెట్టించి డబ్బు కాజేసి. ఒకరికి శాంక్షన్ అయిన అప్పు యింకొకరికి యిస్తూ ఆ రకంగా చాలా డబ్బు ఆర్జించారు ఆ బ్యాంకు ఎలక్షన్సు జూన్‌లో జరగవలసివుండగా దానికికూడా time extension యిచ్చారు. దానిపైకూడా ఒక ఎంక్వయిరీ కమిటీని నియమించాలి

ఇటువంటి పనులు జరుగుతున్నప్పుడు సహకారశాఖద్వారా ప్రజానీకానికి సేవ చేస్తాము, అభివృద్ధి చేస్తాము అని ప్రభుత్వం ఆశించడం చాల అన్యాయమని చెప్పకతప్పదు సహకార రంగములో రైస్ మిల్లులు కట్టామన్నారు. ఎరువులు తెచ్చి రాష్ట్రమంతాకూడ సప్లయి చేసామన్నారు. రాష్ట్ర మంతా ఎరువులు సప్లయి చేయడం అంటే అది ఒక కోటి రూపాయల వ్యాపారం అయినప్పుడు అందులో మాజీ సహకారశాఖా మంత్రిగారు పరిధంగా తమ సొంత లాభంకోసం ఒక ఆర్డరు వేశారో ఆ ఆర్డరు సంగతి ముఖ్యమంత్రిగారి దృష్టికి వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు అన్యాయం జరుగుతోందని తెలుసుకొని ముగ్గురు యితర మంత్రులను ఒక కమిటీగావేసి సవరణ చేశారు. కాని అందులో వున్న కుళ్లు అంతా ముఖ్యమంత్రిగారికి తెలియదు. ఆ కుళ్లునంతా వారు కడగలేక పోయారు 108 మిల్లులు కట్టించామన్నారు, కావలసినవారిని కాంట్రాక్టరుగా పెట్టించి–తక్కువ రేట్లుకు సప్లయి చేస్తామని ఎన్నో కంపెనీలనుంచి వచ్చినప్పటికి కూడ కుంభకోణంచేసి పెచ్చు రేట్లులోవున్నవే కొన్నారని ప్రభుత్వ ఆఫీసులో కూడ రికార్డెడ్‌గా వుంది సహకార ఉద్యమంద్వారా పదో పేద చేద్దామని ముఖ్యమంత్రిగారు అనుకోవడం, ఫండ్స్ అలాట్ చేయడం అమాయకత్వమే అనుకుంటున్నాను. కాని, ఆ శాఖద్వారా జరుగుతున్న దుర్మార్గాలు, అన్యాయాలు ముఖ్యమంత్రిగారు గ్రహించి రామిరెడ్డి అనే గట్టి ఆఫీసరును అక్కడ వేసినందుకు వారిని అభినందిస్తున్నాను. కాని, కేవలం ఆఫీసరును వేసినంతమాత్రాన ఉపయోగం లేదు. ఆఫీసరులకు పూర్తి స్వేచ్ఛ యిచ్చి, న్యాయం జరగాలనే సంకల్పంతో, ఎవరు అడ్డువచ్చినా జంకవద్దు అని చెబితే యీ సహకార ఉద్యమం ద్వారా యీ నాయకుల పాలనలో ఉపకారాలు జరుగుతాయి కాని కేవలం ఆఫీసరును వేసినంతమాత్రాన పని జరుగుతుందనుకోవడం పొరపాటు. వారికి

పూర్తి స్వేచ్ఛ యిచ్చి సహకార ఉద్యమంలోవున్న కుళ్లునంతా కడిగేస్తే ప్రజలు మెచ్చుకుంటారు. ఇంకా చాలా బుజువులతో కూడిన మెటీరియల్ వుంది. ఈ విధంగా ప్రభుత్వం తలపెట్టిన స్కీములు, ప్లానులు అమలు చేయలేపోతున్నది కాబట్టి సహకార సంస్థలను ఎలక్టెడ్ బాడీస్ చేతిలోనుంచి తప్పించి గవర్నమెంటు అధికారుల చేతిలో పెట్టాలి ప్రత్యేక సిబ్బందినిచ్చి న్యాయం చేయాలని, రాష్ట్రాభివృద్ధికి దేశాభివృద్ధికి, ప్రజానీకం క్షేమానికి పాటుపడాలని ముఖ్యమంత్రిగారిని ప్రార్థిస్తున్నాను. ఎలక్టెడ్ బాడీస్ వుంటే రెండు పక్షాలలో ఒక పక్షానికి చేయడం రెండవ పక్షానికి చేయగలిగిపోవడం, ఆ పక్షం నష్టపడడమేకాకుండా పంట చెబ్బ తినడం, ఉత్పత్తి నాశనమై కరువు ఏర్పడడం వల్ల దేశానికి ఎంతో కలుగుతోంది. ముఖ్యమంత్రిగారు గట్టి చర్యలు తీసుకొని యీ శాఖద్వారా దేశానికి ఒక పెద్ద ఆదర్శాన్ని చూపిస్తారని, నూతన పంథాలో సహకార ఉద్యమాన్ని నడిపించడానికి గట్టి పునాదులువేసే శక్తి వారులని నాకు తెలుసు. ఈ కళ్లు, అన్యాయం ఎక్కడ వుంది, ప్రభుత్వం ఎంత కష్టపడినప్పటికీ దీనిని తొలగించడానికి ఎంతమాత్రం మార్చలేకపోతున్నాము అనేది ముఖ్యమంత్రిగారి ఆలోచనలోవుందని నా నమ్మకం తప్పనిసరిగా వారు గట్టి చర్యలు తీసుకోవాలని కోరుతూ నెలవు తీసుకుంటున్నాను.

సహకారశాఖ మంత్రి (శ్రీ కె విజయభాస్కరరెడ్డి).—అధ్యక్షా, దాదాపు 16 మంది గౌరవ సభ్యులు యీ సహకారశాఖ పద్దుపై చర్చలో పాల్గొని చక్కని అభిప్రాయాలు వెలిబుచ్చారు. వారికి నా కృతజ్ఞతలు. నిన్నటినుంచి చెప్పిన ఉపన్యాసాల ధోరణిలో చాల సంతోషకరమైన అభిప్రాయాలు వెలువడినందుకూ సహకార ఉద్యమానికి చాల భవిష్యత్తు వుందనే నమ్మకాన్ని మరోసారి నిరూపించింది. సహకారోద్యమం ప్రజలపై ప్రభావంచూపించింది నేభాపంపిణీ అని చెప్పడం చాలసంతోషం. ఈసద్దుద్దేశాలున్న ఈ సమయంలోనే అందరిసహకారం తీసుకొని యీ ఉద్యమాన్ని మనం ముందుకు నడపవలసిన అవసరం వుంది. ఉత్తరోత్తరకూడ ఇదే సరభిప్రాయాలను, సహకారాన్ని యివ్వాలని యీ సమయములో అర్థించడం నా విధి ఇవి ప్రజల ఆర్థికాభివృద్ధికి సంబంధించిన సంస్థలు కాబట్టి మనందరం కలిసి ప్రజలకు ఉపయోగపడే విధంగా యీ సంస్థను తీర్చిదిద్దడానికి, దీనిని ప్రజా ఉద్యమంగా తయారు చేయడానికి ప్రయత్నం చేయాలని, అందుకు నేను ప్రయత్నం చేస్తానని చెప్పడంకూడ నా విధి. సహకార సంస్థలు మన రాష్ట్రంలో మూడు నాలుగు సంవత్సరాలుగా వాటి ప్రభావాన్ని ప్రజలపై చూపించాయని గుర్తించడం చాల మంచిది ఈ సంస్థలు బాగా పని చేసినాయని అనుకోవడంకంటె చేయవలసింది యింకా ఎంతైనా వుందనుకోవడం చాల అవసరం. చేయవలసింది ఎంతో వుంది. యీనాడు సహకార బ్యాంకులుగాని, మార్కెటింగు సొసైటీలు గాని. ..

శ్రీ ఎ. మాధవరావు.—ప్రతి బడ్జెటు స్పీచ్‌లోను ఇదేమాటగా బాగా చేస్తున్నాము అని చెబుతూ వుంటారు ఇప్పుడుకూడ అదేమాదిరిగా చేస్తారా లేకపోతే మింగా తీసుకుంటారా?

శ్రీ కె విజయభాస్కర రెడ్డి —సభ్యులు అంత తొందరపడి అట్లా చెప్ప వలసిన అవసరం లేదు వారి అభిప్రాయం—సహకారం అట్లా వుంటే ఏ విధంగా వుంటుందోగాని మంచి సలహాలు వచ్చినప్పుడు అవి ఏ దిశనుంచి వచ్చినాకూడ ఆచరించడానికి ప్రభుత్వం సంసిద్ధంగా వుందని మరోసారి చెబుతున్నాను. సహకారోద్యమం చేయవలసింది ఎంతైనా వుంది బాగా చేశామని అనుకోడానికి నేను సంతృప్తి వెలిబుచ్చడం లేదు, కాబట్టి చేయడానికి యిటువంటి వాతావరణం ఉత్సాహం కలిగిస్తుందని చెబుతున్నాను సెంట్రల్ బ్యాంక్స్ చూచినా, మార్కెటింగ్ సొసైటీలు చూచినా సహకార రంగంలో ఏ శాఖ అయినా చేయ వలసింది ఎంతోవుంది ఇందులో లోపాలున్నమాట వాస్తవమే వాటిని దిద్దుకొని, నీతినిజాయితీ గలవారికే ఆ సంస్థలలో స్థానం కల్పించాలనేది నా ఆశయం, ప్రభుత్వ ఆశయం కూడ. అది ఏ విధంగా చేయాలనే ప్రయత్నం వుంది ఈ చట్టం ఎన్నోసార్లు అమెండు చేశాము. ఎన్నిసార్లయినా అమెండు చేసుకోవచ్చు నీతినిజాయితీలున్నవారికే స్థానం వుండే వాతావరణం సృష్టించా లనేది సహకార సంస్థల పునాది. దీనికి అందరి సహకారం కావాలి ఇందులో వున్న లోపాలను అతిక్రమించాలనే భావాలకు సహకార సంస్థల సభ్యులంతా కలిసి కూర్చొని, చర్చించి—వ్యక్తిగత భేదాలుగాని, పార్టీ భేదాలుగాని యీ సంస్థలలోకి రాకుండా పంచాయతి సంస్థలుగాని సహకారసంస్థలుగాని వీటికి అతీతంగా వుండగలిగితే యీ సంస్థలు తప్పకుండా బాగా పని చేస్తాయని నా నమ్మకం. ఈవిధంగా మనం నడుచుకోవాలంటే కష్టమైన విషయమే, కాని ఈనాడు కాక పోయినా రేపైనా నడుచుకోవలసిఉన్నది ప్రజాస్వామ్యం ప్రథమ దశలో ఉన్నాం కాబట్టి ఇబ్బంది కలుగవచ్చును. ఈ ఉద్దేశాన్ని అలవరుచుకోనపోతే సహకార సంస్థలేవీ ముందుకుపోవు, ఇటువంటి వాతావరణం సృష్టించడానికి అందరూకలిసి పనిచేయాలని నా ఉద్దేశం. సహకార బాంకులను గురించి ఆలోచిస్తే అసితృప్తికరంగా ఉన్నాయని నాభావంకాదు. మూడవ పంచవర్ష ప్రణాళికలో అనుకున్న విధంగా 200 కోట్లు రైతులకు ఇతర రంగాలలో ఇవ్వవలసివస్తే 14% ఇవ్వగలిగినాము. నాలుగవ ప్రణాళికలో దాదాపు 40% cover చేయాలనే ఆశయం పెట్టుకున్నాము. ఈ ఆశయం చేరాలంటే సెంట్రల్ బాంకులను ఎంతో అభివృద్ధిచేయవలసిఉన్నది సెంట్రల్ బాంకుల overdues position చూస్తే ఆందోళనకరంగానే ఉన్నది. 31-3-67 కు చూస్తే 9 కోట్ల రూపాయలు ఉన్నది, ఏదైనా గట్టిచర్యలు తీసుకుని overdues position తగ్గిస్తేతప్ప సహకారరంగంలో డబ్బు పెంచడానికి వీలుండదు, ఆఫీసర్లతోను నాన్ అఫిషియల్స్‌తోను కలిసి చర్చించి ఏవిధంగా చేయాలో ఉద్దేశంలో పెట్టుకుని రాష్ట్రవ్యాపితంగా సెంట్రలు బాంకులను అభివృద్ధిచేయాలనే ఉద్దేశం ఉన్నది మహారాష్ట్ర, గుజరాతు మొదలైన ఇతర రాష్ట్రాలతో పోల్చిచూస్తే మన సెంట్రల్ బాంకులలో deposit position బాగాలేదు. డిపాజిట్లను attract చేయాలంటే సహకార బాంకులు చక్కగా పనిచేస్తాయనే భావం కలిగించి ఇతర బాంకులతో వాటు ఇవ్వవలసిన facilities ఇచ్చి డిపాజిట్లు బాగా attract చేస్తే కాని పెంపొందించడానికి వీలులేదు, Interest కంటే కూడా కోఆపరేటివ్ బ్యాంకులకు ఇతర బ్యాంకులతో పోటీఉన్నది వారికి

ఇచ్చిన అవకాశాలు ఇక్కడ ఇవ్వాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉంది. సెంట్రల్ బాంకులకు branches పెట్టించి—

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య.— వారుచెప్పేది బాగానే ఉన్నది. జరిగే పెద్దలోపం వారు జ్ఞాపకంపెట్టుకోడం లేదు. చాలా సెంట్రల్ బాంకులకు పల్లెటూళ్లనుంచి వచ్చే డబ్బు paper adjusment తప్ప cash రావడం లేదు. డిపాజిట్లు కట్టేవారికి అందువల్ల విశ్వాసంలేకుండా పోతోంది Cash direct గా వస్తేనే జరుగుతుంది. Paper adjusment ద్వారా లెక్కలు తారుమార జరుగుతుంది.

(శ్రీ) కె. విజయభాస్కరరెడ్డి — సభ్యుని అభిప్రాయం దృష్టిలో ఉంచుకోవలసిందే నాఉద్దేశం కూడా అదే, బాంకులపై నమ్మకం కలగాలనే నేను చెప్పాను. డిపాజిట్లు బాగా attract చేయాలని ఏ పరిస్థితులలో చెబుతున్నారో ఆలోచించి ఏ విధంగాచేయాలో చూడవచ్చును బ్రాంచీలు విరివిగా ప్రారంభించి banking వర్ధిల్లుచేయాలనే ఉద్దేశం ఉన్నది షేర్ కాపిటల్ వసూలు చేయాలని additional share capital 8% వసూలుచేయాలని thrift deposits 2% వసూలుచేయాలని అనుకుంటున్నాము. Overdues గురించి తీవ్రమైన చర్యలు తీసుకోవలసి ఉన్నది. అక్కడక్కడ వాతావరణం వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయి. Crop loan గురించి పోయిన సంవత్సరం నుంచి ప్రవేశపెట్టడం జరిగింది. కొన్ని లోపాలు సభ్యులు తెచ్చారు, మిత్రులు వెంకటేశ్వరంగారు చెబుతూ రైతు మూడుసార్లు బాంకుకు రావాలంటే ఇబ్బంది అన్నారు. అది వాస్తవంకాదు. crop loan ఒకేసారి తీసుకోవచ్చును. (a) Component అని (b) Component అని ఉన్నది అంటే cash component, తరువాత fertilisers component అదికూడా rigid గా కాకుండా percentage follow కానక్కర లేకుండా release చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. సకాలంలో అందలేదనే ఇబ్బందులు కూడా నాకుతెలుసు. సకాలంలో అందే విధంగా సంవత్సరం పొడవునా రైతుకు అందేటట్లు చేయడానికి crop loan బాగా రాష్ట్ర వ్యాపితంగా ప్రచారంచేసి popularise చేయాలనే ఉద్దేశంఉంది High yielding varieties కు రూల్సు relax చేసి వారికి రూ. 2000 లు personal security పై ఇవ్వడానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ అవకాశాలన్నీ రైతులకు ఉపయోగించే విధంగా ప్రచారంచేయవలసిఉన్నది. Credit Soceities చాలా పనిచేయడం లేదని తెలుసు వాటిని activise చేయకపోతే గ్రామంలోని అన్నిరంగాలకు ఉపయోగపడేట్లు చేయకపోతే వాటికి ప్రయోజనం ఉండదనే ఉద్దేశంతో dormant Societies ను viable units గా పెట్టి ఆర్థికంగా ఉపయోగపడే విధం ఏమిటో evolve చేసి reorganive చేసి activiese చేయాలనే ఉద్దేశాలున్నాయి జామీను అవ్వలు లేవు అన్నారు చాలా విరివిగా ఉన్నాయి. యూ 500 లు కాకుండా రూ. 750లు వరకు ఇస్తున్నారు. సెంట్రల్‌లాండ్ మార్ట్‌గేజ్ బాంకులు గురించి చెప్పవలసిన అవసరంలేదు రెండు మూడు సంవత్సరాలుగా ఎంత బాగా పనిచేస్తున్నాయో చెప్పడానికి లేదు. మనదేశంలో తీసుకుని చూస్తే మనరాష్ట్రంలోనిది ప్రథమ స్థాయిలో ఉన్నాయి అని వినడం చాలా సంతోషం. ఈ సంవత్సరం 1966-67లో

10 కోట్లు long term loans అప్పు ఇచ్చారు 1967–68 లో long term loans 15 కోట్లు ఇవ్వాలనే ఉద్దేశం ఉన్నది. తక్కావీ లోన్సు 288 లక్షలు ఇచ్చారు ఈ సంవత్సరం 25 లక్షలు ఇవ్వాలని ఆశిస్తున్నాము మామూలుగా long term loans, తక్కావీ లోన్సు ఇవ్వడమే కాకుండా కొన్ని స్పెషల్ స్కీమ్సు తీసుకుని అమలు చేద్దామని అనుకుంటున్నాము. నాగార్జునసాగర్ ఆయకట్టు డెవలప్‌మెంట్, తుంగభద్ర high level canal, కె సి కెనాల్ ఆయకట్టు డెవలప్‌మెంట్, sugar factories areas లోను కొన్ని special schemes తీసుకుని చేయాలని ఉన్నది అనంతపురం వంటి ప్రాంతాలలో citrus gardens పెట్టి intensive schemes చేయాలని ఉన్నది ఈ విధంగా బాగా పని చేస్తున్నారు ఇకముందు కూడా బాగా భవిష్యత్తు ఉందని స్పెషల్ స్కీమ్సు తీసుకుని చేయడానికి ప్రయత్నం చేయాలని ఆశ, తుంగభద్ర L. L C గురించి తిమ్మయ్యగారు చెప్పారు. కొంత మాత్రమే డెవలప్ కాలేదు అంటకు వారు చెప్పినవి మాత్రమే సహజమైన కారణాలు కాదు. అక్కడ ఉప్పు ఉండడంవల్ల డెవలప్ కావడం లేదు. అప్పు ఇస్తే డెవలప్ అవుతుందనే ఆశ ఉంటే Agriculture Refinance Corporation వారి నుంచి loans తెప్పించుకోవచ్చును

(శ్రీ టి. జి. ఎల్. తిమ్మయ్య (ఆదోని) —బుల్ డోజర్లు వగైరాలు—

(శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—ఈనాటి పరిస్థితులలో డెవలప్ చేయవలసిన ఆయకట్టులో special schemes పెట్టి నాగార్జునసాగర్ ఆయకట్టు అభివృద్ధికి మిర్యాలగూడా ప్రాంతంలో అప్పులు ఇవ్వాలని ఉంది, రైతులు ఈ అప్పులవల్ల పొలం చదును చేసుకుని నీటి కొరకు ఎదురు చూస్తూ ఆనందం చెందుతారు సెంట్రల్ లాండ్ మార్ట్‌గేజ్ బాంకు ఇందుకు ఉపయోగపడుతుందంటే సంతోషంగా ఉన్నది అనంతపురం జిల్లాకు H L C first stage loan sanction అయినది. Second stage sanction కాలేదని ఆతురత ఉన్నది తొందరలోనే second stage ఇవ్వబడుతుంది Fertilizers procedure గురించి అందరికి తెలిసినదే, సహకార సంస్థలు stockists మాత్రమే Distribution విషయం ఈ Co-operative సంస్థలకు లేదు జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టరుతో ఒక కమిటీ ఉన్నది వారు allot చేసినవారికి వారు ఇవ్వడమేతప్ప అంతకంటె వేరే విషయాలకు సహకార సంస్థలకు సంబంధం లేదు. Fertilizers విషయంలో distribution కు కలెక్టరు బాధ్యత ఉంది జిల్లా పరిషత్తు చేర్మెన్, మిగతా ఆఫీసర్లు అందరూ చూస్తారు. Defects ఏమైనా ఉంటే చూచుకోవచ్చును. ఈనాడు fertilizers stocks లేవని చెప్పారు. ఈ సంవత్సరం బాగానే ఉన్నది. వాలుగు లక్షల టన్నులతో ఈ season enter అవుతున్నాము పోయిన సంవత్సరం కంటె సమైన మెరుగ్గానే ఉంటుందని ఆశిస్తున్నాము. నాగార్జునసాగర్ వంటి areas కు ప్రత్యేకమైన కోటా ఇచ్చారు High yielding variety కి ప్రత్యేకంగా కోటా ఉంది. Fertilizers గురించి ముందోళన అవసరంలేదు Distribution లో లోపాలుంటే ఆలోచించుకోవచ్చును. ఏమైనా పద్ధతి చెబితే ఆలోచించడానికి ప్రయత్నం

చేస్తాము మార్కెటింగ్ సొసైటీలుగురించి నరసారెడ్డిగారు చెప్పారు తెలంగాణాలో ఈ మధ్యనే ప్రారంభం అయినాయి ఆంధ్రప్రాంతంలో చాలా రోజులుగా ఉన్నాయి. కొద్దిసంవత్సరాలలోనే బాగా చేసామని వారు చెప్పారు మార్కెటింగ్ క్రెడిట్ లింక్‌కింగ్ అనేది చాలా రోజులుగా వింటున్నాము. చేయాలనే ఆశయం అందరికి ఉన్నది Marketing and credit linking చేయాలంటే processing unit లేనిదే వీలు లేదు రాష్ట్రంలో processing units బాగా అభివృద్ధి చేయడానికి కృషి జరుగుతోంది. నాలుగైదు సంవత్సరాలుగా మార్కెటింగ్ ఫెడరేషన్ ప్రయత్నం చేయడంవల్ల కొన్ని రంగాలలో బాగానే ముందుకు వెడుతున్నాము మార్కెటింగ్ సంస్థలు అప్పులు సంస్థలుగానే కాకుండా రైతులకు న్యాయమైన ధర వచ్చేవిధంగా తయారు కావాలి అందులో యీ మార్కెటింగు సొసైటీలు న్యాయమైన ధర కల్పించడానికి రెండుమూడు తరహాలుగా వ్యవహరిస్తున్నాయి మనకు మూడు నాలుగు సంవత్సరాల క్రితం తెలుసును, అధ్యక్షా ధరలు పడిపోయినప్పుడు మార్కెటింగు సొసైటీ పెట్టి యెక్కడ ధరలు తక్కువగా ఉన్నాయో అక్కడ మార్కెటింగు సొసైటీ కొని న్యాయమైన ధర కల్పించాలనే ఉద్దేశ్యంతో మొట్టమొదట కొనడం జరిగింది. ఈనాడు యితర సంస్థలతో పోటీపడి న్యాయమైన విధానం అవలంబించి బాగా ప్రొసెసింగు యూనిట్సు డెవలపు చేస్తేతప్ప మార్కెటింగు, క్రెడిటు లింకప్పు చేయడానికి వీలులేదు. అది లింకప్పు చేసినంతవరకు మధ్య దళారులనుండి రైతులను తొలగించడానికి వీలులేదు. ప్రొసెసింగు యూనిట్సు యీనాటినుంచి అన్ని రంగాలలో యెక్కువ చేయవలసిన అవసరం ఉంది. అసీ కాకుండా యన్ సి డి ని అవుట్ సైడు ది స్టేట్సు యిస్తున్నారు. ఇతర రాష్ట్రాలలోంచె రైసు మిల్సు మన రాష్ట్రంలో బాగా వని చేశాయి యన్ సి డి.ని వారు యిచ్చిన సొమ్ము ఉపయోగించి యితర రాష్ట్రాలకంచె మెరుగుగా ఉపయోగించారు. ఇతర రాష్ట్రాలతో పోల్చిచూస్తే ఖరీదులోగాని ఛార్జీలన్సులోగాని తొందరగా ముగించడంలోగాని యితర రాష్ట్రాలకంచె ముందు ఉన్నామని చెప్పడం మంచిది. ఈ విధముగా చేయడమే కాకుండా ఉత్తరోత్రా ప్రొసెసింగు యూనిట్సు రైసు మిల్సుకే కాదు, టానింగు ఇండస్ట్రీనే కాదు, శ్రీకాకుళంలో జూటు ఫ్యాక్టరీనే కాదు, యీ విధముగా ప్రొసెసింగు యూనిట్సు పెడితే రైతుకు, కన్స్యూమరుకు రక్షణ ఉంది ఆహార సమస్యలాంటి ముఖ్య విషయాన్ని యేదో రైసుమిల్సు ఉన్నవాటిని తీసివేసి సహకారరంగంలో తీసుకోవాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదు. ప్రయివేటు రంగం, సహకార రంగం, యిద్దరూ కలిసి ఉండాలనే ఉద్దేశ్యంతో చేయడం అది కాని యిటువంటి ముఖ్యమైన విషయాలలో సహకార రంగంలో కూడా కొంతవరకు ప్రొసెసింగు కెపాసిటీ పెట్టుకోవడం యెప్పటికైనా దేశానికి మంచిదని నా భావన. క్రయిసెసు వచ్చినప్పుడు ముందుకు వెళ్ళి రైతుకు గాని వాడకందారుగాని న్యాయం కలిగించడానికి ఉపయోగపడతాయి. అంతేగాని మూడు నాలుగు వేల మిల్సు ఉండి అవి పనిచేయలేకపోతే 104 మిల్సు పెట్టడం మంచిదికాదని అభిప్రాయం చెప్పారు. అది వాస్తవం కాదు నాలుగైదు సంవత్సరాలుగా చేసే స్కీమ్సువల్లగాని ప్రాజెక్ట్సువల్లగాని రైతు పండించే

పొజెన్సియాలిటీసు పెరిగాయి. ఈ నాడు ఉండే రైసు మిల్సు మాత్రమేకాదు యే ప్రాసెసింగు యూనిట్సు అయినప్పటికి యింకా డబులు కావడానికి అవకాశం ఉంది పని జరగడం లేదు, మూసివేసుకోవలసి వస్తుందని భయపడవలసిన అవసరం లేదు. అదే నిజమైతే ప్రభుత్వం దగ్గరకు యెంతో మంది మిల్లర్లు లైసెన్సులు యివ్వండి అని వస్తున్నారు నాగార్జునసాగరు ప్రాజెక్టు, పోచంపాడు ప్రాజెక్టు, యింజెన్సివ్ వెల్స్ సబ్సిడీ స్కీమ్సు వచ్చినప్పుడు యిరిగేషను పెసిలిటీసు యెక్కువ చేసేటప్పుడు రైతు పండించే అవకాశం ఉన్నప్పుడు యీ యిండస్ట్రీ కూడా పెరగాలి అన్నింటికీ సహకారరంగమే అనికాదు. ప్రయివేటు రంగంతో పోటీలో సహకార రంగం నిలవాలి సహకార రంగంలో ప్రాసెసింగు యూనిట్సు పెట్టుకొనడం అన్ని రంగాలలో అవసరం అనే ఉద్దేశ్యం ఖచ్చితంగా చెప్పడం మంచిది అందుకని ప్రయివేటు వ్యాపారస్తులను ప్రక్కకు తోస్తున్నామనే అభిప్రాయం ఉంటే అది పొరపాటు వారితోపాటు మేము కూడా ఉండాలి ప్రత్యేకమైన రైట్సు కావాలనే ఉద్దేశ్యము కో ఆపరేటివు సంస్థలకు లేదు. ఆదిలో కొంతవరకు ప్రొటెక్షను ఉన్నప్పటికి రాను రాను సొంత కాళ్లపై నిలబడవలసినదే పేరుకేపిటిలు పెంచాలి ఆర్థికస్థోమతు పెంచుకోవలసినదే మనకాళ్లపైని మనం నిలబడి రిజర్వుబ్యాంకు ప్రక్కన, స్టేటు ప్రభుత్వాన్ని అప్పు అడిగే విధానం యెప్పుడైతే తొలగిపోతుందో ఆనాడు సహకార సంస్థలు రైతుకు వాడకందారుకు న్యాయం చేయగలుగుతాయి. ఆ విధముగా మనం పోటీచేసి యితరులతో కలిసి పనిచేసే స్థోమతు కలిగించుకోవలసిన ఉద్దేశ్యము నాకు ఉంది. మార్కెటింగు సొసైటీ చేయవలసినది యెంతో ఉంది దీని విషయంగానే మార్కెటింగు, క్రెడిటు లింకప్పు చేసే విషయంలో సభ్యులతో కలసి ఒక విధానం యివాల్వు చేయాలి, చేయకపోతే ప్రయోజనం లేదు బాంకింగు సిస్టం డెవలపు చేయాలి ఆ తరువాత మార్కెట్టు, క్రెడిటు లింకప్పు చేయాలి. బాంకింగు సిస్టం డెవలపు చేసే విషయంలోకూడా ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది ఎన్నాళ్లుగా ఆశిస్తున్నాము రైతులకు ఒక అప్పు తెచ్చుకోవాలంటే యెన్నిరకాల అప్పులో రైతులకు తెలియదు లాంగు టర్మ్ అంటారు, షార్టు టర్మ్ అంటారు, లక్కాపే అంటారు, యెన్నో ఉన్నాయి. తెలియదు. అనేక సంస్థల దగ్గరకు రైతులు వెళ్లవలసిరావడం రైతులకు తెలియక యిబ్బంది పడడం 10–15 సంవత్సరాలుగా చూస్తున్నాము. పాసుబుక్కు సిస్టం పెడితే రైతు ఆస్థిపాస్తుల వివరాలు, లాంగు టర్మ్ షార్టు టర్మ్ లోన్సు వివరాలు ఉంటే యే బాంకు వద్దకు పోయినా అప్పు తీసుకొనే వసతి ఉంటుందని ఆ పద్ధతి ప్రవేశ పెట్టడానికి అన్ని స్థాయిలలో ఆలోచన చేస్తున్నాము చాలా సంతోషమైన విషయం ప్రభుత్వం నిర్ణయించింది తొందరలోనే రాష్ట్రంలో మూడు ప్రాంతాలలో రెండు తాలూకాల చొప్పున ఆరు తాలూకాలలో రాష్ట్ర వ్యాప్తంగా పెట్టడానికి నాంచిగా చేయడానికి పాసుబుక్సు సిస్టంను ఆరు తాలూకాలలో ప్రవేశపెట్టాలని నిర్ణయం చేసుకున్నాము దానికి కావలసిన చట్టం మార్చవలసి వస్తే ఆ చర్యలు తీసుకుని అక్టోబరులో యీ స్కీముకు

ప్రారంభోత్సవం చేస్తామని చెప్పడానికి యెంతో సంతోషంగా ఉంది మీ అందరి సహకారంతో అన్ని విషయాలు చర్చించి యిబ్బందులు ఉంటే ..

(శ్రీ డి. వెంకటేశం (కుప్పం) —జిల్లాకు ఒక తాలూకాలో పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

(శ్రీ కె విజయభాస్కరరెడ్డి —రాష్ట్ర వ్యాప్తంగా చేయాలని ఆశ ఉంది. అయితే యిబ్బందులున్నాయి. పట్టా బైఫర్కేషను సమస్యలో రాజుగారు చొరవతో చర్య తీసుకుని బైఫర్కేషను చేస్తున్నారు కాబట్టి యీ అవకాశం వస్తున్నది ఈ సంవత్సరం అందరం కలిసి ఆరు తాలూకాలలో రాష్ట్రంలో చేద్దాము వచ్చే సంవత్సరం సక్సెసుఫులుగా రన్ అయితే రాష్ట్ర వ్యాప్తంగా చేసుకోవచ్చు. యెంతవరకు వీలుంటే అంత తొందరలో చేయాలని ప్రారంభిస్తున్నాము. కాబట్టి జాగ్రత్తగా బాగా పట్టుదలతో మీ అందరి సహకారంతో చేసి నిర్వహించవలసిన బాధ్యత అందరిపైన ఉంది అందరు సహకారం యివ్వాలని ప్రార్థిస్తున్నాను

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ —మీరు త్వరగా ముగించాలి. ఇంకా లేబరు డిమాండు ఉంది.

(శ్రీ జి. లచ్చన్న —ఇందులో ఆరు తాలూకాలలో యెక్సుపెరిమెంటలుగా పెడతాం అంటున్నారు. వాటిని సెలెక్షను చేసేటప్పుడు అందరి సహకారంతో చేస్తారా ?

(శ్రీ కె. విజయభాస్కరరెడ్డి —దానికి కూడా ప్రిన్సిపుల్సు యిమ్పోల్వు చేస్తామనుకోండి, భయపడవలసిన పనిలేదు. యెక్కువ బైసులులేదని అంటున్నారు కాబట్టి త్వరగా ముగించుతాను కో ఆపరేటివు సెక్టారులో ఫెర్టిలైజరు ఫ్యాక్టరీ పెట్టాలనే ఉద్దేశ్యమున్నది.

(శ్రీ జి లచ్చన్న —అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతానంటే తమరు అడ్డు తగులుతున్నారు. చెప్పని మంత్రులు యేలాగూ చెప్పనేలేరు.

(శ్రీ కె. విజయభాస్కరరెడ్డి —అధ్యక్షా, ఈ మధ్య పత్రికలలో చదివాను. కోఆపరేటివు సెక్టారులో అమెరికను నేషనలు కోఆపరేటివు యూనియను అధ్వర్యాన ఫెర్టిలైజరు ఫ్యాక్టరీ మన భారతదేశంలో పెట్టాలనే ఉద్దేశ్యంతో దేశ వ్యాప్తంగా తిరిగారు. ఇక్కడికి వచ్చిన తరువాత వైజాగు చాలా బాగా ఉంటుందని ఉన్న వసతులు చూసి చాలా సంతృప్తితో ఢిల్లీ వెళ్ళిన తరువాత భావాలు మారినాయని వింటున్నాము. మనం మొదటినుంచి కేంద్ర ప్రభుత్వానికి చెబుతున్న విషయం మీకు తెలుసును. దక్షిణ భారతంలో ఆంధ్ర దేశాన్ని పరిశ్రమలలో నెగ్లెక్టుచేస్తున్నారని అసెంబ్లీద్వారా చెబుతున్నాము. అదే కాకుండా వ్యవసాయరంగంలో దేశం యెదుర్కుంటున్న సమస్యల దృష్ట్యా తగిన సహాయంలేకుండా ఆంధ్రదేశంలో ఆహారధాన్యాల ద్వారా కొరత తగ్గించ గలుగుతుందా అని అడుగుతున్నాను. ఆంధ్రదేశంలో పెట్టవలసిన ఫ్యాక్టరీ

యితర ప్రాంతాలకు తరలించడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది యీ సభాముఖంగా తమద్వారా కేంద్రప్రభుత్వానికి నేషనలు కోఆపరేటివు యూనియనుకు తెలియజేస్తున్నాను. యీ విధముగా అన్యాయం చేయడానికి వీలులేదు. ఆంధ్రరాష్ట్రంలో పెట్టవలసిన అవసరం ఉంది అది నెరవేర్చండి అని కోరదలచుకున్నాను. షేరు కాపిటలు వసూలు చేయడంలో ఆంధ్రదేశం రైతుల నుంచి 5 కోట్లు కాదు 8 కోట్లు అయినా సరే భారం ఉన్నాసరే ఒప్పించి రైతుల మీద భారమైనాసరే అభివృద్ధికోసం కాబట్టి సహకారం యివ్వాలనే ఉద్దేశ్యంతో ఒప్పుకున్నాము వారి దృష్టిలో యెన్ సి ఐ. వారు చేశారో యెవరు చేశారో ఆంధ్రదేశానికి మరొకసారి అన్యాయం చేయకుండా ఆంధ్రదేశంలో పెట్టవలసినదిగా కోరాలని అనుకుంటున్నాను అధ్యక్షా, Consumer Co-operative movement గురించి తెలుసు ఈ మధ్య ప్రతి జిల్లాకు ఒక Consumer Society పెట్టడముజరిగింది. ఇక్కడికాని, వైజాగ్‌లోగాని సూపర్ బజారులున్నవి వచ్చే సంవత్సరము సికిందరాబాదు, విజయవాడలలో పెట్టాలనే ఆశ వుంది ఈ సంవత్సరానికి 40 లక్షలు పెట్టుబడి పెట్టిన 59 లక్షల వ్యాపారం జరుగుతోంది. ఇంకా అభివృద్ధి చేయాలి. వాటన్నింటిని చేయడానికి కొనుగోలు విషయాలు systematise చేయాలనే ఆలోచనకూడ వుంది ఈ finished goods అంతా consumer federation వారు supply చేస్తారు వ్యవసాయదారులు పండించే వస్తువులన్నీ మార్కెటింగు సొసైటీద్వారా సప్లై చేయించాలనే ఆశ వుంది క్రిందవున్న వర్గాల ప్రజలకు సహకార సంస్థలద్వారా ఎంతో మేలు జరుగుతున్నది. చేనేతవారి ఋణబాధలగురించి చెప్పారు ఇది ప్రభుత్వమాలోచనలో వుంది. మిత్రులు గురుమూర్తిగారు, లక్ష్మణ్ బాపూజీగారు అంతా కూర్చుని ఆలోచన చేస్తున్నాము. దాదాపు 30 వేల మెంబర్‌షిప్‌తో దివిసీమలో, కోనసీమలో master plan తయారుచేసి 32 వేల ఎకరాలు సాగుక్రిందకు తెచ్చి, భూమిపైన పనిచేసే కూలివారికి సొసైటీలద్వారా లాభము కలుగచేయాలనే ప్రయత్నాలు జరుగుతున్నవి. ఈ రెండు master plans పనిచేస్తాయనే నమ్మకము వుంది. Field Labour Co-operative society లు సరిగా పని చేయడములేదనేమాట వుంది. దానిని మనం పోగొట్టాలి నీతితో, నిజాయితీతో నడపి, మనకొరకు చేస్తున్నారనే భావము కలుగచేస్తే చక్కని సమస్యలు తీరిపోతాయనే నమ్మకము నాకు వుంది ఆ వాతావరణాన్ని సృష్టించగలిగితే సహకార సంస్థలు వారికి ఉపయోగపడతాయి ఆ వాతావరణాన్ని సృష్టించడములో అందరూ సహకరించాలని కోరుతూ ఇచ్చిన cut motions ని withdraw చేసుకొని ఈ demand ని ఏకగ్రీవముగా ఆమోదించాలని కోరుచున్నాను

శ్రీ టి పురుషోత్తమరావు (వర్ధన్నపేట) — అధ్యక్షా, నిన్న రామచంద్రారెడ్డిగారు మాట్లాడుతూ పోయిన సంవత్సరము కోఆపరేటివ్ సొసైటీల పేర sanction చేసిన 100 rice mills విషయములో 2 పాయింట్లు వారు clarify చేశారు ఆర్థికముగా సంక్షోభం వుండే పరిస్థితులలో private investment వచ్చేదగ్గర గవర్నమెంటు investment చేయడము అవసరమా? 2. ఏదైతే 100

rice mills sanction చేశారో nomination basis పైన ఒకటే కంట్రాక్టరుకు ఇచ్చి ఏ విధమైన rules ని adpot చేయకుండా కేవలం nomination basis మీద ఇవ్వడములో అర్థము ఏమిటి ?

శ్రీ వి. పాలవెల్లి (చోడవరం).—చక్కెర ఫ్యాక్టరీస్ గురించి విస్మరించి వున్నారనుకొంటాను. అక్కడ జరుగుతున్న అక్రమాలు, అన్యాయాల మూలముగా సుమారు 84 లక్షల రూపాయలు మా చోడవరం ఫ్యాక్టరీలో నష్టము సంభవించినది. ఈ విధంగా ప్రతి కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలోను నష్టము సంభవిస్తున్నది ఎందువల్ల నష్టము వస్తున్నదో పరిశీలన చేయడానికి అసెంబ్లీ సభ్యులతో కూడిన కమిటీ వేయడానికి ఉద్దేశ్యము ప్రభుత్వానికి వున్నదా ?

శ్రీమతి జె ఈశ్వరీబాయి —రైతుల సంక్షేమంకొరకు ఎంతో ఖర్చు పెడుతున్నామని ఫుడ్ మినిస్టరుగారు చెబుతున్నారు. మీరు అదే చెబుతున్నారు. ఇద్దరు అంత డబ్బు ఖర్చుపెడితే ఎంతో పంట పండవలసి వుంటుంది కరువు కాటకాలు ఎందుకు వస్తున్నవో చెబుతారా ? ఈ తాలూకాలో ఇంత డబ్బు ఇచ్చాము ఇక్కడ ఇంత ఇచ్చాము అనేది లేకుండా వుంది. తెలంగాణాలో ఏ వూరు లేకుండాపోయింది. అవన్నీ మనవిచేయాలి.

శ్రీ ఎస్ జగన్నాధం —శ్రీకాకుళం డిస్ట్రిక్టు మార్కెటింగ్ సొసైటీ 4 సంవత్సరాలుగా స్పెషల్ ఆఫీసరు చేతులలో వుంది. ఇంతవరకు ఎన్నికలు జరపకుండా కాలక్షేపం చేసుకొంటూ వస్తున్నారు. చెప్పుకోడానికి వీలులేని పరిస్థితిలో వుంది Cooperative Sugar Factory, ఆముదాలవలస అదే పరిస్థితిలో వుంది దానికి ఎన్నికలు జరిపించడానికి ప్రయత్నము చేయాలి అని మనవిచేస్తున్నాను

శ్రీ ఎ. భాస్కరరావు (కంకిపాడు) — అధ్యక్షా, గ్రామీణ పరపతి సంఘాల కాలపరిమితి ఒక సంవత్సరము మాత్రమే వుంది. తరువాత ఎన్నికలు జరపడము, ఎన్నికలయిన తరువాత పార్టీలు సర్దుకొనడానికి కనీసము 6, 8 మాసాలు అయేటప్పటికి మరల ఎన్నికల కార్యక్రమములో పడవలసి వస్తుంది. అందువల్ల వసూలు చాల జాగుగా జరుగుతోంది. Central Banks దగ్గిర (a) class వచ్చేవి, (b) class గాను, (c) class వచ్చేవి (d) class గాను పడిపోతున్నవి. ఈ కాలపరిమితిని 3 సంవత్సరాలకు పెంచడానికి అవశరమైన సవరణ తీసుకని రావాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎమ్ బాగారెడ్డి (జహీరాబాద్).—మహారాష్ట్రలో జిల్లాపరిషత్తులు, పంచాయితీ సమితులు, పంచాయితీ కమిటీలు, మునిసిపల్ బాడీస్ deposits funds ని సెంట్రల్ బ్యాంకు ద్వారానే వాడుతున్నారు. దానివల్ల వారి ఆర్థిక స్థోమత బాగుపడ్డమే కాకుండా private deposits attract చేయబడుతాయి అటువంటి విధానం ఆలోచిస్తారా ?

శ్రీ జి. సి వెంకన్న — అప్పులు sanction చేయడములో ద్వంద్వ విధానము వుంది. దాని వల్ల చాల ఆలస్యము జరుగుతోంది. పంచాయతీ సమి

తులు enquiry ని conduct చేయాలి. అటు తరువాత land mortgage bank enquiry conduct చేయాలి ఈ రెండు అయ్యేసరికి పంట ఇంటికి వస్తుంది. పంచాయతీ సమితుల నుంచి తీసివేసి complete గా land mortgage bank ద్వారా enquiry చేసే ప్రయత్నము చేస్తారా? తుంగభద్ర హై లెవెల్ చానల్ first stage అయిపోయింది నీరు వదలి పెడుతున్నారు గత సంవత్సరం విడిచిపెట్టారు Financial Corporation అప్పు ఇచ్చేదానికి సిద్ధముగా వుంది. దానికి తగిన చర్యలు ప్రభుత్వము తీసుకొంటుందనుకొంటున్నాను. అది ఏ స్టేజిలో వుంది, ఎంత త్వరగా loans ఇస్తారో చెబుతారా?

(శ్రీ కె విజయభాస్కరరెడ్డి — మిత్రులు తిమ్మయ్యగారు చెప్పినది వాస్తవముకాదు. నాదగ్గిర సమాచారము వుంది రాయలసీమలో 85 సొసైటీలు register అయివున్నవి. ఏమి పని జరుగుతున్నది విచారించవచ్చు. National Co-operative Development Corporation వారు Processing Units రాష్ట్రీ వ్యాప్తముగా rice mills కే కాదు, అన్ని mills కి ఇస్తారు ఇది out side the State Plan వారు ఇచ్చేటప్పుడు ఇతర రాష్ట్రాలకన్న మనము మిన్నగా ఉపయోగించుకొన్నందుకు అందరు అభినందిస్తారనుకొన్నాను ఈనాడు చేసిన చర్యలవల్ల మన రాష్ట్రానికి ఎంతో ప్రోమత కలుగుతుందనే భావము వుంది ఎవరికో ఒకరికి యిచ్చారని చెప్పారు అది వాస్తవముకాదు, ఈ సభాముఖాన ఎన్నిసార్లు answer చేశారో తెలియదు Table పైన Papers పెట్టడం జరిగింది రెండర్లు పిలిచాను. చట్టసమ్మతముగానే చేశారు ఎటువంటి అనుమానాలు వుంచుకోవద్దని మనవి చేస్తున్నాను వెంకన్నగారు చెప్పిన విషయము తుంగభద్ర హై లెవెల్ కెనాల్ సెకండ్ స్టేజి విషయం loans sanction విషయము తొందరలో అవుతుంది. వారం పది రోజులలో sanction వస్తుందనే నమ్మకము వుంది. తొందరలో second stage ఇస్తారు. సిమ్మా జగన్నాథంగారు చెప్పిన శ్రీకాకుళం విషయములో మొన్న short notice question answer చేశాను అప్పుడు వారు లేరు. ఏ చర్య తీసుకోవాలని ప్రభుత్వ ఆలోచనలో వుంది, కోర్టుకు ఎన్ని వెళ్ళినవి, ఏమి ఇబ్బందులు వున్నవి వారికి తెలుసు. తొందరగా చర్యలు తీసుకొనాలనే ఉద్దేశ్యము వుంది. 8 sugar factories సహకార రంగములో వున్నవి. Sugar factories గురించి 5 నిమిషాలు time ఇస్తే బాగుండేది. 1964-65 వరకు బాగా నడచినవి ఇతర sugar factories మాదిరి లక్షా 70 వేల టన్నులకు మించి crush చేసినవి. 2 సంవత్సరాలుగా sugar mdustry లో crises రావడము అందరికి తెలుసు. బెల్లం ధర ఎక్కువ కావడము, ఖండసారి ప్లాంట్సు రావడమువల్ల చెరుకు సప్లైలేక ఈ సంవత్సరము నష్టపడే పరిస్థితులున్నవి ముఖ్యమంత్రిగారు, నేను, కలెక్టరు, డైరెక్టర్సు అందరము 2, 3 సార్లు సమావేశమయినాము మొలాసిస్ గురించి. excise duty తగ్గించడానికి ముఖ్యమంత్రిగారు ఆ లెవెల్‌లో చర్య తీసుకొంటారు Reserve Bank వ్యాపారం చేసిన విధానాన్ని తగ్గించి ఎరువులుగాని, లోన్సుగాని factories ద్వారా ఇవ్వడానికి వీలుందేమో చూసి దానిని improve చేయాలనే ఉద్దేశ్యము వున్నది యింకా మిత్రులు విజయ నరశింహారాజుగారి లాంటివారు Transport charges

యివ్వాలి అంటున్నారు. యివ్వడం అంత మంచిదికాదు ప్రత్యేక పరిస్థితులు వుంటే ఏమైనా ఆలోచన చేయవచ్చు గత ఫ్యాక్టరీని రతీంచుకోవలసిన బాధ్యత మనపైన వుంది ప్రభుత్వం వీలైనన్ని చర్యలు తీసుకొనుటకు ప్రయత్నిస్తుంది

శ్రీ సిహెచ్ జంగారెడ్డి:— తెలంగాణాలో Grain Banks అనేటటు వంటివి వున్నాయి. దాదాపుగా 11 సం॥ రాలుగా ఒక్కటిగూడా నడవడం లేదు. Secretary గానీ, President గానీ ఏ వూళ్లోనూ Grain Bank నడవటం లేదు కాబట్టి దీన్నిగురించి Enquiring Officer ను వేస్తారా? Paddy ని collect చెయ్యవచ్చు.

Mr Speaker - The question is

To reduce the allotment of Rs 2,03,37,000 for Co-operation by Rs 100

జిల్లా మార్కెటింగు సొసైటీలు ఎరువులను సక్రమంగా సరాలములో సరియైన రేటుకు సరఫరా చేయనందుకు ప్రభుత్వమును విమర్శించుటకుగాను

The cut motion was declared negatived

A poll was demanded and the House divided thus.-

Ayes 49, Noes 95, Neutrals Nil

The cut motion was negatived.

Mr Speaker:- The question is:

To reduce the allotment of Rs 2,03,37,000 for Co-operation by Rs 100

To criticise Government for its interference in the Co-operative field at every stage, in the matter of elections etc.

To reduce the allotment of Rs 2,03,37,000 for Co-operation by Rs 100

To criticise the Government for not taking steps to conduct elections to the Sugar Factory, Amadalavalasa in Srikakulam Dist.

To reduce the allotment of Rs 2,03,37,000 for Co-operation by Rs. 100

Failure of the Government to take steps to conduct enquiry into the allegations against Sri B Rajagopala Rao when a memorandum is filed by Dist Congress M L A, and Samithi Presidents of Srikakulam Dist

The cut motions were negatived

Mr Speaker —The question is

To reduce the allotment of Rs. 2,03,37,000 for Co-operation by Rs 100

సహకార సంఘాలలో వేదలకు సరైన ఋణ సౌకర్యాలు కలుగచేయ నందున—నిరసనగా

The cut motion was declared negatived

A poll was demanded and the House divided thus:

Ayes 45, Noes .96, Neutrals .Nil

The cut motion was negatived.

Mr Speaker — The question is·

To reduce the allotment of Rs 2,03,37,000 for Co-operation by Rs 100

To criticise the Government for abolishing rebate hitherto given to encourage hand-loom industry in the State

To reduce the allotment of Rs. 2,03,37,000 for Co-operation by Rs 100

As the Co-operative Department failed to run the Societies officiently and many of them exist on paper

To reduce the allotment of Rs 2,03,37,000 for Co-operation by Rs. 100

For the failure of State Government in discharging its duties to see that the co-operative marketing societies realy transact the marketing business, instead of acting as the private businessmen

To reduce the allotment of Rs. 2,03,37,000 for Co-operation by Rs 100

To criticise the Government in not taking steps for functioning Marketing society at Bestavaripet, in Giddalur Taluk selecting all credit societies for dealing with chemical fertilizers.

The cut motions were negatived.

Mr Speaker·— The question is·

To reduce the allotment of Rs 2.03,37,000 for Co-operation by Rs 100

Nothing is mentioned about the improvement of Weavers' Co-operative Societies The Loans provided to the Agriculturists through Central Bank, and Land Mortgage Banks are quite inadquate.

The cut motion was declared negatived

A poll was devided and the House divided thus:

Ayes.. 45 Noes.. 97

The cut motion was negatived

Mr Speaker.— The question is·

To reduce the allotment of Rs 2,03,37,000 for Co-operation by Rs. 100

సహకార రంగంలో పంచదార మిల్లులు, నూలు మిల్లులు సక్రమముగా పనిచేయనందుకు ప్రభుత్వమును విమర్శించుటకు గాను

To reduce the allotment of Rs. 2,03,37,000 for Co-operation by Rs 100

సహకార రంగములో రైసు మిల్లులలో సక్రమముగా పనిచేయనందుకు ప్రభుత్వమును విమర్శించుకు గాను

To reduce the allotment of Rs 2,03,37,000 for Co-operation by Rs 100

కృష్ణాజిల్లా కైకలూరులో మార్కెటింగు సొసైటీ వారపున నిర్మించిన రైసు మిల్లుకు లక్ష పదివేలు రూపాయలు ఖర్చుకాగా రాష్ట్రములోని మిగతా నూటతొమ్మిది (109) మిల్లులకు లక్షా పదిపేల చొప్పున వృధాగా ఖర్చు చేసినందుకు ప్రభుత్వమును విమర్శించుటకు గాను

The cut motions were negatived.

Mr. Speaker — The question is

"That the Government be granted a sum not exceeding Rs 2,03,37,000 under Demand No. XXIII–Co-operation."

The motion was adopted

DEMAND No. XXVI-LABOUR AND EMPLOYMENT
Rs, 1,29,33,000

Sri Konda Lakshman Bapuji:— Sir, I beg to move·

"That the Government be granted a sum not exceeding Rs 1,29.33,000 under Demand No XXVI–Labour and Employment."

Mr Speaker — Motion moved.

Sri K Ramanatham — Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,29,33,000 for Labour and Employment by Re. 1

నిరుద్యోగులుగా వున్నవారి జీవనోపాధి కల్పించక పోగా, వున్న ఉద్యోగులను కూడా నిరుద్యోగులుగా చేస్తున్న ప్రభుత్వ విధానము గురించి విమర్శించుటకు గాను.

Mr Speaker·— Cut motion moved.

Sri N Raghava Reddy.— Sir, I beg to move

To reduce the allotment of Rs 1,29,33,000 for Labour and Employment by Rs. 100

12 సంవత్సరముల నుండి తమ చెమటోడ్చి నాగార్జున సాగర్ నిర్మాణములో భాగస్వాములైన లేబర్ మరియు ఎంప్లాయస్‌ను వివిధమైన ప్రతిఫలం లేకుండ రెగ్రెంచ్ చేయుచున్న కార్మిక వ్యతిరేక విధానానికి నిరసనగా.

Mr Speaker – Cut motion moved

Printed Spech on Demand No. XXVI is included as appendix.

Sri Thangi Satyanarayana — Sir, I beg to move.

To reduce the allotment of Rs 1,29,33,000 for Labour and Employment by Rs 100

To criticise the Government for its failure to provide employment to so many unemployed.

Mr. Speaker — Cut motion moved.

Sri N Raghava Reddy — Sir, I beg to move

To reduce the allotment of Rs 1,29,33,000 for Labour and Employment by Rs 100

రాష్ట్రంలోని వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు గిట్టే విధంగా చట్టం చేసి అమలు జరుపుటలో విఫలమైన ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానానికి నిరసనగా.

Mr Speaker —Cut motion moved

Sri C V K Rao — Sir, I beg to move

To reduce the allotment of Rs 1,29,33,000 for Labour and Employment by Re. 1

To urge the Government that there should be no cut in Social and development organisations as it serves a much needed social activity

To reduce the allotment of Rs. 1,29,33,000 for Labour and Emloyment by Re. 1

To stop retired personnel as Industrial Tribunal and when appointed replace them with efficient and competent personnel from the judiciary in service

Mr. Speaker — Cut motions moved.

(శ్రీ) సిహెచ్ రాజేశ్వరరావు —ఇప్పుడు సమయం ఒక గంటకూడా లేదు. Labour demand చాలా ముఖ్యమైంది. రేపు సోమవారంకూడా సమయం చూసుకొని ఒక గంటో రెండు గంటలో పర్మాటు చేసుకుందాం.

Mr Speaker —What about the other demands.

(శ్రీ) సిహెచ్. రాజేశ్వరరావు:— ఇవాళ కూర్చోడానికి Telangana Regional Committee meeting వుంది.

మిస్టర్ స్పీకర్ —పోమవారం ఈ Demand మీద ఒక గంట తీసుకుంటే. మిగత Demands గురించి ఏమిచేయాలి ?

(శ్రీ) సిహెచ్ రాజేశ్వరరావు —సమయం ఎక్కువ తీసుకొని సాయం కాలము గూడా కూర్చుందామని

Mr Speaker —It is left to the House. It is going on like this day to-day.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—ఒక గంట అయినా ఈ demand మీద చర్చించకపోతే న్యాయం జరగదు.

Sri G Siviah —We may not be able to contribute much on the Labour Demand.

Mr Speaker :—The hon. Members contributed during the Zero hour

Sri G Siviah —You may allot 3 hours ..

Mr Speaker :—We are losing every day 2 hours on other matters which are not on the agenda.

Sri G Siviah —Or we can sit continuously till 3 p. m.

Sri A Eswara Reddy :—Mr. Speaker, I am totally against this Labour Demand and I characterize this Labour Demand as a wolf in sheep's clothing. దీనివల్ల ప్రయోజనం మాత్రం లేదని, ఇది employers యొక్క Department గా పరిగణించుకోవలసిన అవకాశం వుందని ఇది ఏ మాత్రం కార్మికులకు బీదలకు సహాయంచేసేదిగా లేదని వినయపూర్వకంగా చెపుతున్నాను. సామ్యవాద వ్యవస్థను ఏదో స్థాపిస్తామని, Society Justice చేస్తామని ప్రభుత్వం తలపెట్టినా కార్మికులకు మాత్రం ఎలాంటి సదుపాయం మాత్రం కూర్చకుండా వాళ్ళ అవస్థలు మరీ దుర్భరమైపోతున్న విషయం మనం గమనించాలి. Labour department తీసుకొన్న కేసులు పారిశ్రామిక వివాదాలై కోర్టులకు, హైకోర్టులకు పోవడం, తిరిగి పునర్విచారణకు Labour Courts కు పోవడం, వారికి ఎలాంటి ఇంటీరిమ్ రిలీఫ్ రావడంలేదని మంత్రిగారికి తెలియచేస్తున్నాను Industrial Disputes Act చాలా లోపభూయిష్టమైనది. అందులో రెండవ క్లాజును మీకు చదివి, వినిపిస్తాను. "Section 36 (3) No Party to a dispute shall be entitled to be represented by a legal practitioner in any conciliation proceedings under this Act or in any proceedings before a Court." ఇది చాలా విచిత్రంగా ఉంది. దీనిలోనే "Section 36 (2). An employer who is a party to a dispute shall be entitled to be represented in any proceeding under this Act by-

(a) an officer of an association of employers of which he is a member,

(b) an officer of a federation of associations of employers to which the association is affiliated,

(c) where the employer is not a member of any association of employers (he may be represented), by an officer of any association of employers connected with any other employer engaged in,..... " అని అక్కడ వ్రాసిఉంది దీనిని shelter గా తీసుకొని ఎంప్లాయర్సు వకీళ్లను పెట్టుకొని, వాదించడానికి అవకాశం ఉంది అది ఏ మాత్రం బాగాలేదని మనవి చేస్తున్నాను కార్మికులకు రక్షణలేకుండా పోతున్నది. ఎన్ని సంవత్సరాలు ఎన్నేండ్లు వారిని పర్మనెంటు చేయుటలేదు. 240 రోజులు ఒక పరిశ్రమలో పనిచేసినట్లయితే వారిని పర్మనెంటు చేయాలి. ఉదాహరణకు తిరుపతి కాటన్

మిల్సులో పనిచేసే కార్మికులను యింతవరకు పర్మనెంటు చేయలేదు మనదేశంలో పారిశ్రామిక అశాంతి ప్రబలుతోంది 'గెరావో' అనేది తప్పుడు చర్యే అయినప్పటికి, దానిని సమర్పించకుండా ఉండలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కార్మికులు కష్టాలలో ఉంటే మనం ఏమిచేస్తున్నాము? Labour Courts కూడ ఏమీ చేయలేకుండా ఉన్నాయి? అంతుకే గెరావోలు ఎక్కువ అయిపోతున్నాయి. Labour చట్టాలను సరిగా అమలుపరచడంలేదు ముఖ్యంగా అజంజాహి మిల్లులోని కార్మికుల పరిస్థితి చాల హీనంగా ఉన్నది పారిశ్రామిక రంగంలో శాంతి ఉన్నప్పుడే దేశం అభివృద్ధి పొందుతుంది ఈ రంగంలో ప్రభుత్వం విఫలమైనదని మనవిచేస్తున్నాను.

ఇక మినిమమ్ వేజెస్ ఉన్నది ఈ మినిమెమ్ వేజెస్ కమిటీ కార్మికులకు ఏమీ ఉపయోగపడడంలేదు. కమెటీ మినిమెమ్ వేజెస్ ఉండాలని చెప్పింది. కాని దానిని అమలు జరపడంలేదు ఉలెన్ కార్పెట్ సంఘాన్ని ఒక దానిని ఒకటిన్నర సంవత్సరాల క్రింద constitute చేశారు. 1962 లో సినిమాలో పనిచేసే కార్మికులకు ఒక సంఘాన్ని వేశారు అప్పటి పరిస్థితులకు, ఇప్పటి పరిస్థితులకు చాల వ్యత్యాసం ఉంది. 1967 లో ఈ కనీస వేతనాలను సరిజేయక పోతే ఎట్లా? ఇదివరలో నిర్ణయించిన కనీస వేతనాలను సవరించవలసిన అవసరం ఎంతఅయినా ఉంది. వాటిని సవరించడానికి మరల Maximum Wages Committees ను వేయాలి. అడ్వజరీ బోర్డులు ఉన్నాయని మంత్రిగారు చెప్పారు అందులో I. N T U C మరియు A I T U C వారలకే ప్రాతినిథ్యం యిస్తున్నారు పార్టీలకు సంబంధములేక, ప్రజలకు సేవచేస్తున్న వారికి అవకాశం యివ్వడంలేదు. ఏ పార్టీతో నిమిత్తంలేకుండా, కార్మికుల కొరకు పనిచేస్తువున్న వారికి కూడ, అడ్వయిజరీబోర్డులలో ప్రాతినిథ్యం యివ్వాలని కోరుతున్నాను.

[Smt. Ramakumari Devi in the Chair]

Workers కొరకు కేటాయించిన 20 లక్షల 18 వేలల్లో యింకా 6 లక్షల రూపాయలు dispose చేయలేదు. రాష్ట్రంలో పరిష్కారం కానటువంటి కేసులు యింకానూటికి నలభైవంతులు ఉన్నాయి. జాప్యంవల్ల కార్మికులకు ఎలాంటి సౌకర్యమూ కలుగడంలేదు. సర్జికల్ కాటన్ ఫ్లాంటని, తిరుపతి కాటన్ మిల్సు దగ్గర ఉంది అందులో పనిచేసే కార్మికులకు వేలు తెగిపోతే, ఎలాంటిసహాయమూ చేయలేదు. వ్యవసాయ వస్తువులకు కనీసధరలను నిర్ణయించి, వ్యవసాయ కార్మికులకు కనీసవేతనాలను నిర్ణయించినందువల్ల వారికి ఎట్టి ఉపయోగం కలుగ లేదు. Industrial Disputes Act ఉంది. I. D No 5, I. D. No. 15 I D No 33 క్రింద రెండువందలమంది కార్మికులు ఉన్న trade union ను register చేసి వెంటనే తీసివేశారు Labour Departmentకు రిపోర్టుచేసినాజవాబు చెప్పడానికి రెండుసంవత్సరాలు పట్టింది. తర్వాత కుమరయ్యగారి బెంచికివచ్చింది. అక్కడదాన్ని త్రోసివేస్తే ఈdepartment కు labour court కు Jurisdiction లేదని తిరిగి వంపించారు.పునర్విచారణకు వచ్చింది. ఇప్పటికి 3, 4 ఏళ్ళు అయింది.

యింతవరకుinterim reliefగలుగలేదు.కొన్ని సంవత్సరాల క్రింద labour award pass అయితే దానిని అమలుచేయడానికి ఎలాంటి clause కూడాలేదు I D Act లో ఒక Judgment లో management చేసింది పొరపాటుఅని ఒక award pass చేస్తే management మేము వినము contempt of court క్రింద తీసుకొనుటకు అవకాశంలేదు అటువంటి I D Act ను కూడా మోసంచేయడం జరుగుతోంది. పేదకార్మికులకు చిన్న చిన్న పరిశ్రమలలో పనిచేయువారికి ఎలాంటి సదుపాయం దీనివల్ల కలుగడంలేదని చెబుతున్నాను presiding Officer సంగతిమనవిచేస్తాను. Presiding Officer Labour Court గుంటూరులోవుంది. ఇప్పటికి 3 ఏళ్ళ కాలంలో 16 మంది Presiding Officers ను district Judge level లో వుండేవారిని మార్చడం జరిగింది. ఒక్కరుకూడా Camps కు వెళ్ళడంలేదు. ఒకటి పరిష్కారం చేశామని చెప్పడం జరుగలేదు,

[Mr Deputy Speaker in the Chair]

ఎందువల్లనంటే District Judge level లో వారు వస్తున్నారు labour laws గురించి వారికి తెలియవు. అవి తెలుసుకునేలోపలనే వారిని District Judge గా వేయడం జరుగుతుంది. కొందరు చాలా corrupt అయినారని చెప్పక తప్పదు Management దగ్గర డబ్బులు తీసుకొని, కార్మికుల పక్షం న్యాయమున్నప్పటికి అన్యాయం చేస్తున్నారు కార్మికులకు ఎలాంటి సదుపాయం లేదని వినయ పూర్వకంగా తెలియచేస్తున్నాను. 1963 నుంచి నాకు labour తో సంబంధం వుంది. Employee and employer relations తిరుగతోడాలనీ, లేక trade union ను నడిపించాలనిగానీ గాక ఉన్నత్తిని అధోగమింప చేయాలనే అభిలాషతో చెయ్యడం జరిగింది, Management hostile గా తీసుకుంటూ It is accessa ny to the industry అనుకోకుండా వారు workers యొక్క ప్రాబల్యాన్ని అణచివెట్టాలని unfair గా చేస్తునటువంటి సంగతి గమనించాను. మంత్రిగారికి చెప్పాను. అలాంటి Presiding Officer ను పెట్టి case విచారింపచేయడం చాలా అన్యాయం. Labour Tribunal అంటే లోప భూఇష్టముగా వుంది. Senior District Judge, Judge గా వుంటారు. ఏ case కూడా సరిగా జరుగుతోందని నేను వినలేదు. Management కు సహాయం చెయ్యడం, workers కు ఏమాత్రం సహాయం లేకుండా పోవడం జరుగుతోంది. అటువంటిదానిమీద చర్య తీసుకోవాలి. Presiding Officer 3 ఏళ్ళు అయినా గుంటూరులోనే ఉంటాడుగానీ camps కు వెళ్ళరు. Labour Court Gunturలో వుంటే రేణిగుంట నుంచి రావాలంటే workersకు వాళ్ళజీత భత్యాలువివరాలు యిస్తారు.రాకపోతే హాజరుకాలేదు Worker caseకొట్టేస్తాం అని కొట్టివేస్తే ఎంత అన్యాయం జరుగుతోందో చూడండి.Presiding Officer camps వెళ్లాలి. ఒక్క సమస్య పరిష్కారం కాలేదని మీద్వారా తెలియచేస్తున్నాను.

మోటారు కార్మికుల చట్టం లారీ workers కు అనువర్తించదు అని చెప్పారు. దానిలో వ్రాయక పోయినా మన మాత్రం తెలుస్తోంది. ఆ Act కి లాకి workers కు కూడా పెట్టాలని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

Shops and Establishment Act కు ఒక Amendment తీసుకు వస్తున్నామని వారి దగ్గర నుంచి ఒక representation వచ్చింది అది సబబుగా లేదని చెబుతున్నాను. You are kindly requested to move this matter by a resolution in the Assembly and see that by an amendment every shop should be closed on one day in a week of the owner's choice అని చెప్పేచానిలో insert చెయ్యాలని చెప్పారు అది ఎంతో సబబుగావుంది కానీ Sunday మూసివేయాలని ఏదోచెప్పారు. దానిలో మార్పుతీసుకు వస్తున్నట్లు తెలుస్తోంది ఇది సబబుగా లేదని ప్రభుత్వానికి తెలియ జేస్తున్నాను

నిరుద్యోగం పెరిగిపోతోంది దేశంలో. Educated employers 1,44,570 మంది వున్నారని లెక్కలను బట్టి తేలింది. ఈ సంఖ్య లక్షల మందికి పైగా చదువుకొన్న నిరుద్యోగులు వున్నారని దానిలో S S L C క్రింది తరగతుల వారు వున్నారని వారిలోనే ఎక్కువగా నిరుద్యోగులు వున్నారని తెలియ జేస్తున్నాను. దానికి గాను I T Is సాంకేతికలు పాఠశాలలు కొన్ని పెడితే బాగుంటుంది. ఉద్యోగాలు దొరకనివారు మోల్డింగు, ఫిట్టర్, షీట్ మెటల్, మెకానిజం వగైరాలు చదువుకొని అవకాశం వుంటుంది. చిన్నచిన్న మొత్తాలలో గ్రామాలలో ఏర్పరిచకోవలసిన పరిస్థితిని ప్రభుత్వం కల్పించాలి. Arts Colleges పెంచి, P U C లను ఉత్పత్తి చేసేదానికన్నా సాంకేతిక కళాశాలలు పెట్టడం మంచిదని చెపుతున్నాను.

Public Sector కు private sector కు ఏ law enforce చెయ్యడం లేదు Labour Department అధికారులను అడిగితే మాకు ఏమీ అధికారాలు లేవు మేము enforce చెయ్యలేము ఊరికే చెపుతాము అని చెపుతున్నారు Labour Department కు అధికారాలు యిచ్చి అది enforce చెయ్యకపోతే ఎట్లా. Rest sheds లేవు. E S I Schemes కు ప్రాధాన్యం యివ్వాలి. అవి అక్కడ లేవు వారికి కొంత హక్కు అధికారం యివ్వాలని తెలియచేస్తున్నాను.

తిరుపతి Cotton Mill విషయం యిది వరకే చెప్పాను ముఖ్యమంత్రి గారు శాసన సభలో వున్నారు కూడా. వారి good offices ను ఉపయోగించి దేవస్థానం నుంచి ప్రభుత్వం కొంత డబ్బు తీసుకొని కార్మికులకు ఏదో సదుపాయం కల్పించాలి వారిని తిరిగి work లోకి తీసుకుంటే production ను అధికమింప చెయ్యడానికి వీలు అవుతుంది. ఉత్సాహంగా yarn ను supply చెయ్యడానికి సిద్ధంగా వున్నామని తెలియచేస్తున్నాను.

సూర్యనారాయణ, తదితర proprietors, Managing Director రాబోతున్నారు. వారు వచ్చినప్పుడు డేమో సంజాయిషీ చేసి either from T T.D. or from Government itself, యేదో డబ్బుయిచ్చో లేక గవర్నమెంటైనా ప్రాధానం చేసుకునో ఈ తిరుపతి Cotton Mills కు – రేణిగుంటలో వున్నది– తగిన ప్రోత్సాహం యిచ్చి, సహాయం చేయాలని అభ్యర్థిస్తూ, వాకు ఈ మాత్రం కొద్దిపాటు time యిచ్చినందుకు కృతజ్ఞత తెలుపుతున్నాను

(శ్రీ జి సంజీవరెడ్డి (సిరిపూర్) —అధ్యక్షా! కార్మిక మంత్రిగారు ప్రవేశ పెట్టిన demand ను బలపరుస్తూ కొన్ని ముఖ్యమైన విషయాలు మనవి చేస్తున్నాను మంత్రిగారు యిచ్చిన demand ఉపన్యాసంలో చాలా ముఖ్యమైన విషయాలులేవు. ఈ మధ్య నేవారు కార్మిక శాఖకు వచ్చారు కాబట్టి ఈ విషయాలపై వారిదృష్టిని కేంద్రీకరించలేదని భావిస్తున్నాను. మంత్రిగారి ఉపన్యాసంలో ఈ రోజున రాష్ట్రం, దేశం ఎదుర్కొంటున్న ముఖ్యసమస్యలపై వారి యొక్క labour policy ఏమిటో చెబుతారని ఆశించానుగాని, ఇది administrative report తప్పితే, labour policy general గా కనిపించడంలేదు. నేను మంత్రిగార్కి మనవిచేసేదేమంటే రాష్ట్రంలోను, దేశంలోను వున్న పరిస్థితులను ఆలోచించవలసివుంది. కార్మిక ఉద్యమం గురించి దేశంలో పలువిధాలుగా మాట్లాడుతున్నారు మన ప్రభుత్వం యొక్క policy యే విధంగా వుండాలో, మనదేశంలో industrial development యే విధంగా జరిగివుండాలో, కార్మికులకు యే విధంగా సహాయపడాలి, సంస్థలకు ఏ విధంగా సహాయపడాలి, అనే విషయం మీద మనం ఒకఖచ్చితమైన నిర్ణయాన్ని చెప్పవలసిన అవసరం వున్నదని మనవి చేస్తున్నాను. అవిఅన్ని లేకుండా, మంత్రిగారి ఉపన్యాసంలో, యిదివరకు జరిగిన విషయాల గురించి కార్మికులకు ఏ విధంగా సహాయంచేసింది మాత్రం చెప్పారు. నేను మనవిచేసేది ఏమంటే, కార్మిక రంగంలో ప్రభుత్వంగాని, Labour Department గాని సరిగా వ్యవహరించి, పనిచేసినట్లయితే చాలా వరకు కార్మిక సమస్యలు సమసిపోతాయని భావిస్తున్నాను. ఈ రోజున మనం మంచిచేయాలను కున్నప్పుడు, Labour Department సరియైన పద్ధతిలో, చిన్న, చిన్న విషయాల్లో వ్యక్తిగత విషయాలకు పోకుండా, group politics లోకి పోకుండా, యేనాయకుని పడితే promotion వస్తుందో అనే ఆశ పెట్టుకోకుండా, కార్మిక ఉద్యమం దృష్టిలో పెట్టుకుని, రాష్ట్రానికి యే విధంగా మేలు చేయాలిఅనే ఉద్దేశాన్ని మనస్సులో పెట్టుకుని పనిచేస్తే 90 percent తగాదాలు చక్కబడతాయని నేను అనుకుంటున్నాను Department సక్రమంగానడిస్తే ఈ తగాదాలు పరిష్కారం అవుతాయని నేను మనవి చేస్తున్నాను weaker section of the society ని protect చేయడానికి ఈ Labour department స్థాపించబడింది. చాలా మంది ధనవంతులు, industrialists ఈ labour section ను exploit చేస్తున్నారు. అది చేయకుండా వుండాలని, వీళ్ళను కాపాడాలని, వారి యొక్క హక్కులను రక్షించాలని ఈ Labour department యొక్క ఉద్దేశం. ఈ ఉద్దేశాన్ని ఈ department మరచిపోయి, యజమానుల grievances చూస్తున్నారు గాని, కార్మికుల grevances చాలాచోట్ల చూడడంలేదు. యజమానులు, యిబ్బందులు, grievances చూడకూడదని అనడంలేదు కార్మికుల కష్టాలు, యజమానుల కష్టాలు ఈ రెండూకూడా దృష్టిలో పెట్టుకుని, రాష్ట్రానికి, దేశానికి, కార్మిక ఉద్యమానికి, పారిశ్రామిక అభివృద్ధికి, ఒక policy ని నిర్ణయించుకోవాలి. అటువంటి ఖచ్చిత మైన నిర్ణయాలు లేకపోతే మధ్యలో confusion వస్తుంది. మంత్రిగారు ప్రతిసారి మారుతూవుంటే, Labour department ఉద్దేశాలను, తెలుసుకొనడానికి కొంతకాలం పడుతుంది, అంతవర్కు Workers కొన్ని యిబ్బందులకు

గురికావలసివస్తుంది, ఈ మధ్యలో department వారు advantage తీసుకొడానికి సావుకాళం వుంటుంది. అందువల్ల దీనిని గమనిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఈ మధ్య మనం చాలా Minimum Wages Committees ను వేశాం కనీస జీతాలు నిర్ణయించడానికి. ఆ కమిటీలను వేశేప్పుడు మంత్రిగారు ఒక ముఖ్యమైన విషయం చెప్పారు. యే Independent Trade Union కు representation యివ్వలేదు. Central organitsation కు మాత్రమే యిస్తామని చెప్పారు నేనుమనవి జేసేది ఏమంటే, All India pattern లో మనం ఆంక్షాకూడా, కార్మికులు, గవర్నమెంటు, యజమానులు, All India Organisation ను బలపర్చాలి, Central organisation ద్వారానే, trade union movement కు మనం develop చేయాలి, చిన్న, చిన్న Independent Union కు యిస్తే దేశానికి పారిశ్రామిక ఉద్యమానికి ముప్పు రావచ్చు, Code of conduct, Code of disipline తీసుకువచ్చి నప్పుడు, Central Organisations already accept చేస్తున్నది కాబట్టి, అందులో affiliation అయిన Union accept చేయక పోయినా, Autometic గా apply అవుతుందనివారు చెప్పారు. అదేవిధంగా మనం individual organisation ను ప్రోత్సహించి, యేదో Central organisations కు పొమ్మనాలి కాని Central Organisation కేమనం ignore చేస్తే, basic concept of minimum wage ను అసలు All India pattern వుంది. minimum wages ఈ item తీసుకుని నిర్ణయం చేయాలి—ఇప్పుడు మీరు చిన్న, చిన్న individual Union కు యిస్తే Central organisation కు మీరు చూడకపోతే Ultimate గా జరిగేదేమంటే ఆ industries మటుకు, ఆయనకు వుండే యిబ్బందులను చూస్తాడుగాని, All India level లో industries పరిస్థితి ఏమిటి యితర States లో కనీస వేతనం యే విధంగా fix చేసారో అన్నవిషయం మరచిపోతాడు ఆ విధంగా చూడడానికి వీలులేదు అందుచేత Central organisation వుంచి, fixation విషయంలో వున్న Scientific approval ను అమలు చేయాలని మనవి చేస్తున్నాను. ఈ Minimum Wage Act అమలుజరిపిన తరువాత చాలామంది, Management వారు Contract labour system పెడుతున్నారు. అయినా ఈ Minimum Wage Act ఆ Contract labour కు కూడా వర్తిస్తుంది, కాని సరియైన implementation లేకపోతున్నది. కనుక దానిని గమనించాలని కోరుతున్నాను. Organisation major industries లో ఈ కనీస వేతనం నిర్ణయించవలసిన అవసరం లేదని, అనుకుంటున్నప్పుడు, అక్కడ వుండే casual labour, temporary labour—ఇప్పుడు సిరిపూరు Paper Mills తీసుకొండి, Sir Silk Mill తీసుకొండి,—ఆ పెద్ద industries లో రోజుకు 1-8-0, 1-12-0 Workers కు యిస్తున్నారు. అక్కడ ఈ minimum wages fix చేయమంటే, అది పెద్ద organised industry కాబట్టి organised workers కాబట్టి వారికి minimum wages fix చేయడానికివారు లేదని అంటున్నారు. ఆ విధంగా workers suffer అవుతున్నారని మనవిచేస్తున్నాను Labour Advisory Committee గురించి మంత్రిగారు చెప్పారు ఇదివరకు Labour Advisory Committee నిర్ణయం తీసుకుంటే దానికి మంత్రిగారు వామి

యిచ్చారు ఒక Contract Labour Abolition Committee ని వేసారు. ఆ Committee report యిచ్చి 2, 3 సంవత్సరాలు అయిపోయింది. దానిని యింతవరకు publication చేయలేదుకాని, Labour Advisory Committee లో మంత్రిగారు వాగ్దానం చేసారు ముగా కమిటీ రిపోర్టు అని ఒగటి వున్నది ఆ కమిటీ 4, 5 సంవత్సరాల క్రితం report యిచ్చింది అది కూడ యింతవరకు publish కాలేదు Industrial truce resolution గురించి మంత్రిగారు తమ ఉపన్యాసంలో చెప్పారు ఈ resolution పైన Consumer Co-operative Societies పెట్టారు. తరువాత emergency production committee పెట్టారు. చైనా దండయాత్ర చేసినపుడు ఈ department ఏమిచేసింది అప్పుడు Central Government వారు, అక్కడ వుండే trade unions తో కలసి ఒక industrial truce resolution నిర్ణయం తీసుకుని దానిపైన Consumer Co-operative Societies పెట్టారు. ఆ Consumer Co-operative Societies గతి, తల్లిదండ్రిలేని పిల్లవాని గతిలా వున్నది. దానికి, బియ్యం, తిండి గింజలు, ధనం యిచ్చేవాడు లేడు. ఇంతకు ముందు management సహాయం చేసేది, యిప్పుడు అది కూడా లేదు కొన్ని చోట్ల వున్నది ముసివేయబడుతున్నాయి ఈIndustrial resolution యొక్క effects, implementation అట్లా వున్నది. ఈIndustrial Production Committee ని పెట్టామన్నారు ఈ Industrial truce resolution లో production committee అని, consumer అని రెండే చెప్పారు Voluntary arbitration విషయం మరచిపోయారు. Industrial dispute లో strikes, lock out లు జరగకూడదని ఆ resolution లో వున్నది. ఈ dispute అన్ని కూడా Voluntary arbitration కు పోవడానికి ప్రయత్నం చేయాలని ఆ truce resolution లో వుంది ఇంతవరకు మన department వారు ఆ కార్మికుల యొక్క మేలు గురించి గాని, Industries మేలు గురించి గాని, dispute ను solve చేయడానికి దృష్టిలో పెట్టుకుని, దానిని అమలులో పెట్టలేదు. ఆ industrial resolution cold storage లో పడి వున్నది. నాకు తెలిసినంతవరకు ఈ industrial truce resolution ను Labour department మరచి పోయింది. కాని మంత్రిగారి ఉపన్యాసంలో అది పెట్టినట్లు తెలుస్తున్నది. Industrial disputes లో వున్న సమస్యలను పరిష్కరిస్తే బాగుంటుంది. Trade Union Act గురించి చెప్పాలంటే—labour department అన్యాయానికి నేను victim అయినాను ఏ విషయంలో అయినప్పటికి Labour Commissioner కు గాని, Registrar కు గాని దరఖాస్తు యిస్తే, దరఖాస్తు యిచ్చినవారు ఏ గ్రూపుకు సంబంధించినవారనే విషయానికి ప్రాధాన్యత యిస్తున్నారు. తరువాత యే యూనియన్, మొదలగు వాటిని పరిశీలించిన తరువాత పరిష్కారం చేయటకు ప్రయత్నిస్తున్నారు ఫలానావారు నాయకుడని చెప్పే అధికారం Labour dept కు లేకపోయినప్పటికి సర్ సిల్కు ఫ్యాక్టరీలో ఫలానావారు నాయకుడని Act కు విరుద్ధంగా ప్రవర్తించి చెప్పారు. ఇది సబబుగాదని చెప్పినప్పటికి వినలేదు High Court permission తో writ వేశాను. ఆ అధికారం Labour dept కు లేదని హైకోర్టువారు చెప్పారు.

యూనియన్‌లో నాయకత్వ ఎన్నికల విషయంలో తగాదావస్తే, రూల్సు ప్రకారం ఆ ఎన్నిక జరిగిందా, లేదా అనే విషయంలో లీగల్ పాయింటు లేదు. కనుక సివిల్ సూట్‌లో పోవాలని అలహాబాదు హైకోర్టు వారు ఒక నిర్ణయం చేశారు యూనియన్ ను investigation చేయుటకు Registrar కు అధికారం వుందని బీహారు హైకోర్టు చెప్పింది దానిని advantage గా తీసుకొని వారి యిష్టం వచ్చిన వారిని, వారి అవసరాలను తీర్చుకొనుటకు Labour department వ్యవహరిస్తున్నది ఈ Labour department గత రెండు మూడు సం రాలలో ప్రవర్తించినట్లుగా గత 23 సం రాలలో యెప్పుడూ ప్రవర్తించి యుండలేదు. Dept యెలా పనిచేస్తున్నదనే విషయం అడిగేవారే లేరు మంత్రిగారు కొత్తవారు కనుక మేమి చెబితే అది లా వున్నట్లుగా department పనిచేస్తున్నది. సర్ సిల్కు విషయంలో ఫలానావారు నాయకుడని చెప్పారు. అది మాత్రం మంచి పద్ధతి కాదని మనవి చేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఇప్పటికి 50 నిముషములైనది.

శ్రీ జి సంజీవరెడ్డి:—పైము ఎక్కువ యిస్తే మాట్లాడగలను, లేనిచో మాట్లాడననే విషయం మొదట స్పీకర్ గారికి చెప్పాను కాంగ్రెసు వారిలో కూడా ఎక్కువమంది మాట్లాడే వారు లేరు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ — నాదగ్గర కాంగ్రెసు వారి పేర్లు మూడు ఉన్నాయి నాకు అభ్యంతరం లేదు ప్రతిపక్ష సభ్యులందరికీ అవకాశం యివ్వాలంటే time యెక్కువ కావాలి

శ్రీ జి సంజీవరెడ్డి —రాష్ట్రంలోని workers పరిస్థితులు బాగుపడాలంటే అన్ని విషయాలను సరిచేసుకోవాలి

162 accidents జరిగాయని మంత్రిగారి ఉపన్యాసంలో ఉంది. దానిని బట్టి factory act లో ఎంత efficient గా పని చేస్తున్నది అర్థం అవుతున్నది. తరువాత textile mills centres, హైదరాబాదు నిజాం సుల్తాన్ factory union workers కు wages యివ్వడం లేదు. ఒక Inspector అక్కడకు వెళ్ళి పరిస్థితులు తెలుసుకొని దావా వేయవచ్చు, workers అయినా, లేక యూనియన్ అయినా దావా వేయవచ్చు యజమాని complaint చేస్తే వెంటనే action తీసుకుంటారు. కాని workers complaint చేస్తే సరైన సమాధానం కూడా రాలేదు. మంత్రిగారికి చెప్పుకోండి. లేకపోతే దావా చేసుకోమని చెబుతున్నారు Factory Act అంతా బాగా implement కావాలని మనవి చేస్తున్నాను Industrial relations, strikes మొదలగునవి చూస్తే department యొక్క effectiveness తెలుస్తుంది. 1966 లో No of workers involved—58,099 No of men days lost—5 19 lakhs 1965 లో No. of workers involved—71,034 No of men days lost—4 92 disturbances, strikes వల్ల ఫ్యాక్టరీలలో ఉత్పత్తి తగ్గినదని చెబుతున్నారు.

Production fall in the following industries .

Cotton textiles	13%
Rayon textiles	30 7%
Jute Products	17 2%
Paper	8.5%
Cement	10.7%
Vanaspathi	25.4%

ఈ విధంగా ఈ industrial decrease వచ్చింది కారణం ఏమిటంటే, Labour Department సక్రమంగా పనిచేసి సరియైన time లో issues పైన attention ఇచ్చి దానిని పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేసినట్లయితే ఇంత production loss రాష్ట్రానికి, దేశానికి వచ్చేదేకాదు కాని department నిద్ర పోతున్నది. రెండవది strikes విషయం ఉన్నది. Strikes 1965 లో 110 అయితే 1966 లో 105 అంటే 5 తక్కువ, కాని Lock out చూచినట్లయితే 1965 లో 9 అయితే, 1966 లో 9 lock outs అయినాయి. ఇక strikes లో workers involved చూచినట్లయితే 1965 లో 29,191 అయితే 1964 లో 54,496 మంది అన్నమాట ఈ figures బట్టి చూచినట్లయితే, number of strikes may be less, but the workers involved have increased from 29 to 50 thousands Lock outs లో కుండా అదే విధంగా ఉన్నది Lock-out లో workers involve 1965 లో 1843 అయితే, 1966 లో 3606. ఈ విధంగా మనము loss in strikes and lockout లో చూచినట్లయితే 1965 లో 4,91,780 days lost, అయితే 1966 లో 5, 19, 240 days lost and the production has suffered What is the reason for it? ఇంత పెద్ద loss కావడానికి, product on fail కావడానికి అంత పెద్ద workers agitation ఏమి ఉంటుందనేది మనవి చేస్తున్నాను. అదేవిధంగా Departments సరియైన time లో సరియైన action attention ఇవ్వకపోవడం, రెండవది వార్లు ప్రారంభమునకు లేచినప్పటి నుంచి యే మంత్రిని పట్టాలా, ఏ నాయకుని పట్టితే మంత్రి వింటాడు, ఏ నాయకుని వెంట పోతే నాకు promotion వస్తుంది అనేది తప్పితే, నిజంగా effective గా sincere గా honest గా labour problems మనం solve చేసి మన దేశానికి, మన రాష్ట్రానికి మేలు చేస్తాము అనే ఉద్దేశం లేదనే మనవి చేస్తున్నాను. అంతే కాదు ఇప్పుడు మంత్రిగారి రిపోర్టులో మీరు చూచిఉండవచ్చును. 1966 లో 240 cases conciliation లో తీసుకొన్నామని చెప్పారు. అందులో 139 Industrial Tribunal కు refer చేశారు. అంటే ఏమిటంటే, dispute వచ్చింది Conciliation కు పెట్టి తక్కినవన్నీ తగాదా పరిష్కారమైనా కావచ్చు లేకపోతే ఆయన దగ్గర case లేదు పొమ్మని చెప్పేశాము అని. అంటే. పరిష్కారం కానివి 169 Industrial tribunal కు పంపించేశారు, ఈ Labour Department లేకుండా, ఎవరి సహాయం లేకుండా workers తామే agreement చేసుకొన్నవి 276 cases అంటే workers తమ యొక్క managment తోటి negotiators ద్వారా agreement చేసుకున్నారు. యీ

నెంబరు చాలా తక్కువ. ఇంకా ఎక్కువ ఉన్నాయి అటువంటివి అంటే Labour Department, conciliation లేకుండా, Industrial Tribunal లేకుండా direct గా negotiations ద్వారా Union పరిష్కారం చేసుకొన్న నంబరు ఎక్కువ, Departments handle చేసినవితక్కువ. ఇది మన Department యొక్క గతి అని మనవి చేస్తాను, రెండవది, basic principle points ఏమిటో నేను కొన్ని విషయాలు మనవి చేస్తాను. ఈవేళ industrial based cases లో 1967-68 లో శాంతి భద్రతలు ఏ విధంగా కాపాడ గలుగుతారు Law and order maintain చేయనిది. ఉన్న పరిస్థితిని అల్లకల్లోలపెట్టిస్తే వస్తుందా? ఈవేళ cost of living పెరిగిపోతూంది Workers ఎక్కువ demand చేస్తే, మరి Industrial Tribunal కు లేకపోతే, Court కు దానిని refer చేస్తే one or two years అవుతూ ఉన్నది. కనుక ఏవిధంగా మనము industrial peace మనము maintain చేసేది? కాబట్టి, అధ్యక్షా, కొంత scientific approach మన labour problems లో, issues లో తీసుకోకపోతే మాత్రం బాగుండదు. Government of India వారు కొన్ని నిర్ణయాలు చేశారు, ఆ నిర్ణయాలైనా మనము అమలులో పెడితే కొంతవరకు industrial peace కాపాడడానికి అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను. అది ఏమిటంటే "The D A should be linked with the cost of living index number" అని Standing Labour Committee 1958 లో ఒక decision తీసుకొన్నారు ఏమని! All India pattern లో employees, workers, Government కూర్చొని ఈరోజు పెరిగి పోతున్న ధరలవల్ల ప్రతిసారి workers demand చేస్తూ ఉండడంవల్ల, industrial disturbance వస్తూ ఉన్నది కాబట్టి, D A. should be linked with the cost of living index number అనే decision తీసుకొన్నారు. దానిని implement చేయవలసిందని, అసెంబ్లీలో పోయిన 5 సంవత్సరాలు మొత్తుకొన్నాము ఎవరూ మాట్లాడలేదు. ఎవరూ చూచే దిక్కులేదు. సరే, కొత్తమంత్రిగారు వచ్చారు కాబట్టి, వారికి మనవి చేసుకొంటున్నాను కనీసం ఈ basic problems అయినా వారు గుర్తించి దానిపైన concerned వారిని పిలిపించి ప్రయత్నం చేస్తారని మనవి చేస్తున్నాను. రెండవది, ఈ మధ్య Experts Committee ఒక నిర్ణయం ఇచ్చింది, ఈ cost of living index లో defects ఉన్నాయని. దానిని సరి చేయ డానికి ఒక కమిటీని వేశారు. అది 1960 నుంచి మీరు workers కు కట్టివ్వవలెనని చెప్పారు. అది Labour Department కు వచ్చి కనీసం ఇప్పటికి ఒక పది మాసములు అవుతూ ఉన్నది. ఇంతవరకూ మాట్లాడినవారు లేరు అని మనవి చేస్తున్నాను. దాన్నిగురించి మన మంత్రిగారు చర్య తీసుకోవలెనని మనవి చేస్తున్నాను Engineering wage board interim relief క్రింద చేసినటువంటిది. ఇంతవరకు Praga Tools లో implement tion కాలేదు. దాన్నిగురించి Wage Board తో, Labour Department తో మనవి చేస్తున్నాము. తరువాత ఈ code of discipline వచ్చినప్పుడు, గీచిగెరిగించి పంచాయితీ పెడుతున్నారుగాని అంతకంటే ఏమీ లేదు H M T లో one Union ను recognise చేశారు. కాని Labour Union అనే పేరు అంటే ఇష్టంలేదు. ఎందుకంటే, వీరు అప్పుడప్పుడు

వాళ్ల తప్పులు చూపిస్తున్నారు, కాబట్టి వాళ్లకు కోపము ఉండవచ్చు. అయినా ఒక మంచి Union ను పాడుచేయడానికి లేనిపోని wrong interpretation తీసుకువచ్చి అక్కడ ఉన్న Union ను పాడుచేయడానికి ఇవన్నీ manipulation తప్పితే రెండవది లేదని మనవిచేస్తున్నాను. ఇప్పుడైనా మంత్రిగారు నాకు time ఇచ్చి పిలిపిస్తే, records తోసహా prove చేయడానికి సిద్ధంగా ఉన్నాను. రెండవది, ఇక్కడ Labour Commissioner, అక్కడ ఒక Deputy Commissioner industrial relations చూస్తున్నాడు. కాని Industrial Relations Deputy Commissioner కు తెలియకుండా Labour Commissioner direct గా management కు వ్రాస్తున్నాడు ఏమి? అయన అంటాడు, Labour Union ఉన్నది నీవు ఏమి చేశావు Labour Union తో నీవు మాట్లాడు అని Commissioner గారు indirect గా Union recognition విషయంలో ఆ విధంగా మాట్లాడడం మంచిది కాదు. Bonus గురించి, exemptions ఇవ్వడం గురించి మనవి చేస్తూ దాన్నిగురించి Labour Department ఏమి చేస్తుందని మనవి చేస్తున్నాను. ఆఖరున ఆధ్యక్షా, మన industrial employment గురించి చెప్పాలి. ఈసారి registration తక్కువ అయింది. మనము total industrial employment over all contribution. చూస్తే, ఉన్న position లో 31 per cent over all industrial position పెరిగింది. అందులో మనము Southern States తీసుకొన్నట్లయితే మన industrial employment ఎంత ఇవ్వగలిగినామో మన percentage చూస్తే, Southern States లో Madras లో higher growth of the employment in industries, 59 per cent, మైసూరులో 53 per cent, మన ఆంధ్రప్రదేశ్ లో 38 per cent, అంటే we are third in the list. First—Madras, second—My ore, third—Andhra Pradesh. మంత్రిగారు స్వయంగా ఈ విషయాలు ఆలోచించి ప్రయత్నం చేస్తే బాగుంటుంది—Department పైన ఆధారపడితే ప్రయోజనం లేదు. I.N.T U C workers విషయంకూడా నాకు వచ్చింది దీనివలన రాష్ట్రము లో ఉత్పత్తి దెబ్బతింటుంది దెబ్బ తినినతరువాత ఆలోచిస్తే లాభములేదు కాబట్టి పూర్తిగా department మీద ఆధారపడకుండా ఎవరైతే ఈ field లో ఉండి పని చేస్తున్నారో వారితోకూడ మాట్లాడి చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఆఖరున ఒక విషయం మనవి చేస్తున్నాను. Charminar Cigarette Factory లో Union నాయకులు కొత్తవాళ్లు వచ్చారు కాబట్టి management కు ఇష్టంలేదు కాబట్టి ఏదో ఒక వంక పెట్టుకొని, అక్కడ కంపెనీ lock-out చేసినారు. ఇప్పుడు వాళ్లు ఏమి చెప్పారంటే, లోపల procession తీసుకుపోయినందుకు చేసినామని. నేను మంత్రిగారితో మనవి చేస్తున్నాను; 1954 లో రెండుమార్లు, 1956 లో రెండుమార్లు లోపల workers ను కొట్టారో లేదో చూడండి మిషన్సుపైన. దాని తరువాత 1961, 62, 63, 65 లో మళ్ళీ workers ను మిషిన్సుపైన కొట్టారో లేదో చూడండి దానిపైన ఇవేళేదో procession తీసుకొనిపోయినంతమాత్రాన కొట్టడము, lock-out చేయడము బాగాలేదు ఒట్టి ఏమిటంటే, ఎవరు leaders ఉండాలో మేము నిర్ణయిస్తాము అనీ చెప్పడము అది న్యాయము కాదు. Union కు నాయకులు ఎవరు ఉండాలో

అది మాకు ఇవ్వండి మేము చెప్పినట్లు వినకపోతే మేము lock-out చేస్తాము అని ఈ విధంగా Charminar Cigarette Factory management చేస్తూ ఉన్నదని మంత్రిగారికి మనవిచేస్తున్నాను. నిజముగా management ది తప్పా లేకపోతే workers ది తప్పా అనేదానిని Court of enquiry under Section 7 of the Industrial Disputes Act వేయండి అందులో ఏ విధంగా నిర్ణయిస్తే దానిని ఒప్పుకోడానికి నేను సిద్ధంగా ఉన్నాను. కనుక ఆ విషయంలో Court of enquiry వేయండి అని మనవిచేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు అభినందనలు తెలుపుతూ ముగిస్తున్నాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — అధ్యక్షా, వారు ఇచ్చిన కాగితములో 5 వ పేజీలో మీ దృష్టికి తెస్తున్నాను Community Reserved wing అది ఎవరో తెలుసునా అంటే Maintenance of sound reenforcement equipment in this House and other House అంటె మన శాసన సభలో మాట్లాడేది అంత కూడ Commnnity Reserved wing లో ఉన్నామంటె మనము — 5th page second paragraph-Department of Public Relations Information Department 1967-68 Sri Konda Lakshman Bapuji Minister for Public Relations and Information అని .....

Sri Konda Lakshman Bapuji —It is not now before the House, Sir we are now descussing Labour Demand

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —అది ఇక్కడ ఇచ్చారంటె అందుకోసం చెప్పుతున్నాను.

మిస్టర్ డిప్యూటీస్పీకర్ — Monday కోరకు ఇచ్చి ఉండవచ్చు అది వచ్చినప్పుడు దృష్టికి తీసుకురాండి.

శ్రీ సి ప్రభాకరచౌదరి (రాజమండ్రి) — అధ్యక్షా, మనకు ముఖ్యంగా 1964 సం॥ నుంచి కూడ ధరలు పెరిగిపోవడంచూస్తున్నాం, గత మూడుసంత్సరాలలో 87 పాయింట్సు ధరలు పెరిగినవి; అంతకుముందు 14 సంవత్సరాలలో 25 పాయింట్స్ పెరిగాయి ఇంత తీవ్రమైన స్పీడ్‌లో ధరలు పెరిగి దేశంలో పారిశ్రామిక అశాంతికి కారణమౌతోందనేది స్పష్టంగా అర్థం అవుతోంది. మనకు యిచ్చిన యీ Economic Statistical Bulletin కూడ—యీ మధ్య సమ్మెలు lock-out ఫలితంగా ఎన్ని mondays loss అవుతుందో యివ్వడంజరిగింది. సంజీవ రెడ్డిగారు మాట్లాడినప్పుడు చెప్పారు 1962 నుంచి లెక్కలు చూస్తే Corporative గా తెలుస్తుంది.1 962 లో 1,59,923, 63 లో 71672, 64 లో 5.29,000 65 లో 4,91,000 66 లో 5,19,000 యీ విధంగా తేడా ఎంత పెరిగింది సమ్మెలు lock-outs వల్ల స్పష్టంగా కనబడుతుంది. ఇక్కడ Minimum Wages Act 5 సంవత్సరాల క్రింపట కొన్ని పరిశ్రమలకు నిర్ణయించారు. కాని revise చేయకపోవడం వల్ల ఎంత అశాంతికి సమ్మెలు, lock-out కు మూలమో స్పష్టంగా కనబడుతుంది ఇలాంటి పరిస్థితులలో లేబరుడిపార్టుమెంటు నత్తనడక నడుస్తోంది ఇప్పుడు 6 మాసాలనుంచి Minimum Wages Committee నుంచి report

వచ్చిన తరువాత కూడ గవర్నమెంటు నోటిఫికేషన్ కోసం 8 పెండింగ్‌లో మూలుగుతూకూర్చున్నవి—ట్రైస్ పరిశ్రమలో మెటల్ ఫౌండ్రీస్ మొదలైన పరిశ్రమలలోకూడ నోటిఫికేషన్ చేయడానికి ఆలస్యంచేస్తునందున యిటీవల రాజమండ్రి ట్రైస్ వర్కర్సు సమ్మె జరిగింది. అది speed గా చేసియుంటే సమ్మె అవసరం ఉండేదికాదు త్వరగా action తీసుకోవలసిన లేబరు డిపార్టుమెంటు యీ రకలో ఎంత నెమ్మదిగా ఉన్నదో, పారిశ్రామిక అశాంతికి ఎలాకారణం అవుతుందో అనేది మనవిచేస్తున్నాను దాని వల్ల యీ మధ్య బయలుదేరిన సంక్షోభ సమయంతో తీవ్రఅనర్థకాలకు దారితీసే పరిస్థితి వచ్చింది ఒక చిన్న ఉదాహరణ యిస్తాను శ్రీకాకుళంలో ఉండే ఒక వర్కరుకు compensation యివ్వాలని 12 సంవత్సరాల క్రిందట ఒక award యిచ్చారు రెవెన్యూ డిమాండు క్రింద వసూలు చేసే సైమలిమిటేషన్ మూడు సంవత్సరాలు అయినది కనుక వారుయివ్వలేదు ఇప్పుడు కోర్టు అప్పీలుకు వెళ్లింది, 12 సంవత్సరాలనుంచి వర్కరుకు compensation లేదు బెజవాడలో ఒక కంపెని ఉన్నది. Voluntary arbitration కు పెట్టుకున్నప్పుడు లేబరుడిపార్టుమెంటు అఫీషియల్ నిర్ణయించి అవార్డ్ యివ్వాలి కాని వారి తీర్మానం 14 మాసాలనుంచి యివ్వకపోతే శాంతి ఎలా ఉంటుంది?

శ్రీ కె లక్ష్మన్‌బాపూజీ — ఆ కంపెనీపేరు?

శ్రీ సిహెచ్ సత్యనారాయణచౌదరి —మాత్మున్స్ ఇంజనీరింగ్ కంపెనీ, బెజవాడ. దీనికి arbitrator—Assitant Labour Commisisner

ఈ ఊరిలో మన కళ్ల ఎదుట అసెంబ్లీ సెషన్ జరుగుతుండగానే దారుణమైన విషయంజరిగింది. వజీర్ సుల్తాన్ కంపెనీ-లాక్ అవుట్ అక్కడ 6 లక్షల రూపాయలచొప్పున ప్రభుత్వానికి Excise duty వస్తుంది. అటువంటి కంపెనీలో ప్రభుత్వం ఏమి కలుగజేస్తున్నదో ఆలోచించమని కోరుతున్నాను. వర్కర్సుకు 10 వ తేదిన జీతాలు యివ్వవలసి యుండగా యివ్వకుండ time decide చేసి సైఫాంబులా కొట్టారు—మేనేజ్‌మెంటు లేబర్ డిపార్టుమెంటు వత్తాసులేకపోతే మేనేజిమెంటు ఏమిచేయలేదు ఆ మేనేజిమెంటు ఏ కారణాలు చెబుతారో ఆ కారణాలే మంత్రిగారు యిక్కడ రిప్లయిలో యివ్వవచ్చును. కాని ఒక్క విషయం లేబరు డిపార్టుమెంటు గమనించిందా? ఇంతకు పూర్వం Go slow చేశారని ఏవో కారణాలు చెప్పి వంకపెట్టి అకస్మాత్తుగా, అగ్రిమెంటుకు వ్యతిరేకంగా, Cod of discipline కు వ్యతిరేకంగా, ఆ కంపెనీ 10 వ తేదీన కట్టివేసినారు. అంతకు ముందు 8½ సంల కాలములో 549 మంది workers ను intimidation తో బెదిరించి అదరించి, voluntary retirement long absence అని భీభత్సం కలుగజేసిన వాతావరణంలో మానిపించారనే విషయాన్ని గమనిస్తే ఎంత అశాంతి ఉన్నదో తెలుస్తుంది ఇంతవరకు లేబరుడిపార్టుమెంటు కలుగజేసుకోలేదు. Gaslow అని వంకపెట్టి ఆకస్మికంగా lock-out చేసి కార్మికులను లొంగతీయాలని ప్రయత్నం జరుగుతోంది. Voluntary గా retire అయినారా? 8 సం॥ లలో 690 మంది వాలంటరీగా రిటైర్ అయి వెళ్ళిపోయారా? రక్తపాతంలో కూడు

కున్న చారుణమైన దెబ్బలకు కార్మికులు గురిఅయి శిభత్సంలో సర్వీసు విడిచిపెట్టి పారిపోయినారనేది నగ్నసత్యం గనబడుతున్నా. అనేక కష్టాను పెట్టి కార్మికులను లొంగతీయాలని ప్రయత్నంచేస్తుంటే ఇంకా Code ఏమి ఉన్నది? discipline ఏమి ఉన్నది ఆంధ్ర పేపర్ మిల్లులో అనేకసందర్భాలలో ఫ్యాక్టరీ డిపార్టుమెంట్ ఏమీ కలుగ చేసుకోవటం లేదు కార్మికులు అదనపు గంటలు పని చేస్తే ఓవర్ టైమ్ ఇవ్వాలని ఫ్యాక్టరీయాక్టు కార్మికులకు ప్రసాదిస్తున్నది. కాని వారికి ఓవర్ టైమ్ అలవెన్స్ ఇవ్వటం లేదు వారు సంవత్సరాల తరబడి ఓవర్ టైమ్ చేస్తుంటే ఓవర్ టైమ్ అలవెన్స్ ఇచ్చే దిక్కులేదు. ఆంధ్ర ప్రాంతంలో ఉన్న వారికి అక్కడ చాలా దీర్ఘకాలం నుండి పని చేస్తున్నవారికి ఒక మాదిరిగా జీతం ఇస్తున్నారు ఎక్కడనుండో దిగుమతి చేసి తీసుకు వచ్చిన వారికి మూడు నాలుగు రెట్లు ఎక్కువ జీతం ఇస్తున్నారు. అని అన్ని యూనియన్స్ గోలపెడుకున్నవి ఎ పి టి యు సి. యే కాదు ఐ.ఎన్ టి యు అందరు కూడ యీ విషయాన్ని లేబర్ డిపార్ట్ మెంటుకు నిన్నవించుకొన్నప్పటికి, దానిని గురించి ఎంక్వయిరీ చేసే పరిస్థితి ఇంతవరకు జరగలేదు. టెక్నికల్ పీపుల్ అని చెప్పవచ్చును. వాచ్ మెన్ ఏమి టెక్నికల్? ఆంధ్ర వాచ్ మెన్‌కు ఇచ్చే జీతంకన్నా ఇతర చోట్ల నుండి తీసుకువచ్చిన వాచ్ మెన్‌కు ఎక్కువ జీతం ఎందుకు ఇవ్వవలసివచ్చినది? అలేడా ఎందుకు చూపవలసివచ్చినది? ఆ విషయాలన్నీ టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ చేత నిష్పక్ష పాతంగా ఎంక్వయిరీ చేయించి అక్కడ జరుగుతున్న అన్యాయాలను అరికట్టా టానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

(ఈ) ఈ. నాడపల్లి (తాళ్లరేవు) —వ్యవసాయ కూలీలకు ఎట్టి సహాయం ప్రభుత్వం నుండి జరగటం లేదు ఫ్యాక్టరీ కూలీలకు, రైల్వేకూలీలకు-వారి వేతనం గురించి, పి ఎఫ్ గురించి-సంవత్సరానికి ఇన్ని సెలవులని-ఒక నిర్ణయం జరుగుతున్నది కాని వ్యవసాయ కూలీలు రాత్రింబగళ్లు పనిచేస్తున్నప్పటికీ వారికి నిర్ణీతమైన కూలీ అన్నది లేదు. వారు కష్టపడితే తప్ప, వారికి జీవనోపాధి కలగటం లేదు వ్యవసాయ కూలీలలో రైతుల దగ్గర పనిచేసేవారు కొంత మంది రోజు వారిగా పనిచేసే వారు కొంతమంది అంటే ఏ రోజు వరకు పనిచేస్తే ఆ రోజు వరకే వారికి కూలి దొరుకుతుంది అటువంటి వారికి సంవత్సరానికి ఎనిమిది మాసాలు మాత్రమే పని ఉంటుంది తక్కిన నాలుగు మాసాలు వారికి పనిపాటలు లేవు అందుచేత వారు ఆ నాలుగు మాసాలు షావుకార్ల దగ్గరనే రూపాయికి రూపాయిన్నర రెండు రూపాయలు లెక్కన అప్పు తెచ్చుకొని జీవనోపాది చేసుకొంటున్నారు. వ్యవసాయ కూలీలకు తీరుబాటు రోజుల్లో ఏదైనా వృత్తి నేర్పితే బాగుంటుంది వారికి కమ్మరం. వడ్రంగి మొదలైన వృత్తులు నేర్పి, పిచువరిశ్రమలాంటి పరిశ్రమ పెట్టి వారికి ఏదైనా వృత్తి కల్పిస్తే బాగుంటుంది. వారు డబ్బు లేకబత్తాకుబస్తాన్నర,రూపాయికిరూపాయిన్నర లెక్కన అప్పులు తెచ్చుకొంటున్నారు. షావుకార్లు స్టేట్ బ్యాంక్, రిజర్వబ్యాంక్, మార్టిగేజ్ బ్యాంకుల నుండి తక్కువ వడ్డీకి డబ్బు తీసుకువచ్చి, వీరికి ఎక్కువ వడ్డీకి అప్పులు ఇస్తున్నారు. ఈ వ్యవసాయ కూలీలకు ప్రత్యేకంగా కోపరేటివ్ సొసైటీలు పెట్టి, వారికి తక్కువ వడ్డీకి అప్పులిస్తే బాగుంటుంది. 1930,31 లో క్రిష్టియన్ బ్యాంక్ అని

ఒకటి ఉండేది ఆ బ్యాంక్ తక్కువ వడ్డీకి అప్పులు ఎఫ్ ఎల్ సొసైటీలకు ఇచ్చేది. అది ఎత్తివేసిన తర్వాత ఆ సొసైటీకి అప్పులిచ్చే బ్యాంకులు లేవు. చాలా బ్యాంకులలో ఎఫ్. ఎల్ సొసైటీలను చేర్చుకోవటంలేదు కారణం-వీరికి ఆస్తి పాస్తులు లేవని. అప్పులు తీర్చరనే కారణంచేత-వారికి బ్యాంకులు అప్పులివ్వటంలేదు కొన్ని బ్యాంకులలో వారిని ప్రత్యేకంగా డైరెక్టర్సుగా పెడితే, దాని వల్ల కొంత సదుపాయం కలుగుతుంది. ఈ బ్యాంకులలో వారు డైరెక్టర్సుగా లేక పోవటం చేత, ఎఫ్. ఎల్ సొసైటీ వారిని చేర్చుకోకి పోవటం చేత వారి ఇబ్బందులు తీర్చటం లేదు మనకు రైల్వే లాండ్స్ ఉన్నాయి. గోటిపల్లి, కాకినాడ రైల్వేలో సుమారు వెయ్యి ఎకరాల భూమి ఉంది. అలాంటి భూమి యిూ ఎఫ్. ఎల్. సొసైటీలకు, ఎగ్రికల్చర్ లేబర్ కు ఇస్తే వారు ఎక్కువ పంట పడించి అందరికి సదుపాయం చేయటానికి అవకాశం ఉంటుంది. వారికి కూడ కొంత సదుపాయం కల్పిస్తుంది వారికి ప్రత్యేకంగా యిూ ఎఫ్. ఎల్. సొసైటీలు ఏర్పాటు చేయటం యిూ ప్రభుత్వం కనీస ధర్మమని చెబుతున్నాను లంక భూములు ఉన్నవి వీటిని ఇదివరకు ఎగ్రికల్చర్ లేబరర్స్‌కు, కోపరేటివ సొసైటీలకు ఇచ్చేవారు. ఇపుడు అది తగ్గించారు ఇపుడు రైతులకు కొంత భూమి నిర్ణయించిన కారణంచేత వారికి భూములు ఇవ్వటం లేదు. వ్యవసాయ కూలీలకు కూడ సమిష్టి వ్యవసాయ కేంద్రములు ఏర్పాటు చేసినట్లయితే వారు బాగుపడటానికి వీల్లుంటుంది. వారికి ఎక్కువ సదుపాయం కలుగుతుందని మనవి చేస్తున్నాను. వ్యవసాయ కూలీలకు కూడ యిూ మధ్య ఒక యాక్టు చేశారు, ధానివల్ల ఏమి సదుపాయం లేదు. వారికి బండి ఎద్దులు ఉండాలి, వారు ఒక ఎకరా దున్నటానికి నాలుగున్నర కూలి నిర్ణయించారు. ఇపుడు ధాన్యం ధరలు పెరిగి పోయాయి వారికి యిూ నిర్ణయించిన కూలి గిట్టటం లేదు. ఈ నాలుగున్నర కూలితో వారు బ్యాగలి ఎద్దు కొనుక్కోవడం కష్టం కనుక, వ్యవసాయ కూలీలకు గిట్టుబాటు అయ్యేటట్లు ఒక కూలి నిర్ణయించడం కనీస ధర్మము. వ్యవసాయ కూలీలు పనిపాటలు చేస్తే తప్ప వ్యవసాయం గిట్టదు. దున్నపోతులు, ఎద్దులు ఏవిధంగా పని చేస్తున్నాయో వ్యవసాయ కూలీలు కూడ అట్టితో పని చేస్తూ ఉండాలి. అయ్యో కేండిడేట్లకు మేత ఉన్నదా, లేదా అని అడిగేవారు ఉన్నారు దానికి తిండి గడ్డి పెట్టారా లేదా అని అడిగేవారు ఉన్నారు. గొడ్లకు మంచి పాల ఉంటుంది. బిట్టు తినడానికి మంచి కొట్టు కడుతున్నారు కాని వ్యవసాయ కూలీకి తినడానికి తిండిలేదు కట్టడానికి బట్టకూడలేదు నివసించడానికి సరైన ఇల్లుకూడలేదు. Railway coolies కు ఎలా అయితే ఇండ్లు కడుతున్నారో, factory coolies కు ఎలాగైతే ఇండ్లు కడుతున్నారో అదే విధంగా వ్యవసాయ కూలీలకు ఇండ్లు కట్టడానికి తగు సదుపాయాలు చేయడానికి ప్రభుత్వం సహాయం చేయాలని కోరుతున్నాను. వ్యవసాయ కూలీయొక్క స్థితిని గురించి ఇంకా ఆలోచించాల్సి వుంది. పంట అభివృద్ధి అవడానికి వ్యవసాయ కూలీయే కారణం. పశువుల్ని పని చేసినప్పటికి, tractors పని చేసినప్పటికిని వ్యవసాయము అభివృద్ధి కావాలన్న చేసే వ్యవసాయ కూలికి తిండికి, బట్టకు సదుపాయం ఉన్నట్లయితేనే వ్యవసాయ కూలీ ఎక్కువ పంట పండించడానికి వీల్లుంటుంది రైతులు వ్యవసాయ

కూలీలకు సరైన పరిస్థితులు చూడకపోయినట్లయితే వాళ్ళు దేశంలో పంట అభివృద్ధి చేయడం చాల కష్టంగా ఉంటుందని వ్యవసాయ కూలీకి తక్కువ కూలీ యస్తున్నారు పగ ఏరడం, కల్లాలు, పగరబోత ఇటువంటప్పుడు వీళ్ళు చెన్నచేస్తూ కట్టలు యిస్తూ ఉంటారు ఇదరంతా లెక్కచూస్తే నెలకు ఒక బస్తా ధాన్యంకూడ గిట్టే పరిస్థితిలేదు గడవక పోవుటచేత మారువాడి దగ్గర, ఈబూలిపాళ్ళదగ్గర రూపాయికి రూపాయిన్నర తెచ్చుకోని చాల యిబ్బంది పడుతున్నారు. కనుక ఇలా కాకుండా వారికి మినిమమ్ కూలి నిర్ణయించి నట్లయితే హరిజనులకు, వారికి సదుపాయం కలిగేటట్లుగా వుంటుంది వ్యవసాయ కూలి ఒక్కటే కాదు రైతుల దగ్గర పనిచేసే కార్మికుడు ఉన్నాడు. తనకి భార్య, కొడుకు ముద్దుముయ్యాలి నలుగురు పనిచేస్తే ఒక మనిషికి కూలి యిస్తూ వుంటారు. అందుచేత వ్యవసాయ కూలి దృష్టితో బాగా ఆలోచించి agriculture labourers కు కూడ factory కూలీలకు, రైల్వే కూలీలకు ఏ విధమైన సదుపాయాలు కలుగుతున్నాయో అలాగే వీరికికూడ ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటు చేయవలెనని కోరుతున్నాను వ్యవసాయ కూలి రాత్రి, పగలు పనిచేస్తూ వుంటారు. అలా పనిచేసేటప్పుడు పాములు, తేళ్లు కరిచి చచ్చినట్లయితే ఆ రోజుకుమాత్రమే కూలి ఇస్తారు మరునాటికి వారికి కూలి లేదు. అలాగే పాలేరుకూడ అబోతుగాని చేన్న బోతుగాని కాలో, చెయ్యో విరగ గొట్టినట్లయితే అటువంటప్పుడు ఏదైన యిబ్బంది కలిగినట్లయితే అప్పటికే కూలి ఇస్తారు తప్ప మరునటినాటికి కూలి యివ్వడంలేదు Railway coolies కు నష్టపరిహారంకూడ యిస్తూ ఉంటారు. వ్యవసాయంలో రాత్రులు పగలుకూడ పనిచేస్తూ వుంటారు. అనేక ఇబ్బందులలో తూ వుంటాయి జెట్టులు కుడుతూ వుంటాయి; పాములు కరుస్తాయి చచ్చిపోయినట్లయితే ఆ రోజువరకే కూలి ఇస్తారుతప్ప తిదితరి కూలి యివ్వడం చాల కష్టంగా వుంటుంది వారికి ఏదైన కష్టాలు వచ్చినప్పుడు, రైతులదగ్గర పనిచేసేటప్పుడు వారికి నష్టపరిహారం ఇవ్వడం కనీస ధర్మమని ప్రభుత్వంవారు ఆలోచించి దానికి సర్వసిద్ధాంత చేస్తారని కోరుతూ, ఈ అవకాశం యిచ్చినందుకు అధ్యక్షులవారికి నమస్కారం చేస్తున్నాను

శ్రీ మహమ్మద్ రఫీ (తిమ్మం)—అధ్యక్షా, ఈ demand ను వ్యతిరేకిస్తూ కొన్ని విషయాలు తమదృష్టికి తీసుకురావలచుకొన్నాను. ఈ వాడు [illegible] ఫ్యాక్టరీలలో పనిచేస్తున్న కార్మికులకు, ఫ్యాక్టరీలలో ఏర్పడిన వివాదాలు, ప్రతి department లో, management కు కార్మికునికి అనునిత్యం పోరాటాలు జరుగుతున్నాయి. [illegible] కోసం, / వేతనాలకోసం [illegible] కొట్లాడవలసిన పరిస్థితులు కలుగుతున్నాయి. కొన్ని ఫ్యాక్టరీలలో Labour Department ఎక్కడ ఉంటుందో ఎవరికి తెలియదు ఏదైన పెద్ద గొడవ జరిగినప్పుడు ఈ department కు ముఖంకనిపించకుండా ఎక్కడ ఉంటుందో చెప్పలేను గాని దానికి అనుబంధంగా పోలీసు department అక్కడ ప్రత్యక్షం అవుతున్నది. ఒకే వైపున ప్రభుత్వం Labour Department అనే పేరుతో కార్మికుల యొక్క హక్కులను రక్షించుతాము అని చెప్పుతూ రెండవ వైపున

పరోక్షంగా management కు సహాయపడుతూ వారి సమ్మెలను నిర్వీర్య పరచేటందుకు వారిని అణిచేటందుకు తోడ్పడిందని చెప్పడానికి సాదృశ్యమైన ఘటనలు అనేకం ఉన్నాయి ఇటీవల Road transport కు సంబంధించిన కార్మికులు సమ్మెచేశారు. ఆ సమ్మెను విఫలం చేయడానికి చేసిన కుయుక్తులు చెప్పరానటువంటివి. ముఖ్యంగా వారు తమ కనీస అవసరాల కోసమని కావలసిన భృతిని పెంచమని కోరినారు. Management కు వచ్చినలాభాలను ప్రభుత్వం ముందర పెట్టారు. దేశప్రజల ముందు పెట్టారు. ఆంధ్ర ప్రదేశంలో వారి ఎడల అందరికి సానుభూతి ఉన్న సంగతి మన అందరికి తెలిసినదే. అయితే దానిని అణచేటందుకు department ప్రమేయం లేకుండానే పోలీసుల ద్వారా దానికి ప్రత్యామ్నాయంగా పని చేయించడం జరిగింది ఇది ఏమిటి? కేవలం శాంతి భద్రతలనే పేరుచెప్పుకొని ప్రభుత్వం అందులో ప్రమేయం కలిగించుకొని వారి యొక్క పీకలను నొక్కేటందుకు ప్రయత్నాలు చేస్తూ ఉన్నదనే విషయం మన అందరికీ తెలిసినదే అదే కాకుండా వారు శాంతియుతంగా జరుపుతున్న పోరాటాలను నష్టం చేసేటందుకు, ముఖ్యంగా ఖమ్మంలో 40 మంది R T. C డ్రైవరులను లారీచార్జీలనుచేసి, ఖాప్పవాయువులు ప్రయోగించి జైళ్ళలోపెట్టి అక్రమంగా యిప్పటికి కూడ కేసులుపెట్టి యీడుస్తున్నారు. వాస్తవంగా ఈ department ఎక్కడ ఉన్నది? ఇది బూర్జువా agent గా వ్యవహరిస్తున్న వైఖరిగానే కనబడుతుంది తప్ప, Labour Department, Labour కు కావలసిన రక్షణ అనేది ఎక్కడా కనిపించడంలేదు అదేకాదు కనీస వేతనాల చట్టాన్ని అమలు చేసేటందుకు జిల్లాకు ఒక Labour Inspector ను వేసినట్లుగా మంత్రిగారు వివరించిన demand లో ఉన్నది అది కాగితాలలో, పత్రికలలో ప్రకటనలలో చూస్తున్నాము గ్రామాలలో వ్యవసాయ కార్మికుల యొక్క దుస్థితిని వ్యవసాయ కార్మికులు అనుభవిస్తున్న కిరోక్కటకమైన నిర్బంధాలను తొలగించుకోడానికి వారు శాంతియుతమైన సమ్మెలు చేశారు. చేస్తున్నారుకూడ. కాని యిప్పటికి కూడ ఏ గ్రామంలో సమ్మె ఎడల గాని labour department ద్వారా నియమించబడిన Inspectors ఎక్కడ తమ యొక్క విధ్యుక్తధర్మాన్ని అమలు చేశారు. కనీసం సమీపంగానైనా యిక్కడ ఒకటి రెండు వేరొకని ఉంచే చాల సంతోషించేవాళ్ళం. కాని అలాంటివన్నీ.....

An Hon Member.—There is no quorum, Sir.

Mr Deputy Speaker -When members rise and ask for quorum it is for me to ring the bell. If you don't ask, I don't also consider that

Sri C V. K Rao —It is regretable, Sir, now particularly when certain amount of time is to be given some people are not to be present

Mr Deputy Speaker .—It is all right. Let us not waste our time now

శ్రీ మహమ్మద్ రజబాలి .—ముఖ్యంగా వ్యవసాయ కార్మికులు ఈనాడు తమ యొక్క పొట్టకోసమని కావలసినటువంటి, మంచికొలతతో ధాన్యం

యిప్పించమని, జీతాలు యిప్పించమని అనేక రకాలైన కోరికలద్వారా బోలెడన్ని పోరాటాలు గ్రామాలలో జరుపుతున్నారు మనకు ఉన్న statistical report ద్వారా చూసినట్లయితే యిక్కడ 41% వ్యవసాయ కార్మికులు ఉన్నట్లు చెపుతున్నాము. వాస్తవంగా భూములలో పండించే పంటకు మూలాధారమైన వారు వ్యవసాయ కార్మికులు ప్రధానంగా కృష్ణా, గుంటూరు, ఖమ్మం వగైరా జిల్లాలలో ఎక్కువగా మాణిక్యం పండే భూములు ఉన్నాయి ఈ భూములలో సాగుచేసే వ్యవసాయ కార్మికుల సంఖ్య 41 వంతు. గవర్నమెంటు ప్రవేశ పెట్టిన కనీస వేతనాల చట్టమును, Three Zonals మీద విభజన చేసి ఉంచారు. ఈ Three Zonals లో చేసిన వ్యవసాయ కార్మికుల కొరకు చేసిన కనీస వేతన చట్టం వాస్తవ పరిస్థితులకు భిన్నంగా ఉన్నదని అనేక మారులు మెమోరాండములు, పిటీషన్స్ ద్వారా తెలియచేయడం జరిగింది. ఇటీవలనే Labour Commission ఏదో వస్తుందని ఖమ్మంమెట్టులో మాకు ఒక programme పంపించారు ఆ programmeను అనుసరించి ట్రావలర్స్ బంగళాలో వారికోసం వేయి కళ్ళు పెట్టుకొనిన అక్కడ ఉన్న వ్యవసాయ కార్మికుల ప్రతినిధులుగా మేము అంతా వేచి చూశాము. కాని ఆ కమిషన్ మాత్రం అక్కడికి రాలేదు కాని, ఆ కమిషన్ మాత్రం ఎక్కడికీ రాలేదు ఈ కమిషన్స్ ఎట్లా పని చేస్తున్నాయో చెప్పడానికి యీ విషయం చెప్పాను ఇంకా ఆ కార్మికుల స్థితిగతులు ఎట్లా వున్నాయి? అనాదిగా వస్తున్న జీతాలు అట్లాగే వున్నాయి. వరంగల్లు జిల్లాలో ఫుట్టెడు మించలేదు. అంటే ఎనిమిది బస్తాలవరకు వుంది. ఖమ్మం జిల్లాలో 10, 12 బస్తాలు జొన్నలు యిస్తారు. అదే రకంగా కోస్తా ప్రాంతంలో 30 బస్తాలు ఇస్తున్నట్లుగా తెలుస్తున్నది. కనీస వేతనాలచట్టం అమలు జరపనప్పుడు ప్రభుత్వం ఎందుకు చేసిందో అర్థంకాదు తమ జీతాలు పెంచాలని వ్యవసాయ కార్మికులు తమ న్యాయమైన కోర్కెలకొరకు శాంతియుతంగా సమ్మె చేస్తుంటే bind over కేసులు పెట్టి వారిని అణచివేయడానికి ప్రయత్నిస్తున్నారు. లేబర్ ఇనస్పెక్టర్సు ఇందులో ఏమీ జోక్యం కలగజేసుకోవడంలేదు ఇలాంటి గ్రామాలు ఎన్ని వున్నాయి? ఖమ్మం జిల్లాలో నంగతి నాకు తెలుసు కూచిమంచి, పాడుమూరు, మదనం, వాడలప్పగూడెం, బాపటపల్లి, వెంకటాయగూడెం, మానుగొండ, అల్లిపురం అన్యాయంగా యీ గ్రామాలలో వ్యవసాయ కూలీలపై భూస్వాముల అండతో కేసులుపెట్టి 25, 30 మందిని జైళ్ళలో నిర్బంధించారు. నాయీ బ్రాహ్మణులు పనిచేసుకుంటూవుంటే ఆదివారం కంపల్సరీ షోలిడే అని వారిపైన బలవంతంగారుద్ది ఆ విధంగా అణచివేయడానికి ప్రయత్నిస్తుంటే యిలాంటి విషయాలలో లేబర్ డిపార్టుమెంటు గాని, లేబర్ ఇనస్పెక్టర్సు ఏమి చేస్తున్నారు? ఇలాంటి అరాచకాలు ఇంకా చాలా జరుగుతున్నాయి కొత్తగూడెం కోలీ మైన్ దక్షిణ భారతంలో చాలా ప్రసిద్ధి. అక్కడ 20 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. అనునిత్యం ప్రాణాలతో చెలగాటమాడుతున్న పరిస్థితి అక్కడ అక్కడ జరిగే అవకతవకల గురించి, పని విధానంలో వున్న చిక్కులను గురించి అనేక మెమొరాండములు ఇవ్వడం జరిగింది. లేబర్ కోర్టుముందు పెట్టిన నష్టపరిహారం కేసులు యీనాటికీ

పెండింగులోనే వున్నాయి. వాటికి న్యాయం కలుగజేయడానికి లేబర్ డిపార్టు మెంటు ఎటువంటి ప్రయత్నిస్తుంది? అంటే అదేమీ లేదు ఫ్యాక్టరీ ఇన్స్పెక్టరు ఇచ్చిన నివేదికను ప్రభుత్వానికి పంపుతారు. అలాగాకుండా వెంటనే యీ అవకతవకలు సరిచేయడానికి పూనుకోవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. అంజయ్య (మీర్‌పేట్) :— సభాధ్యక్ష, లేబర్ మినిస్టర్ గారు లేబర్ డిమాండ్స్ పేస్ చేస్తూ కొన్ని విషయాలు చెప్పారు. వాటిని సభ్యుల ముందు ఉంచుతూ కొన్ని విషయాలు మీ ముందు ఉంచాలనుకుంటున్నాను. ఈ సందర్భంగా నేను మీ ముందు ఉంచే విషయాలు ఏమిటంటే, ఈ రోజు మన రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు ఏమిటి? ఈ రోజు మన రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు ఎలా ఉన్నాయంటే,

کیلئے ایسا قانون بنانا چاہئے جسکے تحت ایک صنعت یا ایک انڈسٹری میں ایک ہی یونین ہونا چاہئے۔ ہمارے پاس مزدوروں کیلئے جو قانون بنائے گئے ہیں وہ دنیا بھر میں کہیں بھی نہیں ہیں۔ ایک ایک انڈسٹریز میں دو دو یونینس رہنے کی وجہ سے مزدوروں میں پھوٹ پڑی ہوئی ہے۔ وہ یہ نہیں جان سکتے کہ ان کا صحیح رہنما کون ہے۔ آپ نے اخباروں میں دیکھا ہوگا کہ مالکوں کی طرح سے پیسہ دیکر کیوں کیا جاتا ہے۔ اس کی وجہ سے مزدوروں کی لیڈرشپ دن رات بدلتی رہتی ہے۔ جسطرح ہم دیکھتے ہیں کہ عراق وغیرہ جیسے ملکوں میں دن رات جیسیں آتے ہیں اوسی طرح یہاں بھی مزدوروں کی لیڈرشپ میں دن رات جینیں آتے رہتے ہیں۔ آج نولا کی انڈسٹریز میں کیا ہو رہا ہے۔ سنٹرل گورنمنٹ کہتی ہے کہ آندھرا پردیش میں انڈسٹریز قائم ہونا چاہئے۔ لیکن جب یہاں پر انڈسٹریز قائم ہوتی ہیں تو میں ان آندھرا کو لیا جاتا ہے چنانچہ اس انڈسٹریز میں نان آندھرا کافی مقدار میں ہیں۔ بھارت ہیوی الکٹریکلس، ہنتھنک ٹوبگس، اوپل نولا انڈسٹریز میں آندھرا کے لوگ بہت کم ہیں۔ آپ نولا انڈسٹریز میں دیکھئے وہاں پر راجستھان سے لوگوں کو لاکر بھرتی کیا گیا ہے۔ میں یہ پوچھنا چاہتا ہوں کہ کس لوگوں کیلئے آندھرا پردیش میں انڈسٹریز کھولی جاتی ہیں۔ ایک طرف آپ سنٹرل گورنمنٹ سے شکایت کرتے ہیں کہ وہ انڈسٹریز نہیں دے رہے ہیں جبکہ انڈسٹریز دیتے ہیں تو آپ یہ نہیں دیکھتے کہ انہیں کہاں کے لوگوں کو لیا جا رہا ہے۔ ایک اور بات یہ ہے کہ یہاں جو انڈسٹریز ہیں انکو گورنمنٹ کی جانب سے آرڈرس نہیں ملتے جاتے۔ آپ دیکھیں میں پبلک سیکٹر ہوتے ہیں۔ اسمیں گورنمنٹ کے (۵۵) پرسنٹ شیئرس ہیں۔ لیکن اسکے باوجود بھی آرڈرس باہر جاتے ہیں اسکا نتیجہ یہ ہوتا ہے کہ یہاں کے امپلائمنٹ پر اثر ہوتا ہے۔ اس کی ذمہ داری کیا حکومت پر نہیں ہے۔ آرڈرس نہ ملنے کی وجہ سے مالکین کہتے ہیں کہ ہماری فیکٹری میں کام نہیں ہے اسلئے ہم لے آف کرنا چاہتے ہیں۔ اسطرح یہاں پر ہو رہا ہے۔ کوئی انویسٹمنٹ ہے اوسکو آرڈرس نہیں ملتے۔ آندھرا الکٹریکلس کو آرڈرس نہیں ملتا ہے۔ ایک تو یہاں کے انڈسٹریز کو آرڈرس نہیں ملتا دوسرے باہر والوں کو موقع دیتے ہیں اور یہاں کے لوگوں کو

روزگار نہیں ملتا اسکی ذمہ داری کس پر ہے۔ سائس اینڈ اسٹابلسمنٹ کا جو ایکٹ ہمارے پاس ہے اسمیں شک نہیں کہ وہ ایک پروگریسیو ایکٹ ہے۔ مگر اسکے امپلیمنٹیشن کیلئے جیسی مشینری چاہئے ویسی مشینری نہیں ہے۔ آج بھی دوکانات میں ۱۲ گھنٹہ تک کام لیا جاتا ہے۔ انکو ویکلی آف نہیں دیا جاتا۔ اس لئے میں یہ کہونگا کہ ایسی مشینری ہونا چاہئے جو اس ایکٹ کو اچھی طرح امپلیمنٹ کرسکے۔ اس کے علاوہ ایک بات اور میں یہ کہونگا کہ مزدوروں کو جائز ٹرسٹ بونس ملنا چاہئے۔ کئی دفعہ لیبر ڈپارٹمنٹ کی جانب سے لیٹرس لکھے جاتے ہیں لیکن امپلائرس اس کی پروا نہیں کرتے۔بلکہ لیبر ڈپارٹمنٹ کی جانب سے لیٹر آتا ہے تو اوسکو ویسٹ پیپر باسکٹ میں ڈال دیا جاتا ہے۔ ہر امپلائر یہ کہتا ہے کہ تمہارا لیبر ڈپارٹمنٹ کیا کرسکتا ہے۔ تمہاری سرکار کیا کرسکتی ہے۔ ایسے امپلائرس کو زیادہ سے زیادہ حرمانے کرنے چاہئیں۔ گورنمنٹ کی انڈسٹریز میں بھی مزدوروں سے ناانصافی ہو رہی ہے۔ آج اسٹینڈنگ آرڈرس یہ ہیں کہ لوگوں کو پرمینینٹ کیا جائے۔ لیکن ۸-۹ سال کی سرویس ہوجانے کے بعد بھی اونکو ٹمپرری پوسٹ پر رکھا جاتا ہے۔ البتہ لیبر منسٹر صاحب کی کوششوں کی وجہ سے نرلا انڈسٹریز میں کچھ لوگوں کو پرمنٹ کیا گیا ہے۔ لیکن کئی انڈسٹریز ایسے ہیں جہاں ۸-۱۰ سال سرویس ہونے کے بعد بھی لوگوں کو پرمنٹ نہیں کیا گیا۔ وہ ابھی تک ٹمپرری ہیں۔ لیبر کانفرنس میں ابالیشن آف کنٹراکٹ سسٹم کا ریزولیوشن پاس ہوتا ہے لیکن ہم دیکھتے ہیں کہ بڑے بڑے انڈسٹریز میں کنٹراکٹ سسٹم برابر چل رہا ہے۔ کیوں انڈسٹریز کے مینیجمنٹ کے خلاف ایکشن نہیں لیا جاتا۔ اس لئے میں یہ عرض کرونگا کہ آج انڈسٹریز میں جو بے چینی پھیلی ہوئی ہے اوسکو دور کرنے کے لئے لیبر منسٹر صاحب کو توجہ کرنی چاہئے۔ اور مینیجمنٹ جو دھاندلیاں کر رہا ہے اور مزدوروں کے ساتھ جو ناانصافی کیجارہی ہے اوسکو دور کرنا چاہئے۔ میری کانسٹی ٹیوانسی میں ورپر سلطان ٹوبا کو کمپنی ہے وہاں لاک اوٹ ہوگیا ہے۔ میں چاہتا ہوں کہ لیبر منسٹر صاحب مداخلت کر کے اسکو موراً کھلوائیں۔ اسکی وجہ سے عوام اور مزدوروں دونوں کو مشکلات ہو رہی ہیں۔ وہاں کے مزدوروں کو ایک

مہینے سے تنخواہ نہیں دیگئی۔ وہ لوگ بھوکے ہیں انہیں تنخواہ ملنا چاہئیے۔ لوگ مجھ سے پوچھتے ہیں کہ آپ ہماری کانسٹی ٹیونسی کے آدمی ہیں لیکن آپ کیا کر رہے ہیں۔ میں لیبر منسٹر صاحب سے کہنا چاہتا ہوں کہ وہ اس مسئلہ کو حل کریں۔ بڑی بڑی انڈسٹریز کے مسائل کے سلسلہ میں انہوں نے دلچسپی کا اظہار کیا ہے اس مسئلہ میں بھی دلچسپی لیکر اس لاک اوٹ کو ختم کروانا چاہئیے۔ فیکٹری ایکٹ کے تعلق سے میں یہ کہنا چاہتا ہوں کہ فیکٹری انسپکٹر اچھے اور قابل لوگ ہیں لیکن اس ایکٹ کو پوری طرح امپلیمنٹ نہیں کیا جا رہا ہے۔ اس ایکٹ کو کوئی مالک نہیں مانتا۔ بلکہ ہر وقت اس ایکٹ کی خلاف ورزی کرتے ہیں۔ فیکٹریز میں یوریناس۔ کنٹینس وغیرہ ہیں اونکا انتظام برابر نہیں کیا جاتا۔ آج فیکٹریز میں کئی ایکسیڈنٹس ہوئے ہیں اوسکی روک تھام نہیں کیجاتی۔ جب مزدور انسورنس میں جاتا ہے تو وہاں بھی ہم دیکھتے ہیں کہ مزدوروں کے لئے مشکلات ہیں۔ وہاں پر دوائیں برابر نہیں ملتیں۔ ورکرس کنٹریبیوس دینے کے باوجود اونہیں فائدہ نہیں مل رہا ہے۔ مزدوروں کے مکانات کا مسئلہ بھی ہے۔ آج ۱۴-۱۵ سال کا عرصہ ہوگیا لیکن آج تک مزدوروں کے مکانات کے مسئلہ کا تصفیہ نہیں کیا گیا۔ انہیں یہ مکانات ہائر پرچیز سسٹم پر ملنا چاہئیے۔ میں افسوس کےساتھ یہ کہنا چاہتا ہوں چونکہ یہ کہ مزدوروں کا معاملہ ہے اس لئے کسی منسٹر صاحب نے بھی اسمیں دلچسپی نہیں لی۔ یہ مکانات مزدوروں کو ہائر پرچیز سسٹم پر دئے جانا چاہئیے۔ مزدوروں کو یہ کہا گیا تھا۔یہ مکانات انہیں کے لئے بنائے گئے ہیں لیکن ۱۰-۱۵ سال کا عرصہ گزر جانے کے بعد بھی انہیں یہ مکانات الاٹ نہیں کئے گئے۔ مجھے امید ہے کہ شری کوٹہ لکشمی ناپو جی اس مسئلہ کو حل کرنے میں پوری طرح سے مدد دینگے۔ میں آپ سے یہ بات کہدینا چاہتا ہوں کہ ہم صنعتوں میں امن قائم کرنا چاہتے ہیں۔ مزدور اس کے لئے تیار ہیں۔ آندھرا پردیش کے مزدوروں نے ہمیشہ ملک کا ساتھ دیا۔ نیشنل موومنٹ کے سلسلہ میں مزدوروں نے کافی کنٹریبیوشن دیا۔ بلکہ مالکوں سے زیادہ دیا۔ اس لئے مزدوروں میں کانفیڈنس پیدا کرنا چاہئیے۔ اس کے علاوہ دوسرے لیبرس ہیں مثلاً اگریکلچرل لیبرس وغیرہ ان کے مسائل بھی حل کرنا چاہئے۔ اتنا کہکر اس ڈیمانڈ کی تائید کرتے ہوئے میں اپنی تقریر ختم کرتا ہوں۔

శ్రీ టి. రామారావు (చీపురుపల్లి) —అధ్యక్షా, ఈ డిమాండును బలపరిచే ముందు దీనిని పూర్తిగా వ్యతిరేకించను. అనుభవంతోనే మాట్లాడడం జరుగు తోంది మన ప్రభుత్వం 'డెమోక్రటిక్ సోషలిజం' అను ముద్దు పేరు పెట్టు కున్నది. బంగారు తీగలనే బియ్యంలో ఎంతయితే బంగారం వుంటో ఇందులో కూడా అంతే సోషలిజమూ, డెమోక్రసీ వున్నాయి ఇంక లేబర్ గూర్చి వీరు ఇచ్చిన రిపోర్టుచూస్తే అందులో 'విభజించి పాలించు' అనే సిద్ధాంతం కనిబడు తుంది తప్ప అటు పెట్టుబడిదారులకుగాని, ఇటు లేబర్‌కిగాని ఎవరికీ వుపయో గించే పద్ధతిలోలేదు దీనివలన వారు సాధించేదేమిటో నాకు అర్థంకావడంలేదు సమాజానికి కావలసిన వుత్పత్తులు స్థంభింపచేసే విషయాలు యిందులో అనేకం వున్నాయి. ఉదాహరణ చెబుతాను. విజయనగరంలో నాలుగైదు పెద్ద ఇండస్ట్రీస్ వున్నాయి కొన్ని వేలమంది ఆ వుత్పత్తిపై ఆధారపడివున్నారు ఆదివారం అక్కడ సంత. కొన్ని వందల సంవత్సరాలుగా అట్లా వస్తున్నది. ఆ రోజున అనేక వృత్తులవారు రెండు, మూడు రూపాయలు సంపాదించుకుని జీవనోపాధి కలిగి జీవిస్తూ వుంటారు అక్కడకూడా ఆదివారం అస్సి కట్టెయ్యాలి అని రూలు పెడితే ఇంక యీ ప్రభుత్వాన్ని ఏమనాలి? ఇంక స్వర్ణకారులుగాని, చేనేత కార్మికులు, ఇతర వృత్తులవారు అనేకమంది వున్నారు. వీరికి సహకార పరంగానైనా ఏమైనా ప్రభుత్వం చేస్తున్నదా? వారికి పెట్టే పెట్టుబడి ఎంత? దీనివలన వారేమైనా బాగుపడుతున్నారా? ఎలక్షన్సులో వారి మనుషులు రావడంవరకే చూస్తున్నారుతప్ప యివి వారికి ఎంతవరకు ఉపయోగ పడుతున్నయో ఎప్పుడైనా చూశారా! అని అడుగుతున్నాను ఇంకా పెట్టుబడిదారుకు, లేబర్‌కు మధ్య అనినాభావన సంబంధం వుంది. వారిద్దరినీ సమగ్రమైన మార్గంలో నడిపించవలసిన బాధ్యత లేబర్ డిపార్టుమెంటుపై ఉంది. సామరస్యపూర్వకమైన వాతావరణం ఎల్లప్పుడూ వుండేందుకు ప్రయత్నించాలి

ఇంక, మా ప్రాంతం విషయం చెప్పాను అక్కడ ఆదివారం సంత. అనేక వృత్తులవారు జీవనోపాధికి అవకాశం వుంది. అందుచేత అక్కడ exemption యివ్వాలి. వీధ ప్రజలు కష్టపడి పనిచేసుకునేవారి విషయం ఎప్పుడు దృష్టిలో పెట్టుకుని యివన్నీ అమలుచేయాలని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్.—తిరిగి సోమవారం ఉదయం 8-30 గంటలకు సమావేశమవుదాము

The House then adjourned till Half-Past Eight of the clock on Monday (the 24th July. 1967.)

అనుబంధం

సభాపతి మహాశయా,

కార్మిక, ఉద్యోగ వసతి శాఖకు సంబంధించిన నెం. XXVI డిమాండును ప్రతిపాదిస్తున్నాను.

1966-67 సంవత్సరానికి సవరించిన అంచనాలు రూ 1,31,03,000 లు కాగా 1967-68 బడ్జెటు అంచనాలలో మొత్తం డిమాండుకు రూ. 1,29 89,000లు కేటాయించబడింది. 1967-68 లో అమలుపరచవలసివున్న ప్రణాళికా పథకాల కోసం ప్రత్యేకించిన రూ 81,53,000 ల కేటాయింపుకూడ ఈ డిమాండులో చేరి ఉన్నది

2. జీవనవ్యయం పెరుగుతున్న కారణంగా, రాష్ట్రంలో సత్వర, ప్రణాళికాబద్ధ పారిశ్రామికాభివృద్ధికి అనుగుణంగా పారిశ్రామిక శాంతిని కాపాడటంలోన, ఉత్పత్తిస్థాయిని పరిరక్షించడంలోను కార్మికశాఖకు అప్పగించబడిన బాధ్యత గురుతరమైనదని ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు సాంఘికభద్రత, సంరక్షణ, సమంజసమైన పని స్థితిగతులను కల్పించడంకోసం ఉద్దేశించిన వివిధ చర్యలను ఈ శాఖ తీసుకొంటున్నది. తద్వారా అధికోత్పత్తి, మంచి వేతనాలు, ఉత్తమ ఉద్యోగావకాశాలు లభిస్తాయి. అక్కడక్కడ కొన్ని అసంతృప్తికర సందర్భాలు వున్నప్పటికి, పారిశ్రామిక శాంతి నెలకొనివున్నదని చెప్పదగిన రాష్ట్రాలలో మన రాష్ట్రంకూడ ఒకటి

శ్రామికవర్గాల వారిని అవసరాలనుబట్టి లభ్యంచేసేందుకు ఉద్యోగవసతి శాఖ సాధ్యమైనంతవరకు సహాయపడుతున్నది అంతేకాకుండా ఉద్యోగపరిస్థితికి సంబంధించి ముఖ్యంగా సాంకేతిక, ప్రత్యేక తరగతి వనులకు సంబంధించి ప్రయోజనకరమైన సమాచారాన్నికూడా అందజేస్తున్నది.

3 1966-67 లో ప్రభుత్వ కార్మిక విధానంలో పెద్ద మార్పేమీ జరుగ లేదు.

కార్మికశాఖ ముఖ్య కార్యకలాపాలు కొన్నింటిని గురించి ఈ దిగువ వివరిస్తాను.

4. కనీస వేతనాల చట్టం.

ఈ చట్టానికిగల అనుసూచిలో తెలిపిన ఉద్యోగాలకు సంబంధించి కనీస వేతనాలు నిర్ణయించబడినాయి/సవరించబడినాయి. ఇంతవరకు ఈ క్రింది 15 ఉద్యోగాలకు సంబంధించి కనీస వేతనాలను నిర్ణయించడంగాని, సవరించడంగాని జరిగింది

1 ఉన్ని తివాసీలు తయారుచేసే సంస్థలలోను, శాలువలు నేసే సంస్థలలోను దేనిలో నైనా ఉద్యోగం. (వేతనాలు లోగడ సవరించబడినాయి-5-2-1960 తేదీ, హోం శాఖ మిస్ నెం 288 జి ఓ. సవరణకోసం 1968 ఫిబ్రవరిలో సంఘం ఏర్పాటు చేయబడింది.)

2 బియ్యం మిల్లు, పిండి మిల్లు లేక పప్పుమిల్లులోను, కోలరు బోరు మిల్లులోను దేనిలో నైనా ఉద్యోగం.

(వేతనాలు లోగడ సవరించబడినాయి-31-5-1960 తేదీ హోం శాఖ మిస్ నెం. 1219 జి.ఓ. సవరణకోసం 1966 మార్చిలో సంఘం ఏర్పాటు చేయబడింది)

3. బొగ్గు (బీడి తయారీతో చేరి) ఉత్పత్తి సంస్థ దేనిలోనైనా ఉద్యోగం.

(వేతనాలు లోగడ సవరించబడినాయి-26-2-1966 తేదీ హోం శాఖ మిస్ నెం. 340 జి.ఓ. (బీడీ తయారీ మినహా), వేతనాలు లోగడ సవరించబడినాయి-23-7-1966 తేదీ హోం శాఖ మిస్ నెం. 1617 జి.ఓ. (బీడీ తయారీతో చేరి).

4 నూనెమిల్లులలో వేటిలోనైనా ఉద్యోగం

(వేతనాలు లోగడ సవరించబడినాయి-28-12-1959 తేదీ హోం శాఖ మిస్ నెం. 2922 జి.ఓ. సవరణకోసం 1966 ఫిబ్రవరిలో సంఘం ఏర్పాటు చేయబడినది.)

5, స్థానిక అధికారవర్గాల క్రింది ఉద్యోగం.

(వేతనాలు లోగడ సవరించబడినాయి-14-8-1961 తేదీ హోం శాఖ మిస్ నెం. 1601 జి.ఓ సవరణకోసం 1966 డిసెంబరులో సంఘం ఏర్పాటు చేయబడింది.

6. రోడ్ల నిర్మాణం లేక నిర్వహణలలోను, నిర్మాణ కార్యకలాపాలలోను ఉద్యోగం.

(వేతనాలు లోగడ సవరించబడినాయి-17-2-1961 తేదీ హోం శాఖ మిస్ నెం. 318 జి.ఓ. సవరణకోసం 1966 నవంబరులో సంఘం ఏర్పాటు చేయబడింది.)

7. రాళ్లు పగులగొట్టే పని, రాతిని చిన్న ముక్కలు చేసే పనిలో ఉద్యోగం.

(వేతనాలు లోగడ సవరించబడినాయి-14-8-1961 తేదీ హోం శాఖ మిస్ నెం. 517 జి.ఓ సవరణకోసం 1967 ఫిబ్రవరిలో సంఘం ఏర్పాటు చేయబడింది.

8. అభ్రకం పనులు వేటిలోనైనా ఉద్యోగం

